


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 31 గురువారం | జులై 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 316
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal, Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

## అల్‌ఖైదా సూత్రధారి షామా పర్వీన్ అరెస్ట్

### కర్ణాటక కేంద్రంగా ఉగ్ర కార్యకలాపాలు



- గుజరాత్ ఏటీఎస్ దాడిలో అరెస్ట్
- దేశ వ్యతిరేక గ్రూపులు
- నలుగురు ముందుగా అరెస్ట్
- సోషల్ మీడియాలో ప్రచారం
- యువతను టార్గెట్
- గూఢచారుల సమాచారం ఆధారంగా
- రహస్య యాప్‌ల ద్వారా సంప్రదింపులు
- మిగతా సభ్యుల కోసం గాలింపు
- రహస్య యాప్‌ల ద్వారా సంప్రదింపులు
- ప్రధాన మస్తిష్కంగా షామా పర్వీన్ గుర్తింపు
- అదుపులో నలుగురు కీలక ఉగ్రవాదులు

2

## రక్తం, నీరు కలిసి ప్రవహించలేవు

### సింధూ జలాల ఒప్పందంపై విదేశాంగ మంత్రి



- ఉగ్రవాదంపై పోరాటం కొనసాగుతుందని హామీ
- నెహ్రూ పాలన తప్పులపై విమర్శలు
- మోదీ హయాంలో ఒప్పంద మార్పులు
- రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యం
- ఐక్యరాజ్యసమితిలోTRF ప్రస్తావన
- ఆర్టికల్ 370 రద్దు మాదిరిగానే కఠిన నిర్ణయాలు
- పాక్ ఉగ్రవాదం ముగిసే వరకు ఒప్పందం రద్దే

2

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి ఫిక్స్

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై రాజకీయ వేడి


- కాంగ్రెస్ అభ్యర్థిగా అజహర్ దాదాపు ఫిక్స్
- బీఆర్ఎస్ గోపీనాథ్ కుటుంబానికే టికెట్ దిశగా
- సీఎం రేవంత్-మంత్రులకు బాధ్యతలు అప్పగింపు
- పొన్నం వ్యాఖ్యలపై ఫిరోజ్ ఖాన్ అసహనం
- 'స్థానికులకే టికెట్' వ్యాఖ్యలపై పార్టీలో చర్చ
- బీజేపీ నుండి పారిశ్రామికవేత్త పేరు
- ఎంఐఎం సహకారంతో కాంగ్రెస్ ఆశలు
- సర్వేలు.. పబ్లిక్ పల్స్‌పై ఫోకస్
- గెలుపు ప్రతిష్ఠాత్మకంగా మారిన జూబ్లీహిల్స్

2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణలో ఇప్పుడు జూబ్లీహిల్స్ బై పోల్ చుట్టూ రాజకీయం తిరుగుతోంది. ప్రధాన పార్టీలకు ఇక్కడ గెలుపు ప్రతిష్టాత్మకంగా మారుతోంది. అధికార కాంగ్రెస్ కంటోన్మెంట్ తరహాలో ఇక్కడా గెలుపు కోసం ప్రయత్నిస్తోంది. బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు నిలబెట్టుకోవాలని వ్యూహాలను అమలు చేస్తోంది. బీజేపీ మిత్రపక్షాల సాయంతో సీటు పైన కన్నేసింది. కాగా, కాంగ్రెస్ అభ్యర్ధి పైన దాదాపు నిర్ణయానికి వచ్చారు. మంత్రులకు సీఎం రేవంత్ ఉప ఎన్నిక బాధ్యత అప్పగించారు. కాగా, పార్టీలో ఈ ఎన్నిక వేళ ఊహించని ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. కీలక నిర్ణయాలు జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎమ్మెల్యే గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక జరగనుంది. ఏ క్షణంలో అయినా ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది. బీఆర్ఎస్ ఇక్కడ నుంచి గోపీనాథ్ కుటుంబ సభ్యులకే ఇవ్వాలని నిర్ణయించింది. హైదరాబాద్ నగరంలో ఈ సీటులోనూ గెలిచి తమ పట్టు పెంచుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. అందులో భాగంగా ఈ బైపోల్ బాధ్యతలను మంత్రి వివేక్ కు సీఎం రేవంత్

## నింగిలోకి నిసార్



- భూమికి 'ఎంఆర్ఐ స్కానర్'
- ఇస్రో-నాసా సంయుక్త కృషి
- ప్రకృతి వైపరీత్యాలపై హెచ్చరికలు
- ప్రతి 12 రోజులకు భూమి స్కాన్
- భూకంపాలపై గణనీయమైన సమాచారం
- సునామీల ముందు సమాచారం

2

## రష్యా, జపాన్ భూకంపంతో భారత్‌కు సునామీ ముప్పు 2

## భారత్‌కు ట్రంప్ వార్నింగ్

### 25 శాతం సుంకాలు



- ట్రంప్ ప్రకటనతో వాణిజ్య ఉద్రిక్తతలకు మళ్లీ తెర
- భారత ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ మళ్లీ చర్చలోకి
- అమెరికా ప్రతినిధుల బృందం ఢిల్లీకి
- భారత మార్కెట్లపై అమెరికా చూపు
- గతంలో భారత్ విధించిన ప్రతీకార చర్యల ప్రస్తావన
- భారత్ - టారిఫ్ రాయితీలపై స్పష్టమైన డిమాండ్
- ద్వైపాక్షిక ఒప్పందం కోసం ఇరుపక్షాలు
- ఉక్కు, అల్యూమినియం, ఆటో రంగాలపై భారత్ అభ్యంతరాలు
- రెండు దేశాల మధ్య కీలక వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి
- ట్రంప్ వ్యాఖ్యలతో ఉద్రిక్త వాతావరణం తలెత్తే సూచనలు

2

వాషింగ్టన్-నవభూమి బ్యూరో

అమెరికా-భారత్ దేశాల మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చలపై అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఇంకా కొలిక్కి రాలేదని స్పష్టం చేస్తూనే.. భారత ఉత్పత్తులపై 20 నుంచి 25 శాతం సుంకాలను విధించే అవకాశం ఉందని పరోక్షంగా సూచించారు. భారత్ తమకు మంచి మిత్ర దేశమే అయినప్పటికీ.. సంవత్సరాలుగా అమెరి కా వస్తువులపై అధిక సుంకాలను విధిస్తోందని అన్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి తాను కట్టుబడి ఉన్నానని ట్రంప్ వ్యాఖ్యానిం చారు.ముఖ్యంగా 20 నుంచి 25 శాతం సుంకాలను భారత్ చెల్లించనుందా అని మీడియా ప్రతినిధులు ట్రంప్‌ను ప్రశ్నించగా.. అవునని సమాధానం చెప్పారు. తాను అలాగే అనుకుంటున్నట్లు వివరించారు. భారత్‌తో ఇంకా వాణిజ్య ఒప్పందం ఖరారు కాలేదని.. తన అభ్యర్థన మేరకు ఇండియా, పాక్‌లు యుద్ధాన్ని ముగించాయన్నారు. భారత్ తమకు మంచి మిత్ర దేశమే అయిప్పటికీ.. గత కొన్నేళ్లుగా అన్ని దేశాల కంటే ఎక్కువగా సుంకాలను విధిస్తోందన్నారు. కానీ ఇప్పుడు తాను బాధ్యత వహిస్తున్నానని.. మీలు అలా చేయలేరని చెప్పారు. వాణిజ్య ఒప్పందాలు చాలా బాగా పని చేస్తున్నాయని భావిస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు.ఏప్రిల్ 2వ తేదీన ట్రంప్ వివిధ దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం అందిరకీ తెలిసిందే. అయితే

## గొర్రెల స్కాం కేసులో ఈడీ దూకుడు



- దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిన గొర్రెల స్కాం
- రూ.700 కోట్ల అక్రమ లావాదేవీలు ఏసీబీ గుర్తింపు
- హైదరాబాద్‌లో 10 ప్రాంతాల్లో ఈడీ సోదాలు
- సికింద్రాబాద్, జూబ్లీహిల్స్, బోయిన్‌పల్లి టార్గెట్
- మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్ ఇంటిపై దాడులు
- నకిలీ బిల్లు, చెల్లింపుల ఆధారాలు స్వాధీనం
- పథకంలో వేల మందికి కేవలం రికార్డుల్లో గొర్రెలు
- తలసాని శ్రీనివాస్ యాదవ్ పాత్రపై అనుమానాలు
- బినామీ ఖాతాల్లోకి నిధుల మళ్లింపు అనుమానం
- ఫోరెన్సిక్ ఆడిట్‌కు బ్యాంక్ లావాదేవీల విశ్లేషణ

2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణలో జరిగిన గొర్రెల స్కాం వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల పంపిణీ పథకం పేరిట వేల కోట్ల రూపాయలు నల్లధనంగా మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. దాదాపు రూ.700 కోట్లకు పైగా అక్రమ లావాదేవీలు జరిగినట్లు అవినీతి నిరోధక శాఖ గుర్తించగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు కొనసాగిస్తుంది. హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ సోదాలు.. ఈ క్రమంలోనే ఈడీ ఈరోజు ( జూలై 30, 2025) హైదరాబాద్ లోని సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, జూబ్లీహిల్స్ సహా పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టింది. సుమారు ఆరు నుంచి పదివరకు ప్రాంతాల్లో ఈ దాడులు జరుగుతున్నట్టు సమాచారం. కాగా ఈ లిస్టులో పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్ సహా పలువురు అధికారుల ఇళ్లు ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే పలు ఆధారాలను సేకరించిన అధికారులు మనీ లాండరింగ్‌లో వాడిన ఖాతాలు, నకిలీ బిల్స్, పథకానికి సంబంధించిన చెల్లింపుల రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఏసీబీ కేసు.. ఈ స్కాం మొదటగా ఏసీబీ దృష్టికి రావడంతో కేసు నమోదు చేశారు. ఆ తర్వాత ఆ కేసు ఆధారంగా ఈడీ దర్యాప్తు వేగవంతం చేసింది.

రూ.4,000 కోట్ల విలువైన గొర్రెల పంపిణీ పథకం కింద జరిగిన ఖర్చుల్లో రూ.700 కోట్లు అక్రమ లావాదేవీలకు దారి తీయడంపై విచారణ జరుపుతున్నారు. 2015లో ప్రారంభమైన ఈ పథకంలో వేలాది లబ్ధిదారులకు గొర్రెలు అందించామంటూ రికార్డులు ఉన్నప్పటికీ.. చాలా మందికి పంపిణీ మాత్రం కేవలం రికార్డులకే పరిమితమైందని తెలుస్తోంది. రాజకీయ నేతల పాత్రపై అనుమానాలు ఈ కుంభకోణంలో అప్పటి పశు

## ఐదు గంటల పాటు ప్రకాష్ రాజ్ విచారణ




- జంగిల్ రమ్మీ యాప్‌పై ప్రధాన దృష్టి
- ఈడీకి పూర్తి సహకరించిన ప్రకాష్ రాజ్
- ప్రజలు మోసపోకూడదని హెచ్చరిక
- 2016లో యాప్‌ను మాత్రమే ప్రమోట్ చేశానని వివరణ
- ఒక్క రూపాయి కూడా రాలేదని ప్రకాష్ రాజ్ ప్రకటన
- దుబాయ్ ఆధారిత లావాదేవీలపై దర్యాప్తు
- ఐదేళ్ల ఆర్థిక వివరాలపై ఈడీ పట్టు
- ఇకపై బెట్టింగ్ యాప్స్‌కు దూరంగా ప్రకాష్ రాజ్

2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

హైదరాబాద్, జులై 30: బెట్టింగ్ యాప్‌ల కేసులో ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ విచారణ ముగిసింది. దాదాపు ఐదు గంటల పాటు ఆయన్ని ఈడీ అధికారులు విచారించారు. ఆ క్రమంలో ప్రకాష్ రాజ్ స్టేట్‌మెంట్‌ను ఈడీ అధికారులు రికార్డు చేశారు. మరి ముఖ్యంగా జంగిల్ రమ్మీ బెట్టింగ్ యాప్‌లో ప్రమోట్ చేసిన వ్యవహారంపై ప్రకాష్ రాజ్‌కు ఈడీ అధికారులు పలు ప్రశ్నలు సంధించారు. ఆ యాప్ ప్రమోషన్‌లో భారీగా ప్రకాష్ రాజ్ నగదు తీసుకున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది.ఈ నేపథ్యంలో ఈ యాప్ ప్రమోషన్‌లో భాగంగా ఎంత నగదు వచ్చిందనే కోణంలో ఆయన్ని విచారించినట్లు తెలుస్తుంది. జంగిల్ రమ్మీ యాప్ ద్వారా తనకు ఒక్క పైసా నగదు కూడా రాలేదని ఈ సందర్భంగా ఈడీ అధికారులకు ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం. అయితే 2016లో జంగిల్ రమ్మీ యాప్‌ను తాను ప్రమోట్ చేశానని ఈడీ అధికారులకు ప్రకాష్ రాజ్ తెలిపారు.కానీ జంగిల్ రమ్మీ యాప్ యాజమాన్యంతో తనకు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరగ లేదని ఈడీ అధికారులకు ఆయన స్పష్టం

## ఏపీ మద్యం స్కాంలో బిగ్ ట్విస్ట్



- ఫామ్ హౌస్‌లో రూ.11 కోట్లు స్వాధీనం
- ఎయిర్‌పోర్టులో వరుణ్ అరెస్ట్
- రాజ్ అఫిడవిట్‌లో ఖండన
- బెయిల్ అడ్డుదెబ్బ కుట్ర?
- భార్యకు చిన్న షేర్ మాత్రమే
- విజయానంద్‌పై రాజ్ క్లారిటీ
- సిట్ ఆరోపణలు అసత్యం
- స్కాం డబ్బే అంటున్న సిట్
- కోర్టులో రాజ్ తర్కం వేడెక్కింది
- రూ.3500 కోట్లు.. రికవరీ మాత్రం తక్కువ

హైదరాబాద్-నవభూమి బ్యూరో

ఏపీ మద్యం స్కాంలో దర్యాప్తు జరుపుతున్న సీఐడీ సిట్ అధికారులు ఇవాళ ఉదయం సంచలన వివరాలు బయటపెట్టారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా పరిధిలోని శంషాబాద్ వద్ద ఓ ఫామ్ హౌస్ లో మద్యం కేసులో ప్రదాన నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డి దాచిన 11 కోట్ల రూపాయలు సీజ్ చేసినట్లు లీక్ ఇచ్చారు. ఈ కేసులో 40వ నిందితుడిగా ఉన్న వరుణ్ పురుషోత్తం ఎయిర్ పోర్టులో పారిపోతుండగా దొరికాడని, అతను ఇచ్చిన సమాచారంతో ఫామ్ హౌస్ పై దాడులు చేసి ఈ మొత్తం సీజ్ చేసినట్లు తెలిపారు. అయితే ఈ ఆరోపణల్ని రాజ్ కెసిరెడ్డి తోసిపుచ్చాడు. సిట్ దర్యాప్తును పక్కదోవ పట్టిస్తూ తనకు బెయిల్ రాకుండా చేసేందుకే ఈ కట్టుకథ అల్లిందని ఆరోపిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టును ఆశ్రయించాడు. సిట్ సీజ్ చేసిన డబ్బుతో తనకు ఎలాంటి సంబంధం లేదని కోర్టులో

## సింగపూర్ పర్యటన ముగించిన సీఎం చంద్రబాబు



- విదేశీ పెట్టుబడులకోసం నలభై గంటల పర్యటన
- అమరావతి అభివృద్ధిపై కీలక చర్చలు
- సింగపూర్ అధ్యక్షుడితో భేటీ -పాజిటివ్ స్పందన
- 26 కీలక సమావేశాలు - నిరంతర దౌత్యం
- పచ్చదనంపై దృష్టిసారించిన ఏపీ ప్రతినిధులు
- పి. నారాయణ పర్యటన కొనసాగుతుంది

2

అమరావతి-నవభూమి ప్రతినిధి

సింగపూర్‌లోని తెలుగు ప్రజల అత్మీయ స్వాగతం.. ప్రేమాబి, మానాలు మరువలేనని ఆంధ్రప్ర దేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వ్యాఖ్యానిం చారు. సింగపూర్ పర్యటన ముగించుకుని బుధవారం సీఎం చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌కు బయలుదేరారు. అంతకు ముందు ఆయన బస చేసిన హెూటల్‌కు సింగపూర్‌లోని తెలుగు ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చారు. వారితో ఆయన ముచ్చటించారు.ఈ సందర్భంగా వారికి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన సింగపూర్‌లోని ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. ఆయనకు వీడ్కోలు పలికేందుకు స్థానిక అధికారులతోపాటు తెలుగు ప్రజలు ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో జై సీబీఎన్ అంటూ తెలుగు ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## లిక్కర్ కేసులో జగన్ అరెస్ట్‌పై బీజేపీ చీఫ్ క్లారిటీ



- లిక్కర్ కేసు వేడెక్కుతోంది
- ఛార్జ్‌షీట్‌లో కీలక విషయాలు
- సిట్ ఆధారాలు బలంగా ఉన్నాయి
- టీడీపీ నేతలు ఊహిస్తున్న జగన్ అరెస్ట్
- ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ టర్నింగ్ పాయింట్
- రూ.11 కోట్లు స్వాధీనం - ఫాం హౌస్‌లో దాడులు
- సులోచన ఫాం హౌస్ విచారణలో నూతన మలుపు
- బీజేపీ వ్యాఖ్యలు రాజకీయ వేడి పెంచేశాయి
- జగన్ అక్రమాలపై మాధవ్ తీవ్ర విమర్శలు

2

అమరావతి-నవభూమి ప్రతినిధి

ఏపీలో లిక్కర్ కేసు చుట్టూ రాజకీయం తిరుగుతోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురు వైసీపీ ముఖ్య నేతలు అరెస్ట్ అయ్యారు. మరి కొందరు విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో సిట్ జగన్ పేరు ప్రస్తావన చేసింది. అయితే, నిందితుడుగా చేర్చలేదు. మరి కొద్ది రోజుల్లోనే మరో ఛార్జ్ షీట్ దాఖలు చేయనుంది. అటు ఈ కేసు అనూహ్య మలుపులు తిరుగుతోంది. ఈ సమయంలోనే జగన్ అరెస్ట్ పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్న సమయంలోనే బీజేపీ చీఫ్ మాజీ ముఖ్యమంత్రి అరెస్ట్ పైన స్పష్టత ఇచ్చారు. లిక్కర్ కేసు విచారణ కీలక దశకు చేరుకుంది. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ తరువాత ఈ కేసు కొత్త మలుపు తీసుకుంది. తాజాగా ఈ కేసులో దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో సిట్ అనేక అంశాలను ప్రస్తావించింది. ఆధారాలను సమర్పించింది. కాగా, ఈ కేసులో జగన్ అరెస్ట్ తప్పదని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఇటు జగన్ అరెస్ట్ పైన చర్చ జరుగుతున్న వేళ ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ కీలక వ్యాఖ్యలు చేసారు. మద్యం కుంభకోణం కేసులో జగన్ ఖచ్చితంగా అరెస్ట్

## తెలంగాణలో కొత్త మద్యం పాలసీ..!



- దరఖాస్తు ఫీజు రూ.3 లక్షలు
- లైసెన్స్ గడువు 3 ఏళ్లు
- 2,620 వైన్ షాపులు రాష్ట్రంలో
- మైక్రో బ్రూవరీస్‌కు గ్రీన్ సిగ్నల్
- 5 కిమీకి ఒక మినీ బ్రూవరీ
- ఆగస్టులో దరఖాస్తుల స్వీకరణ
- లాటరీ ద్వారా షాపుల కేటాయింపు
- ఎన్నికల కంటే ముందే కేటాయింపు
- రూ.30 వేల కోట్ల ఆదాయం అంచనా

2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణలో కొత్త మద్యం పాలసీ అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే కొత్త మద్యం పాలసీని తీసుకురావడానికి రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ మేరకు మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ త్వరలో పూర్తి చేయనుంది రాష్ట్ర ప్రభుత్వం. అయితే మద్యం వ్యాపారానికి సంబంధించిన నిబంధనల్లో కొన్ని కీలక మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. మద్యం దుకాణాలకు దరఖాస్తు ఫీజును ప్రస్తుతం ఉన్న రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలని

## రేవంత్‌తో మీనాక్షి, మహేష్ భేటీ



- పార్టీ నిర్మాణంపై కీలక చర్చలు
- బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీ పోరాటం
- పాదయాత్రపై కార్యాచరణ ఖరారు
- 5న ఎంపీల వాయిదా తీర్మానం
- ఆగస్టు 6న జంతర్ మంతర్ ధర్నా
- ఆగస్టు 7న రాష్ట్రపతికి వినతిపత్రం
- ప్రత్యేక రైల్‌తో ఢిల్లీ పర్యటన
- ఆగస్టు 5న ఎంపీల వాయిదా తీర్మానం
- ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది ఢిల్లీకి

2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇవాళ(బుధవారం జులై 30) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 హైదరాబాద్ గురువారం 31 । జులై । 2025

# రిమ్స్ మెడికల్ కళాశాలలో ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్య



**నవ వార్త**



**ఆదిలాబాద్-నవభూమి:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న రాజస్థాన్‌కు చెందిన సాహిల్ చౌదరి (19) అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఉదయం గదిలో ఒక్కడే ఉన్న సాహిల్ చౌదరి తన గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు. రూములో ఉండే మిగతా స్నేహితులు వచ్చి సాహిల్‌ను పిలిచినా పలకకపోవడంతో తలుపు తీసే ప్రయత్నం చేశారు. తెర్చుకోకపోవడంతో తలుపులు పగలగొట్టి చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. %వెంటనే తోటి విద్యార్థులు ఆయనను రిమ్స్‌కు తరలించారు. విద్యార్థిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారు. డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, పోలీసులు హాస్టల్ కు చేరుకొని వివరాలు సేకరించారు. రిమ్స్ అధ్యాపకులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ఆత్మహత్యగల కారణాలు తెలుసు కుంటామని రిమ్స్ డైరెక్టర్ తెలిపారు. పోలీసులు విద్యార్థి సెల్ ఫోన్ ను పరిశీలిస్తున్నారు. కాగా, ఆగస్టు రెండు నుంచి ఎంబీబీఎస్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంతలో ఇలా జరుగడటంతో మెడికల్ కాలేజీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# హిట్ అండ్ రన్ కేసులో నటి నందిని అరెస్ట్

**అస్సాం-నవభూమి:** హిట్ అండ్ రన్ కేసు లో ప్రముఖ నటి అరెస్ట య్యారు ఈ ఘటన అస్సాం రాష్ట్రం గువాహటి లో చోటు చేసుకుంది. అస్సామీ నటి నందిని కష్యప్ . 120 కిలోమీటర్ల కంటే వేగంతో కారు నడుపుతూ ఓ విద్యార్థిని ఢీ కొట్టింది. సదరు విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న గువాహటి పోలీసులు నటిని మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. జులై 25న తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో నందిని కష్యప్ కారు నడుపుకుంటూ వెళ్తోంది. షూటింగ్‌ను ముగించుకొని ఇంటికి వెళ్తుండగా.. గువాహటిలోని దఖింగావ్ ప్రాంతంలో ఆమె కారు 21 ఏళ్ల విద్యార్థిని ఢీ కొట్టింది. బాధితుడు గువాహటి మున్సిపల్ కార్పొరేషన్‌లో పార్ట్‌టైమ్‌గా పనిచేస్తున్న నల్బరి పాలిటెక్నిక్ విద్యార్థి సమియుల్ హక్‌గా గుర్తించారు. ఈ ప్రమాదంలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. అయితే, గాయపడిన విద్యార్థికి సాయం చేసేందుకు కూడా నటి ముందుకు రాలేదు. ప్రమాదం అనంతరం కారు ఆపకుండా వెళ్లిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.దీంతో కొందరు పారిశుధ్య కార్మికులు నటి కారును వెంబడించగా.. కహిలిపారాలోని ఓ అపార్ట్‌మెంట్ వద్ద గుర్తించారు. అక్కడ ఆమె తన ఎస్‌యూవీ కారును దాచేందుకు ప్రయత్నించినట్లు వారు ఆరోపించారు. ఈ క్రమంలో నటికి, కార్మికులకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.

# ఏపీ మద్యం స్కాంలో బిగ్ ట్విస్ట్

**(1వపేజీ తరువాయి)**దాఖలు చేసిన అఫిడవిట్ లో రాజ్ కసిరెడ్డి పేర్కొన్నాడు. తన భార్య మైనర్ షేర్ హెూల్డర్ గా 2 సిట్ ఆరోపణలు నిరాధారమైనవని, అవాస్తవమని రాజ్ కేసిరెడ్డి వెల్లడించాడు. ఫామ్ హౌస్ యజమాని తీగల విజయానంద రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలు సహా అనేక వ్యాపారాలను నిర్వహిస్తున్నారని, వాటి వ్యాపారాలు వందల కోట్ల మేర ఉన్నాయని కెసిరెడ్డి తెలిపారు. ఈ వెంచర్లలో తనకు లేదా తన భార్యకు ఎటువంటి ప్రమేయం లేదన్నారు. . తన భార్యకు ఆరెటే ఆసుపత్రిలో కనీస వాటా మాత్రమే ఉందని, తీగల విజయానంద రెడ్డి వ్యాపారాలతో ఆమెకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. తనకు బెయిల్ రాకుండా చేసేందుకే సిట్ ఈ డబ్బుల వ్యవహారాన్ని కుట్ర పూరితంగా తెరపైకి తెచ్చిందని ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్ లో కెసిరెడ్డి పేర్కొన్నారు. అయితే సిట్ మాత్రం ఈ డబ్బు మద్యం స్కాంకు చెందినదేనని చెబుతోంది. ఇప్పటికే రూ.3500 కోట్ల మేర ఈ స్కాం జరిగిందని ఆరోపిస్తూ కనీసం 100 కోట్లు కూడా పట్టుకోవడంలో విఫలమైన సిట్ .. ఇలా డబ్బు చూపించే ప్రయత్నం చేసి రాజ్ బెయిల్ అడ్డుకుంటోందని వైసీపీ నేతలు చెబుతున్నారు.

# రేవంత్‌తో మీనాక్షి, మహేష్ భేటీ

**(1వపేజీ తరువాయి)**రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల(జులై) 31వ తేదీ నుంచి వచ్చే నెల (ఆగస్టు) 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది.ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

# నింగిలోకి నిసార్

**(1వపేజీ తరువాయి)** భూమిని అంతర్గతంగా అధ్యయనం చేయడానికి రూపొందించిన "పృథ్వీ ఎంఆర్ఐ స్కానర్" గా పేరొందిన నిసార్ ఉపగ్రహం విజయవంతంగా 5:40 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించబడింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్16 విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. భారత్, అమెరికా భాగస్వామ్యంలో చేపట్టిన ఈ చారిత్రాత్మక మిషన్ భూకంపాలు, సునామీలు, కొండచరియలు విరిగిపడటం, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తు హెచ్చరికలను అందించడంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. పహల్గామ్ ఉగ్రదాడిలో అనూహ్య పరిణామం: పాక్, చైనాలకు జాయింట్ గా చెక్ నిసార్ మిషన్ అంటే ఏమిటి? నిసార్ అనేది నాసా , ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఒక లో ఎర్త్ ఆర్బిట్ ఉపగ్రహం. దీని పూర్తి పేరు "నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రేడార్'. భూమి ఉపరితలం, మంచు పొరలు, అటవీ ప్రాంతాలను అత్యంత సూక్ష్మంగా స్కాన్ చేయడానికి దీనిని రూపొందించారు. దీనిని "పృథ్వీ MRI స్కానర్" అని ఎందుకు పిలుస్తారంటే, డాక్టర్ ఎంఆర్ఐ స్కాన్ ద్వారా శరీరంలోని అంతర్గత వివరాలను చూసినట్లే, ఈ ఉపగ్రహం భూమి ఉపరితలంపై సెంటీమీటర్ స్థాయిలో జరిగే అతి చిన్న మార్పులను కూడా గుర్తించగలదు. ఈ ఉపగ్రహం ప్రతి 12 రోజులకు ఒకసారి భూమి మొత్తాన్ని స్కాన్ చేస్తుంది, తద్వారా భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వతాలు, కొండచరియలు విరిగిపడటం వంటి ప్రకృతి వైపరీత్యాలపై సకాలంలో హెచ్చరికలు అందించడానికి సహాయపడుతుంది. ఇది రూ.13,000 కోట్ల (1.5 బిలియన్ డాలర్లు) వ్యయంతో కూడిన మిషన్, ఇందులో ఇస్రో వాటా రూ.788 కోట్లు. ఈ మిషన్ నుండి లభించే డేటా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు, సామాన్య ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంటుంది. నిసార్ ఎలా ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తు హెచ్చరికలు ఇస్తుంది? నిసార్ అతి పెద్ద ప్రయోజనం ఏమిటంటే, ఇది ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తు హెచ్చరికలను అందించగలదు. ఇది ఎలా పనిచేస్తుందో చూద్దాం: భూకంపాలు, అగ్నిపర్వతాలు: నిసార్ భూమి ఉపరితలంలో జరిగే చిన్నపాటి కదలికలను కొలవగలదు. భూకంపం ముందు ఫాల్ట్ లైన్‌లలో (భూమి పగుళ్లు) జరిగే కదలికలను ఇది పసిగట్టగలదు. భూక ంపాల ప్రమాదం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ఇది గుర్తిం చగలదు. అగ్నిపర్వతాల చుట్టూ భూమి ఉబ్బడం లేదా కదలికను గమనించడం ద్వారా విస్ఫోటనం జరగబోతోందని ఇది తెలియజేయగలదు. సునామీ: సునామీ హెచ్చరికల కోసం భూకంపాల ఖచ్చితమైన సమాచారం అవసరం. నిసార్ భూకంపానికి ముందు, తర్వాత భూమి కదలికల డేటాను అందిస్తుంది, తద్వారా సునామీలను అంచనా వేయగలదు. ఇది తీరప్రాంతాలలో వరద పరిస్థితిని కూడా పర్యవేక్షిస్తుంది. కొండచరియలు విరిగిపడటం: కొండ ప్రాంతాలలో మట్టి, రాళ్ల కదలికలను నిసార్ గుర్తించగలదు,

# వాహన ఇన్సురెన్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్‌లో కూడా ఫేక్..




**వరంగల్-నవభూమి:**వరంగల్ నగరంలో భారీ నకిలీ వాహన రిజిస్ట్రేషన్లు, బీమా పత్రాల కుంభకోణాన్ని పోలీసులు, రవాణా శాఖ అధికారులు సమర్థవంతంగా ఛేధించారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగిస్తున్న రెండు ముఠాలను వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ వివరాలను సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఈ కుంభకోణంలో ప్రధాన నిందితులుగా హనుమకొండకు చెందిన ఎండీ ఆసిఫ్, వడ్లకొండ శ్రీనివాస్ ఉన్నారు. వీరు ఆర్టీఏ ఏజెంట్లుగా పనిచేస్తున్నారు. ఫైనాన్స్ సంస్థల నుంచి వాహనాలు కొనుగోలు చేసి, వాయిదాలు చెల్లించని వాహనాలను రుణ సంస్థలు తిరిగి స్వాధీనం చేసుకుంటాయి. ఆ వాహనాలను మరొకరికి విక్రయించాలంటే.. ఆర్టీఏ అధికారులకు రుసుము చెల్లించి, చట్టబద్ధంగా దరఖాస్తు చేసుకోవాలి. అయితే.. కొందరు వ్యక్తులు ఈ చట్టబద్ధ మార్గాన్ని అనుసరించకుండా.. నేరుగా ఆటో కన్సల్టెన్సీ లకు ఈ వాహనాలను విక్రయిస్తున్నారు. ఇక్కడే మోసం మొదలవుతుంది. ఆటో కన్సల్టెన్సీ నిర్వాహకుల పేరున.. ఎండీ ఆసిఫ్, వడ్లకొండ శ్రీనివాస్‌లు నకిలీ రిజిస్ట్రేషన్లు, బీమా పత్రాలను తయారు చేస్తున్నారు. ఫైనాన్స్ సంస్థల నుంచి ఎన్ఓసి వచ్చినట్లుగా నకిలీ పత్రాలను సృష్టిస్తున్నారు. ఈ నకిలీ పత్రాలను ఆర్టీఏ కార్యాలయంలో సమర్పించి.. ఆటో కన్సల్టెన్సీ నిర్వాహకులు ఇతరులకు వాహనాలను విక్రయించినట్లుగా మ్యుటేషన్ (పేరు మార్పిడి) చేయిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి రావాల్సిన రుసుములు, పన్నులు కోల్పోవడమే కాకుండా.. నకిలీ పత్రాలతో వాహనాలు చలామణిలోకి వస్తున్నాయి.కార్యకలాపాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీనితో ఇటీవల హనుమకొండ, కేయూసీ, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల సిబ్బందితో కలిసి వరంగల్ ఆర్టీఏ కార్యాలయంతో పాటు, ఏజెంట్ల దుకాణాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ప్రధాన నిందితులు ఎండీ ఆసిఫ్, వడ్లకొండ శ్రీనివాస్‌లతో పాటు, వారికి సహకరించిన పలువురిని అదుపులోకి తీసుకుని విచారించారు.అరెస్టు చేసిన వారిలో.. హనుమకొండకు చెందిన మణికంటి ప్రభాకర్‌రెడ్డి, గుగ్గిళ్ల చెర్రిబాబు, కేషోజు రాజ్‌కుమార్ అలియాస్ డీఎల్ రాజు, గోనెల రమేష్ అలియాస్ వాగ్దేవి రమేష్, వరంగల్‌కు చెందిన ఎండీ నవాబ్, ఎండీ సాబీర్, ఫోర్ట్ వరంగల్‌కు చెందిన ఎన్. శశివర్ధన్, నరిశెట్టి రాజేష్, నక్కలపల్లికి చెందిన ముజ్జిగ ఓంప్రకాశ్, కాజీపేట ఫాతిమానగర్‌కు చెందిన ముషిపట్ల అక్షయ్‌కుమార్, ధర్మసాగర్‌కు చెందిన ఆసిఫ్, అంకం శ్రీనివాస్, గీసుగొండ మండలం శాయంపేట హవేలికి చెందిన తండా దిలీప్‌కుమార్ ఉన్నారు.లక్ష్మమ్మ, సతీష్, వేల్పుల ప్రశాంత్, దేవులపల్లి శ్రవణ్, మామిడి రాజు అలియాస్ భూపాల్‌పల్లి రాజులు ఇంకా పరారీలో ఉన్నారని డీసీపీ తెలిపారు. నకిలీ పత్రాల తయారీకి ఉపయోగించిన ఆరు కంప్యూటర్లు, రెండు ల్యాప్‌టాప్‌లు, రెండు థర్మల్ ప్రింటర్లు, 17 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబర్చిన వరంగల్ ఏఎస్పీ శుభం ప్రకాష్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూదన్, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, ఇన్‌స్పెక్టర్లు సుంకరి రవికుమార్, రమేష్, శివకుమార్, బాబులాల్, సత్యనారాయణరెడ్డి, పవన్‌కుమార్‌లను డీసీపీ అభినందించారు. ఈ కేసులో మరింత లోతుగా విచారణ జరుగుతోంది. ఇదిలా ఉండగా.. రవాణా శాఖ పలు రకాల సర్వీసు ఛార్జీలను భారీగా పెంచింది.18 ఏళ్లు నిండిన మైనర్లకు వాహనాలు ఇవ్వటం నేరం. అయినా కొందరు తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా తమ పిల్లలకు వాహనాలు ఇస్తున్నారు. దీనిపై పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీనిలో పట్టుబడితే.. ఆయా వాహన రిజిస్ట్రేషన్‌ను 12 నెలల పాటు రద్దుతో పాటు.. మైనర్‌కి 25 ఏళ్లు వచ్చే వరకు లైసెన్స్ అర్హత ఉండదని పోలీసులు అంటున్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి ఫిక్స్

**(1వపేజీ తరువాయి)**అప్పగించారు. మరో ఇద్దరు మంత్రులు తుమ్మల, పొన్నం సైతం జూబ్లీ హిల్స్ బాధ్యతలను చూస్తున్నారు. తుమ్మలకు వెంగళరావు నగర్, సోమాజీ గూడ డివిజన్ల బాధ్యత అప్పగించారు. పొన్నంకు యూసఫ్ గూడ, ఎర్రగడ్డ డివిజన్ల బాధ్యతలను కేటాయించారు. కీలక బాధ్యతలు నియోజకవర్గ ఇంఛార్జ్ గా ఉన్న వివేక్‌కు నామినేటెడ్ పదవుల్లో ఉన్న ఛైర్మన్ లను అప్పగించారు. వారిని పోలింగ్ బూత్ ల వారీగా ఎన్నికల బాధ్యతలను అప్పగిస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గతంలో పోటీ చేసిన అజాహరుద్దీన్ ను తిరిగి బరిలోకి దింపాలని దాదాపు నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తాజాగా మంత్రి పొన్నం స్థానికులకే సీటు కేటాయిస్తామని ప్రకటించారు. దీని పైన పార్టీ నేత ఫిరోజ్ ఖాన్ స్పందించారు. పొన్నం వ్యాఖ్యలు సరికాదన్నారు. ఈ ఎన్నిక కాంగ్రెస్ కు ప్రతిష్ఠాత్మకంగా పేర్కొన్నారు. స్థానికులకే ఇస్తామని చెప్పటం పైన అభ్యంతరం వ్యక్తం చేసారు. వయనాడ్ లో రాహుల్, ప్రియాంక స్థానికులా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ సీఎం ఉండే నియోజకవర్గమని గుర్తు చేసారు.


ఈ ఉప ఎన్నిక కాంగ్రెస్ కు ప్రతిష్ఠాత్మకమని చెప్పుకొచ్చారు. దీంతో, సీటు కోసం కాంగ్రెస్ లో పోటీ పెరుగుతోంది. ప్రతిష్ఠాత్మకం తాజాగా ముగ్గురు మంత్రులు ఉప ఎన్నిక పైన చర్చించారు ఆశావాహులంతా కలిసి నియోజక వర్గంలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని మంత్రి పొన్నం చెప్పారు. ఇక, జూబ్లీ ల్స్ ఉప ఎన్నిక కోసం బీఆర్ఎస్ కసరత్తు మొదలు పెట్టింది. తమ పార్టీ నుంచి రెండు సార్లు విజయం సాధించిన గోపీనాథ్ కుటుంబానికి సీటు ఇవ్వాలని భావిస్తోంది. నియోజకవర్గం లో పబ్లిక్ పల్స్ పైన ఒక ప్రధాన పార్టీ సర్వే చేయిస్తున్నట్లు సమాచారం. గోపీనాథ్ సతీమణి సునీతను బరి కి దింపాలనేది బీఆర్ఎస్ ఆలోచనగా ఉంది. కాగా, ఎంఐఎం సహకారం ఏ రూపంలో కాంగ్రెస్ కు అందినా... అధికార పార్టీకి సీటు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తేల్చినట్లు తెలుస్తోంది. గెలుపు ప్రతిష్ఠాత్మకం ఇక్కడ గెలుపు సిట్టింగ్ సీటు కావటంతో బీఆర్ఎస్ ... అధికారంలో ఉండటం కాంగ్రెస్ కు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది.

ఇదే సమయంలో బీజేపీ నుంచి ఒక పారిశ్రామిక వేత్త పేరు ప్రముఖంగా ఈ సీటు కోసం వినిపిస్తోంది.

# తెలంగాణలో కొత్త మద్యం పాలసీ..!

**(1వపేజీ తరువాయి)**నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం రెండేళ్ల గడువుతో లైసెన్సులు ఇస్తున్నారు. అయితే రుసుం పెంచినందుకు అనుగుణంగా మూడేళ్ల గడువు ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో కొత్త మద్యం పాలసీని రూపకల్పన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా ఇదివరకే ఉన్న మద్యం పాలసీలో భారీగా మార్పులు చేయబోతున్నట్లు సమాచారం అందుతోంది. నూతన పాలసీలో భాగంగా మద్యం దుకాణాల దరఖాస్తు ఫీజును భారీగా పెంచడమే కాకుండా.. గడువును కూడా పెంచేందుకు రెడీ అవుతోంది. ఈ మేరకు మద్యం దుకాణాలకు దరఖాస్తు ఫీజును ప్రస్తుతం ఉన్న రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అంతేకాక ప్రస్తుతం ఉన్న రెండేళ్ల గడువును మూడేళ్లకు పెంచాలని సర్కార్ భావిస్తోంది. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డి.. జులై 29న ఎక్సైజ్ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో కొత్త మద్యం పాలసీపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. ఆ ఛార్జీలు పెంపు కొత్త మద్యం పాలసీ అమల్లోకి వస్తే కేవలం 30 రోజుల వ్యవధిలోనే ప్రభుత్వానికి 30,000 కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కేవలం మద్యం దుకాణాల దరఖాస్తుల విక్రయం ద్వారా రూ.3,500 కోట్ల మేర ఆదాయం వస్తుందని ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2,620 వరకు వైన్ షాపులున్నాయి. ఒక్క హైదరాబాద్ లోనే 690 మద్యం దుకాణాలున్నాయి. 2023-25 లైసెన్స్ కాలానికి ఆ ఏడాది డిసెంబరు ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. ఈ గడువు ఈ ఏడాది నవంబరు 30 తో ముగియనుంది. అయితే సెప్టెంబరులోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు ఉంటాయనే ప్రచారం నేపథ్యంలో ఈ సారి ఆ ఎన్నికల కంటే ముందే దుకాణాల కేటాయింపు ప్రక్రియను పూర్తిచేయాలని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. ఈ మేరకు ఆగస్టులోనే దరఖాస్తుల స్వీకరణను పూర్తిచేసి లాటరీ పద్ధతిలో దుకాణాలు కేటాయించడానికి ఎక్సైజ్‌శాఖ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. మరోవైపు జులై 28 న జరిగిన కేబినెట్ మీటింగ్ లో మైక్రో బ్రూవరీస్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది. కోర్ తెలంగాణ అర్బన్ సిటీ ఏరియాతో పాటు రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్ లలో మైక్రో బ్రూవరీస్ ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. ఈ నేపథ్యంలో మైక్రో బ్రూవరీస్ చట్టంలో అవసరమైన సవరణలు చేసి త్వరలో అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా నగరంలోని ప్రతి 5 కిమీలకు, పట్టణాల్లో 30 కిమీలకు ఒక మినీ బ్రూవరీలను ఏర్పాటు చేయనున్నారు.

# సింగపూర్ పర్యటన ముగించిన సీఎం చంద్రబాబు



**(1వపేజీ తరువాయి)**అర్థరాత్రి అమరా వతికి..సింగపూర్ నుంచి బుధవారం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్టుకు ఆయన చేరుకోనున్నారు. ఆ వెంటనే ప్రత్యేక విమానంలో ఎయిర్ పోర్ట్ నుంచి విజయవాడకు బయల్దేరి వెళ్లనున్నారు. రాత్రి 11.30 గంటలకు సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని నివాసానికి చేరుకోనున్నారు.

నాలుగు రోజుల్లో..నాలుగు రోజుల పాటు 26 సమావేశాలతోపాటు వివిధ కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

ఇంకా సింగపూర్‌లోనే..అయితే సింగపూర్‌లోనే ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ పర్యటన కొనసాగుతోంది. బుధవారం ఉదయం సింగపూర్‌లోని ఎస్‌జే సంస్థ (సుర్బానా జురాంగ్) కార్యాలయాన్ని మంత్రి నారాయణతోపాటు సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అమరావతిలో సూక్ష్మ స్థాయిలో పచ్చదనం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఆ సంస్థ ప్రతినిధులతో వీరు చర్చించారు.

అయితే అమరావతి మాస్టర్ ప్లాన్‌కు అనుగునంగా పచ్చదనం పెంపునకు సంబంధించి గతంలో స్థూల ప్రణాళిక ఇచ్చిన సంగతి తెలిసిందే. అలాగే అమరావతిలో పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేస్తూ.. బ్లూ - గ్రీన్ సిటీగా ప్రభుత్వం నిర్మిస్తున్న విషయం విదితమే.అమరావతి మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా పార్కులు, రహదారులు పక్కన పచ్చదనం పెంపునకు సంబంధించి పలు ప్రణాళికలు ఈ సందర్భంగా సుర్బాన జురాంగ్ సంస్థ ప్రతినిధులు.. మంత్రి నారాయణతోపాటు ఉన్నతాధికారులకు వివరించారు. ఇక పట్టణ మౌలిక వసతులకు సంబంధించి డిజైన్ల రూప కల్పనలో దశాబ్దాల అనుభవం ఈ ఎస్‌జే సంస్థకు ఉంది.నాలుగు రోజుల పర్యటన కోసం..బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌లో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా జులై 26వ తేదీన సింగపూర్‌కు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి నారాయణతోపాటు పలువురు ఉన్నతాధికారులు రాజధాని అమరావతి నుంచి బయలుదేరి వెళ్లిన సంగతి తెలిసిందే.ఈ పర్యటనలో భాగంగా సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. అలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన ప్రతినిధి బృందం వరుసగా సమావేశామైంది. ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. అలాగే ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సదస్సుకు వారిని ఆహ్వానించారు.అలాగే పలు పలు రౌండ్ టేబుల్ సమావేశాలు జరిపారు. సింగపూర్‌లో రోడ్ షో సైతం నిర్వహించారు. అదే విధంగా ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ సంస్థలను సైతం సీఎం చంద్రబాబు సందర్శించారు.

# అల్‌ఖైదా సూత్రధారి షామా పర్వీన్ అరెస్ట్

**(1వపేజీ తరువాయి)**బెంగళూరు : అల్‌ఖైదా సూత్రధారి షామా పర్వీన్(30) అరెస్టు అయ్యారు. షామా పర్వీన్‌ను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటక నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెల 22న నలుగురు అల్‌ఖైదా సభ్యులను అరెస్టు చేయడంతో.. షామా పర్వీన్ పేరు వెలుగులోకి వచ్చింది. విచారణలో తమ నాయకురాలు పర్వీన్ అని ఉగ్రవాదులు చెప్పారు. రహస్య, ఆటో డిలీటెడ్ యాప్ ద్వారా సంప్రదింపులు జరిపినట్టు గుర్తించారు. సోషల్ మీడియా గ్రూపులో అన్ని రాష్ట్రాల సభ్యులు ఉన్నట్లు తేలింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉగ్ర దాడులకు కుట్ర చేస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు.అయితే దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలు ప్రోత్సహించడంతో పాటు ఉగ్ర దాడులకు కుట్ర చేస్తున్నట్లు గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ డిప్యూటీ సూపరింటెండెంట్ హర్ష ఉపాధ్యాయకు నిఘా వర్గాల ద్వారా సమాచారం అందింది. అనేక ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ల ద్వారా దేశ వ్యతిరేక కార్యకలాపాలు, ఉగ్రవాద చర్యలను ప్రేరేపిస్తున్నట్లు నిఘా వర్గాలు తేల్చాయి. ముస్లిం యువతను రెచ్చగొడుతూ.. దేశానికి వ్యతిరేకంగా హింసను ప్రోత్సహించడానికి ఈ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లను వినియోగిస్తున్నట్లు తేలింది.ఈ క్రమంలో గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఎస్పీ సిద్ధార్థ్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ బృందం.. ఆయా సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా అల్‌ఖైదా ఉగ్రవాదులను గుర్తించింది. ఈ నెల 22న ఫర్దీన్ షేక్(అహ్మదాబాద్), సైఫుల్లా ఖురేషి(గుజరాత్), మహమ్మద్ ఫాయిక్(ఢిల్లీ), జీషన్ అలీ(ఉత్తరప్రదేశ్) ని అరెస్టు చేశారు. వీరిని విచారిస్తున్న క్రమంలో తమ నాయకురాలు షామా పర్వీన్ పేరు వెలుగులోకి వచ్చింది. ఈ గ్రూపులోని ఇతర సభ్యుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# 'రక్తం, నీరు కలిసి వహించలేవు'..

## సింధూ జలాల ఒప్పందంపై విదేశాంగ మంత్రి

**(1వపేజీ తరువాయి)**జమ్ముకశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడి అనంతరం పాకిస్థాన్ తో సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేశామని, ఆ నిలిపివేత ఇంకా కొనసాగుతోందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన వ్యాఖ్యానించారు.బుధవారం రాజ్యసభలో మాట్లాడిన జైశంకర్.. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడేవరకు సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని తేల్చిచెప్పారు. సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని ఎద్దేవా చేశారు.అయితే మోదీ ప్రభుత్వం నెహ్రూ పాలనలో జరిగిన తప్పులను సరిదిద్దవచ్చని నిరూపించిందని విదేశాంగ మంత్రి అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని మంత్రి గుర్తుచేశారు.

# ఐదు గంటల పాటు ప్రకాష్ రాజ్ విచారణ

**(1వపేజీ తరువాయి)**చేశారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన ప్రకాష్ రాజ్ మాట్లాడుతూ.. బెట్టింగ్ ఆడి ఎవరు మోసపోవద్దని ప్రజలకు ఆయన సూచించారు.బెట్టింగ్ యాప్స్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ప్రకాష్ రాజ్‌కు ఇటీవల ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి ప్రకాష్ రాజ్ విచారణకు హాజరయ్యారు. అందులో భాగంగా దుబాయ్‌కి చెందిన బెట్టింగ్ యాప్స్ నుంచి ప్రకాష్ రాజ్ లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు.ఆ దిశగా ఆయన్ని విచారించారు. దుబాయ్ నుంచి ఆపరేట్ అవుతున్న బెట్టింగ్ యాప్స్‌ను పలువురు ప్రముఖ నటుటు ప్రమోట్ చేశారు. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖులకు బెట్టింగ్ యాప్స్ ద్వారా వచ్చిన నగదును దుబాయ్‌లోనే పెట్టుబడులు పెట్టినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు.అందులోభాగంగా గత ఐదేళ్ల ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ప్రకాష్ రాజ్ స్టేట్‌మెంట్‌ను వారు పరిశీలించారు. అలాగే గతంలో జరిగిన బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై వారికి ప్రకాష్ రాజ్ స్పష్టత ఇచ్చారు. జంగిల్ రమ్మీతో కాంట్రాక్ట్ పూర్తయ్యాక.. మళ్లీ రెన్యూవల్ చేయలేదని వారికి స్పష్టం చేశారు. అలాగే భవిష్యత్తులో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయనని ఈడీ అధికారుల ఎదుట ప్రకాష్ రాజ్ స్పష్టం చేసినట్లు తెలుస్తుంది.


# గొర్రెల స్కాం కేసులో ఈడీ దూకుడు

**(1వపేజీ తరువాయి)**సంవర్ధక శాఖ మంత్రిగా ఉన్న తలసాని శ్రీనివాస్ యాదవ్ పాత్రపై అనుమానాలు గట్టిగా వినిపిస్తున్నాయి. అంతే కాకుండా స్కామ్‌లో నకిలీ పేర్లతో వేల మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు వెళ్లినట్లు కాగితాలపై చూపించి, వాస్తవంగా వాటిని బినామీ ఖాతాల్లోకి మళ్లించిన విధానం ఈడీ దృష్టికి వచ్చింది. ఇప్పటివరకు చాలా ఖాతాలపై స్టేట్మెంట్లు, లావాదేవీల రికార్డులు సేకరించిన అధికారులు, వాటిని ఫోరెన్సిక్ ఆడిట్‌కు పంపించారు.

# లిక్కర్ కేసులో జగన్ అరెస్ట్‌పై బీజేపీ చీఫ్ క్లారిటీ

**(1వపేజీ తరువాయి)**అవుతారని.. ఎవరూ ఆప లేరంటూ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఈ కేసులో జగన్ జైలుకు వెళ్లక తప్పదని చెప్పుకొచ్చారు. జగన్ చేసిన అక్రమాలు చాలా ఉన్నాయని.. అవి అందిరికీ తెలిసినవే అని మాధవ్ పేర్కొన్నారు. జగన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ కేసులో తాజాగా రంగారెడ్డి జిల్లా ఫాం హౌస్ లో సిట్ అధికారులు రూ 11 కోట్ల నగదును గుర్తించి.. స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు లో ఏ 40 గా ఉన్న వరుణ్ ఇచ్చిన సమాచారం మేరకు ఈ సోదాలు జరిగాయి. శంషాబాద్ మండలం లోని ఒక ఫాం హౌస్ లో ఈ నగదు డంప్ ను గుర్తించారు. రాజ్ కేసిరెడ్డి అనుచరుడిగా ఉన్న వరుణ్ ను సిట్ అధికారులు విచారించారు. సులోచన ఫాం హౌస్ లో ఈ మొత్తాన్ని సిట్ అధికారులు స్వాధీనం చేసుకోవటం సంచలనంగా మారింది. ఇక, ఇప్పుడు అధికారంలో భాగస్వామిగా ఉన్న బీజేపీ అధ్యక్షుడు జగన్ అరెస్ట్ పైన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా సంచలనంగా మారాయి.

# రాజస్థాన్‌లో కుండపోత వర్షం.. రెడ్ అలర్ట్ ప్రకటించిన ఐఎండీ






**రాజస్థాన్ -నవభూమి:**రాజస్థాన్‌లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. దాంతో పలు ప్రాంతాల్లో వరదలు పోటెత్తాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై వరదనీరు నిలువడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో స్కూళ్లను మూసేశారు. సవాయి మాధోపూర్ రైల్వేస్టేషన్‌లో పట్టాలపై భారీగా వరద నీరు చేరింది. దాంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షాల కారణంగా టోంక్ కోర్టు ప్రాంగణంతోపాటు రహదారులు నీటమునిగి చెరువులను తలపిస్తున్నాయి. నీట మునిగిన ప్రాంతాల్లో రెస్క్యూ టీమ్స్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.రాజస్థాన్‌లో ఆగస్టు 2వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆ మేరకు రెడ్ అలర్ట్ జారీచేసింది. జైపూర్‌తోపాటు కోటా, అళ్వార్ తదితర జిల్లాల్లో కుంభవృష్టి కురుస్తోంది.



## ట్రంప్, మోదీ అబద్ధాలు చెప్తున్నారు.. నారాయణ ఫైర్




**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర ప్రభుత్వంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మరోసారి విరుచుకుపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. ఆ విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్‌లో ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇటీవల తాను పహల్గామ్‌లో పర్యటించానని గుర్తుచేశారు. పహల్గామ్ వెళ్లి అక్కడి స్థానికులను అడిగితే అసలు వాస్తవాలు బయటపడుతాయని కుండబద్దలు కొట్టారు. ప్రపంచంలో అబద్ధాలు అనర్గళంగా మాట్లాడే వారిలో మోదీ, కేసీఆర్ ముందుటారని ఎద్దేవా చేశారు. ఇవాళ (బుధవారం) ఢిల్లీ వేదికగా నారాయణ మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లోపరిస్థితులను స్థానికులను అడిగి తెలుసుకున్నట్లు నారాయణ చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులు మతం ఆధారంగా చంపారని మోదీ అంటున్నారని, ఉగ్రవాదులు ఇష్టం వచ్చినట్లుగా చంపి వెళ్లిపోతారు తప్ప వివరాలు అడగరని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో చనిపోయిన వారికి లక్ష రూపాయలు మాత్రమే ఇచ్చి కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆరోపించారు. పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన మూడు రోజులకు మోదీ బీహార్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారని.. ఎన్నికల సమయంలో సైనిక చర్యలను రాజకీయం కోసం వాడుకున్నారని నారాయణ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.తాను చెబితేనే యుద్ధాన్ని ఆపారని ట్రంప్ అంటున్నారని.. పాకిస్థాన్ విజ్ఞప్తి మేరకు మోదీ ఆపామని అంటున్నారని.. ఇద్దరిలో ఎవరూ అబద్ధం చెబుతు న్నారో చెప్పాలని నారాయణ నిలదీశారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే ఉగ్రవాదులను హతమార్చడం అనుమా నాలకు తావిస్తోందని విమర్శించారు. దేశంలో ప్రతి దు:ఖపూరిత ఘటనను బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలు వారి స్వలాభం కోసం రాజకీ యంగా వాడుకుంటాయని నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాలం కాని కాలంలో.. తారెత్తిస్తున్న ఎండలు..




**చెన్నై-నవభూమి:** నగరంలో పగటిపూట ఉష్ణోగ్రతలు అధికమవుతుం డటంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో దక్షిణాది జిల్లాల్లో వరుణుడి కరుణతో ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తున్నాయి. అయితే ఉత్తరాది జిల్లాల్లో సూర్యుడి ప్రతాపానికి ప్రజలు ఉక్కపోత, చెమటతో బాధపడుతున్నారు. నైరుతి రుతుపవనాలు మహారాష్ట్ర మీదుగా ఉత్తరదిశగా కదలడంతో దక్షిణ, పడమటి గాలులు వ్యతిరేకదిశలో వీస్తుండటంతో రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రత రోజురోజుకూ పెరిగి 40 డిగ్రీలకు చేరుతుందని వాతావరణ పరిశోధన కేంద్రం అధికారులు హెచ్చరిస్తున్నారు.తిరుచ్చిలో 39 డిగ్రీల మేరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఉదయం పది గంటల నుంచే నగరవాసులు ఉక్కపోతకు గురయ్యారు. మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నగరంలో వేడిగాలులు వీచాయి. వాహనచోదకులు ఇబ్బంది పడ్డారు. కూలీనాలీ చేసుకునే జనం ఈ ఎండవేడికి ఆపసోపాలు పడ్డారు.

## భారీగా ఓట్లు తొలగిస్తే.. వెంటనే జోక్యం చేసుకుంటాం!



**న్యూఢిల్లీ-నవభూమి:** బిహార్ ఎన్నికల నేపథ్యంలో ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై సుప్రీంకోర్టు మంగళవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎస్ఐఆర్‌లో భారీగా ఓట్లు తొలగింపునకు గురైతే.. తాము వెంటనే జోక్యం చేసుకుంటామని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం అనేది రాజ్యాంగ సంస్థ అని, అది చట్టప్రకారం పనిచేస్తుందని భావిస్తున్నామని జస్టిస్ సూర్యకాంత మిశ్రా, జస్టిస్ బాగ్చి ధర్మాసనం పేర్కొంది. ఎస్ఐఆర్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఆగస్టు 12, 13 తేదీల్లో విచారణ చేపడుతామని పేర్కొంది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ ప్రచురించే ఓటర్ల ముసాయిదా జాబితాలో అనేక మందిని ఓటర్లను తొలగిస్తున్నారని, దీని వలన కీలకమైన వారి ఓటు హక్కును కోల్పోతారని ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సమయంలో 65 లక్షల మంది ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించలేదని, వారు చనిపోవడమో లేదా వేరే ప్రాంతాలకు వెళ్లిపోవడమే జరిగిందంటూ ఈసీ ఒక ప్రకటన చేసిందని భూషణ్ పేర్కొన్నారు. వీరంతా ఓటర్ల జాబితాలో చేరడానికి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దీనిపై జస్టిస్ సూర్యకాంత్ర మిశ్రా స్పందిస్తూ.. 'ఒక రాజ్యాంగబద్ధ సంస్థగా ఈసీ చట్టప్రకారం నడుచుకుంటుందని భావిస్తున్నాం. ఏమైనా తప్పు జరిగితే, ఆధారాలతో మీరు కోర్టు దృష్టికి తీసుకురండి. మీ వాదనలను వింటాం' అని స్పష్టం చేశారు. '65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో ఉండవని మీ అనుమానం. ఓటర్ల జాబితాలో సవరణలు చేయాలని ఈసీ కోరుకుంటోంది. ఒకవేళ భారీఎత్తున ఓట్లు తొలగింపునకు గురైతే.. వెంటనే మేం జోక్యం చేసుకుంటాం. వారు చనిపోయారని చెబుతున్న వారిలో 15 మంది బతికున్నట్లుగా మీరు చూపించండి' అని జస్టిస్ బాగ్చి పేర్కొన్నారు. ఈసీ తరపున రాకేశ్ ద్వివేది వాదనలు వినిపించారు. ముసాయిదా జాబితా ప్రచురణ తర్వాత కూడా ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించవచ్చన్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశాలపై పిటిషనర్లు, ఈసీ ఆగస్టు 8లోగా రాతపూర్వక సమర్పణలు దాఖలు చేయాలని ధర్మాసనం సూచించింది.

## ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త మేఘ్‌నాథ్ దేశాయ్ కన్నుమూత



**న్యూఢిల్లీ-నవభూమి:** బ్రిటన్‌లో స్థిరపడ్డ ప్రముఖ భారతీయ ఆర్థిక శాస్త్రవేత్త మేఘ్‌నాథ్ దేశాయ్ (85) మంగళవారం కన్నుమూశారు. 2009లో పద్మభూషణ్ అవార్డు అందుకున్న ఆయన ఆర్థికశాస్త్రంపై పలు పుస్తకాలు రాశారు. 1940లో గుజరాత్‌లోని వదోదరలో జన్మించిన ఆయన 1963లో పెన్సిల్వేనియా యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ పట్టా పొందారు. రెండేళ్ల అనంతరం లండన్ వెళ్లారు. అక్కడి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో లెక్చరర్‌గా చేరారు. 1991లో లేబర్ పార్టీ తరపున హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో సభ్యునిగా నియమితులయ్యారు. 2022లో 'రాజకీయ ఆర్థిక వ్యవస్థ దారిద్ర్యం' పేరుతో చివరి పుస్తకం రాశారు.

# ఎయిర్ ఇండియాలో 100 ఉల్లంఘనలు




**న్యూఢిల్లీ-నవభూమి:**భారత విమానయాన రంగంలో అత్యంత విశ్వసనీయమైన పేర్లలో ఒకటిగా భావించే ఎయిర్ ఇండియా పెను సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ప్రమాదం తర్వాత నుంచి దీనిపై పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. సదరు విమానాల్లో సాంకేతిక సమస్యలపై, పైలెట్ల శిక్షణపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. అయితే తాజాగా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నిర్వహించిన సమగ్ర ఆడిట్‌లోనూ.. ఎయిరిండియా తీవ్రమైన భద్రతా లోపాలను ఎదుర్కొంది. జులై 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు జరిగిన ఈ తనిఖీల్లో దాదాపు 100కి పైగా ఉల్లంఘనలు, పరిశీలనలను డీజీసీఏ గుర్తించినట్లు తాజా నివేదిక వెల్లడించింది.గతంలో ప్రభుత్వం అధీనంలో ఉన్న ఈ వియమాన సంస్థను 2022లో టాటా గ్రూప్ తిరిగి తన చేతుల్లోకి తీసుకుంది. అప్పటి నుంచి సదరు సంస్థ సవాళ్లను ఎదుర్కుంటూనే వస్తోంది. ఎయిరిండియా విమాన సర్వీసులు తరచూ ఆలస్యం అవుతున్నాయని, సాంకేతిక లోపాలు చోటు చేసుకుంటున్నాయని ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. ఇలాంటి సమయంలోనే ఈ విమానయాన సంస్థలో పలు లోపాలు ఉన్నట్లు డీజీసీఏ వెల్లడించింది. మొత్తంగా ఇందులో 51 కీలక అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. వీటిలో కొన్ని "లెవల్ 1" భద్రతా వర్గీకరణ కిందకు వస్తాయి. అంటే అవి అత్యంత క్లిష్టమైనవి. తక్షణమే సరిదిద్దాల్సినవి.

"లెవల్ 1" ఉల్లంఘనలపై జూలై 30 నాటికి వివరణాత్మక నివేదికను సమర్పించాలని ఎయిర్ ఇండియాకు డీజీసీఏ ఆదేశించింది. మిగిలిన 44 నిబంధనల ఉల్లంఘనలపై ఆగస్టు 23 లోగా సమాధానం ఇవ్వాలని సూచించింది. ఈ ఆడిట్‌లో వెల్లడైన ప్రధాన ఉల్లంఘనలలో లోపభూయిష్టమైన సిమ్యులేటర్లు ఉన్నాయి. ఇవి పైలట్లకు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. బోయింగ్ 787, 777 విమానాల పైలట్ల పునరావృత శిక్షణలో కూడా ఖాళీలు ఉన్నట్లు గుర్తించారు.ఇంకా బోయింగ్ 787 విమానానికి సంబంధించిన ఒక సందర్భంలో.. విమాన విధి సమయ పరిమితులను ఉల్లంఘించిందని ఆడిట్ పేర్కొంది. ప్రమాదకరమైన విమానాశ్రయాల కోసం సరైన మార్గ అంచనాలను నిర్వహించడంలో వైఫల్యం, కనీస సిబ్బంది అవసరాలకు "హార్డ్ అలర్ట్‌లు" లేని రోస్టరింగ్ వ్యవస్థ కారణంగా అంతర్జాతీయ విమానాలు తగినంత క్యాబిన్ సిబ్బంది లేకుండానే నడిచాయని డీజీసీఏ నివేదించింది. తలుపులు, పరికరాల తనిఖీలలో అస్థిరతలు, శిక్షణ డాక్యుమెంటేషన్‌లో లోపాలు, అలాగే ఎయిర్‌బస్ %ూ320, ూ%350 విమానాలకు చీఫ్ పైలట్లు లేకపోవడం వంటి ఇతర కీలక లోపాలను కూడా ఆడిట్ గుర్తించింది.

## ఆఫీసుకెళ్తున్నా, ఆఫీసు నుంచి ఇంటికెళ్తున్నా ప్రమాదం జరిగిందంటే కంపెనీదే బాధ్యత..: సుప్రీం కోర్టు




**న్యూఢిల్లీ-నవభూమి:**ఉద్యోగులు ఎవరైనా సరే ఇంటి నుంచి ఆఫీసుకు వెళ్తున్నా, ఆఫీసు నుంచి తిరిగి ఇంటికి వస్తున్నా, విధి నిర్వహణలో భాగంగానే ఎక్కడికైనా వెళ్తూ.. ప్రమాదానికి గురైనప్పుడు ఉద్యోగుల పరిహార చెల్లింపు చట్టం (ఈసీ చట్టం) కింద పరిహారం పొందడానికి అర్హులేనని సుప్రీం కోర్టు మంగళవారం రోజు తేల్చి చెప్పింది. అయితే ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులకు, ప్రమాద సమయానికి, అది జరిగిన ప్రదేశానికి మధ్య సంబంధం ఉన్నట్లు.. ఉద్యోగి పని మీదనే బయటకు వెళ్తున్నట్లు నిరూపించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.ముఖ్యంగా ఉద్యోగుల పరిహార చట్టం 1923 కింద పరిహారం క్లెయిమ్ చేసుకోవడంపై చాలా కాలంగా ఉన్న అస్పష్టతపై సుప్రీం కోర్టు తాజాగా క్లారిటీ ఇచ్చింది. ప్రమాదం ఉద్యోగ సంబంధితంగా ఉండాలి అంటే.. ఆ ప్రమాదం జరిగిన పరిస్థితులు, సమయం, స్థలం, ఉద్యోగం మధ్య ఒక స్పష్టమైన 'నెక్సస్' (ప్రత్యక్ష సంబంధం) ఉండాలని కోర్టు నొక్కి చెప్పింది. ఈ తీర్పు ద్వారా.. వాచ్‌మెన్‌గా పని చేస్తూ తన రాత్రి షిఫ్ట్‌కు వెళ్లే దారిలో ప్రమాదంలో మరణించిన ఒక వ్యక్తి కుటుంబానికి పరిహారాన్ని ఇప్పించింది. అంతకు ముందు బాంబే హైకోర్టు ఈ కేసులో ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు కొట్టివేసింది. వెళ్తూ.. ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన వాచ్‌మెన్ కుటుంబానికి ఈసీ చట్టం కింద రూ.3,26,140 వడ్డీతో సహా చెల్లించాలని ఉస్మానాబాద్ సివిల్ జడ్జి వెలువరించిన తీర్పు ఈ వ్యాజ్యానికి మూలం అయింది. దీంతో దావశాల అండ్ ఓర్స్ వర్సెస్ ఓరియంటల్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్ అండ్ అన్ఆర్ ఈ పరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుందని జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది.ఉద్యోగుల రాష్ట్ర బీమా చట్టం 1948లోని సెక్షన్ 51%E%ని కోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఈ సెక్షన్ పని ప్రయాణ ప్రమాదాలను స్పష్టంగా కవర్ చేస్తుందని.. దీనిలోని వివరణాత్మక సూత్రాన్ని %జుజ% చట్టానికి కూడా వర్తింపజేయవచ్చని పేర్కొంది. ఎందుకంటే ఈ రెండు చట్టాలు సామాజిక భద్రతా చట్టాలుగా ఒకే విధమైన స్వభావాన్ని కలిగి ఉంటాయని కోర్టు అభిప్రాయ పడింది. సెక్షన్ 51కి ఉన్న భూతకాలిక ప్రభావం వల్ల.. ఈ సూత్రం చట్టానికి కూడా వర్తిస్తుందని వివరించింది.ఈ తీర్పు ఉద్యోగుల భద్రతకు, సంక్షేమానికి ఒక పెద్ద ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఇకపై ఉద్యోగులు తమ పని ప్రదేశానికి చేరుకోవడానికి లేదా అక్కడి నుంచి తిరిగి రావడానికి చేసే ప్రయాణం కూడా వారి ఉద్యోగంలో అంతర్భాగంగా పరిగణించబడుతుంది. తద్వారా ఈ ప్రయాణంలో జరిగే ప్రమాదాలకు కూడా వారికి పరిహారం లభిస్తుంది. ఈ తీర్పు కార్మికులకు ఊరటనివ్వడమే కాకుండా కంపెనీలు తమ ఉద్యోగుల భద్రత పట్ల మరింత బాధ్యత వహించాల్సిన అవసరాన్ని కూడా నొక్కి చెబుతోంది.

## అయ్యో.. అని ఆస్పత్రిలో చేర్పిస్తే చంపేశాడని 13నెలలు జైల్లో వేశారు!

**భోపాల్-నవభూమి:** పుణ్యం చేయబోతే పాపం ఎదురైందన్నట్లు.. అతడు అయ్యో పాపం అని అనారోగ్యంతో ఉన్న ఓ మహిళను ఆస్పత్రిలో చేర్పిస్తే, ఆమెను అతడే చంపేశాడంటూ పోలీసులు అరెస్టు చేశారు. సాయం చేసిన పాపానికి ఆ నిరుపేద కూలీ 13నెలల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చింది. మధ్యప్రదేశ్‌లో ఈ ఘటన జరిగింది. భోపాల్‌లోని ఆదర్శనగర్ మురికివాడలో ఉండేరాజేశ్ దినసరి కూలీ. అద్దె ఇంట్లో ఉండేవాడు. గతేడాది జూన్ 16న తన ఇంటి పక్క ఇంట్లో మహిళ అనారోగ్యంతో బాధపడుతూ.. ఆస్పత్రికి తీసుకువెళ్లాలని రాజేశ్‌ను కోరింది. అతడు ఆమెను దగ్గర్లోని ఆస్పత్రిలో చేర్చాడు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం చనిపోయింది. పోలీసులు రాజేశ్‌ను విచారించారు. భయంభయంగా సమాధానం చెప్పడంతో అతడే ఆమెను చంపేసి ఉంటాడని అరెస్టు చేశారు. 9రోజుల పాటు పోలీస్ స్టేషన్‌లోనే ఉంచారు. తర్వాత కోర్టులో హాజరుపరిచారు. అప్పటివరకు రాజేశ్ కుటుంబసభ్యులకు కూడా సమాచారం ఇవ్వలేదు. లాయర్‌ను పెట్టుకోవడానికి రాజేశ్ దగ్గర డబ్బు లేకపోవడంతో కోర్టే అతని కోసం రీనా వర్మ అనే న్యాయవాదిని కేటాయించింది. సదరు మహిళ మరణానికి కారణం అనారోగ్యం అని మెడికల్ రిపోర్టుల్లో ఉండటం, గొంతు పిసకడం వల్లే చనిపోయిందని పోస్టుమార్టం రిపోర్టులో ఉండటాన్ని రీనా వర్మ గుర్తించారు. తర్వాత పోలీసుల నుంచి వివరాలు సేకరించగా, వారు ఆస్పత్రిలోని సీసీటీవీ ఫుటేజీలను చూడలేదని తేలింది. ఆ మహిళ ఆస్పత్రిలోనే చనిపోయినట్లు ఫుటేజీల్లో ఉండటంతో కోర్టు రాజేశ్‌ను నిర్దోషిగా ప్రకటించింది. అయితే, తనను అరెస్టు చేసినప్పుడు పోలీసులు తన అద్దె ఇంటికి తాళం వేశారని, ఇప్పుడు 13నెలల అద్దె ఎలా కట్టాలని రాజేశ్ వాపోతున్నాడు. జైలుకు వెళ్లొచ్చానని ఎవరూ తనకు పని కూడా ఇవ్వడం లేదని బాధపడుతున్నాడు.

## 'సర్కారు భరోసా'తో వెళ్తే.. వారిని 'దేవుడి భరోసా'కు వదిలేశారు..


### ప్రియాంక ఘాటు వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ-నవభూమి:**పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై ప్రతిపక్షాల ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానాలు ఇస్తోంది. ఈ సందర్భంగా అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. కాగా, ఈ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ వాద్రా లోక్‌సభలో ప్రసంగిస్తూ.. మోదీ సర్కారును తూర్పారబట్టారు. పహల్గామ్ ఉగ్రదాడికి కేవలం భద్రత వైఫల్యమే కారణమని, కేంద్ర హోం మంత్రి ఎందుకు రాజీనామా చేయలేదని ఆమె నిలదీశ్నా.జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్‌లో జరిగిన చర్చలో వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధీ వాద్రా ప్రభుత్వం మీద తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లో ఏప్రిల్ 22న చోటు చేసుకున్న ఉగ్రదాడిలో ఇంటెలిజెన్స్ వైఫల్యం, భద్రతా విభాగాల నిర్లక్ష్యం గురించి కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె నిలదీశారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ.. "రక్షణ మంత్రి గంటపాటు మాట్లాడారు.. అధికార పార్టీకి చెందిన ఇతర ఎంపీలు కూడా మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాదం, జాతీయ భద్రత, చరిత్ర అన్నింటి గురించి మాట్లాడారు. కానీ ఒక ముఖ్యమైన విషయం మర్చిపోయారు... ఏప్రిల్ 22న 26 మంది అమాయకులు తమ కుటుంబసభ్యుల ముందే హతమయ్యారు. అది ఎలా జరిగింది? ఎందుకు జరిగింది?' అంటూ ఆమె నిలదీశారు.పహల్గామ్‌లో చనిపోయిన శుభమ్ ద్వివేది అనే యువకుడి గురించి ప్రియాంక గాంధీ చెబుతూ.. "ఆరు నెలల కిందటే వివాహం చేసుకున్న అతడు ఏప్రిల్ 22న బైసరన్ లోయకు భార్యతో వెళ్లాడు.. ఆహ్లాదకరమైన వాతావరణం. పిల్లలు ట్రాంపోలిన్‌పై ఆడుతుండగా, ఎవరో జిప్ లైన్ చేస్తూ, ఇంకొందరు టీ తాగుతూ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నారు.. ఆ సమయంలో నలుగురు ఉగ్రవాదులు అడవి లోంచి వచ్చి, శుభాన్ని అతడి భార్య ఎదుటే హతమర్చారు. తరువాత ఒక గంట పాటు మిగిలిన 25 మందిని గుర్తించి చంపారు" అని అన్నారు.

శుభం భార్య ఐశాన్య వేదనను ప్రస్తావిస్తూ.. "నా ప్రపంచమే కళ్లముందే ముగిసిపోయింది.. ఒక్క జవాన్ కూడా లేదు. ప్రభుత్వం మమ్మల్ని అక్కడ వదిలేసింది" అని ఆమె అన్నారు. "ప్రతి రోజు 1,000%-%1,500 మంది పర్యాటకులు బైసరన్ లోయకు వెళ్తారు. అయినా ఎందుకు ఒక్క సైనికుడిని కూడా అక్కడ భద్రత కోసం నియమించలేదు? కనీసం ప్రథమ చికిత్స సౌకర్యం కూడా లేదు. ప్రజలు 'సర్కార్ భరోసా'తో వెళ్లారు. కానీ ప్రభుత్వం వాళ్లను 'భగవాన్ భరోసా' వదిలేసింది," అంటూ కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ తీవ్రస్థాయి విమర్శించారు."పహల్గామ్ ఉగ్రదాడికి రెండు వారాల ముందు కశ్మీర్ వెళ్లిన కేంద్ర హోం మంత్రి 'ఉగ్రవాదం ముగిసింది' అని చెప్పారు.. దాడి తర్వాత మూడు నెలలకి 'భద్రతా వైఫల్యానికే నేనే బాధ్యతవహిస్తున్నా' అని లెఫ్టినెంట్ గవర్నర్ చెబుతున్నారు... అంతేనా? ఎవ్వర్నీ ప్రశ్నించరా?' అని వయనాడ్ ఎంపీ మండిపడ్డారు.పహల్గామ్ దాడికి బాధ్యత వహించిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (%=ఖీ%)ను 2019లో ఉగ్రసంస్థగా కేంద్రం గుర్తించిందని ప్రియాంక అన్నారు. "అంటే ప్రభుత్వానికి ఇది తెలుసు. అయినా ఈ దాడి ప్రణాళిక గురించి ఒక్క ఏజెన్సీకి కూడా ముందే సమాచారం అందలేదా? ఇది స్పష్టమైన భద్రతా వైఫల్యం" అని ఆరోపించారు.అంతేకాదు, 2008 ముంబయి దాడులు గురించి అధికార పార్టీ విమర్శలు చేస్తోంది... కానీ అప్పుడు ఒకర్ని మినహా అదే రోజు అందరి ఉగ్రవాదులను మట్టుబెట్టారు. పట్టబడిన అతడ్ని (కసబ్)ను కూడా 2012లో ఉరితీశారు.. అప్పుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర హోంమంత్రి ఇద్దరూ దాడికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేశారు. ఢిల్లీ హింస చూసింది.. మణిపూర్ మండిపోయింది. ఇప్పుడు పహల్గామ్ దాడి జరిగింది. ఇవన్నీ హోం మంత్రి అమిత్ షా హయాంలో జరిగాయి. అయినా మీరు స్వీయ ప్రశంసలతో తలదించుకుంటున్నారు. దేశంపై ఏ దాడి జరిగినా ఈ సభలోని ప్రతి సభ్యుడు మీ వెంటక ఉంటారు. కానీ నాయకత్వం అనేది ప్రశంసలు కాదు, బాధ్యత తీసుకోవడమే" అంటూ ప్రియాంక చురకలంటించారు.

## దుబాయిలో ఇరుకు గదుల్లో పలువురు తెలుగు ప్రవాసులు



**న్యూఢిల్లీ-నవభూమి:**బతుకుదెరువు కోసం దుబాయికి వచ్చే వారు ఎదుర్కొనే సమస్యల్లో ఇల్లు కీలకం. ఇళ్ల యజమానులు తమ ఇళ్లను అనేక భాగాలుగా విభజించి అద్దెకు ఇస్తుంటారు. అవెంత చిన్నగా ఉంటాయంటే, ఒక గది అంటే ఒక మంచం పట్టేంత స్థలం మాత్రమే. ఆ మంచం చుట్టూ ప్లైవుడ్ లేదా పరదాలు కట్టుకొని కాపురాలు చేసే దుస్థితి. ఇప్పుడు పలువురికి ఈ అవకాశం కూడా లేకుండా పోతోంది. ఈ తరహా నివాసాలపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. తనిఖీలు చేస్తూ యజమానులకు జరిమానాలు విధిస్తున్నారు. దీంతో ఇంతకాలం చవకగా లభించిన ఆశ్రయం ఇకపై దూరం కానుంది.సంపన్నుల నిలయమైన దుబాయిలో సగటు కార్మికుడికి పడుకునే చోటు లభించాలన్నా సవాలక్ష సమస్యలు. అనేక తెలుగు ప్రవాస కుటుంబాలు తమవారిని కలుసుకోవాలంటే ఏ రెస్టారెంట్‌లోనో, పార్కులోనో మాత్రమే కలుసుకుంటూ ఉంటాయి. ఇళ్లకు అతిథులను ఆహ్వానించడానికి వెనుకాడతారు. ఎందుకంటే కుర్చీ వేసుకోవడానికి కూడా స్థలం ఉండదు. దుబాయిలో అద్దెకు ఇచ్చే ఇళ్లు సైజులో పెద్దవేగానీ.. వాటిని నియమాలకు విరుద్ధంగా విభజించి మంచాలు లేదా గదుల వారీగా అద్దెకిస్తున్నారు. ఇది యజమానులకు ఆర్థిక లబ్ధి చేకూరుస్తోంది. ప్రవాసులకు చవకగా ఆశ్రయం లభిస్తోంది. దుబాయి నిబంధనల ప్రకారం ఒక గదిలో ఒక మనిషికి కనీసం 3.7 చదరపు మీటర్ల వైశాల్యం ఉన్న స్థలం ఉండాలి. కానీ ఆ సైజు లేదా దానికన్నా తక్కువ స్థలంలో ఒక జంట ఉంటోంది. ఒక గదిలో ఒక జంటకు బదులుగా నాలుగు జంటలు పరదాలు కట్టుకొని బంకు బెడ్డులలో కాపురం చేస్తుండగా, బ్యాచిలర్లయితే 10 మంది వరకు నివసిస్తున్నారు. తెలుగు ప్రవాసులు ఎక్కువగా ఉన్న దేరా, రిగ్గా, కరమా, సత్వా, ముర్రఖ్ఖబాద్, బర్ దుబాయిలలో 'షేర్ అకాడమేషన్' పేరిట ఈ సంస్కృతి ఎక్కువగా ఉంది. ఒక గది అద్దె 4 వేల దిర్హాంలు ఉంటే, నాలుగు జంటలు వెయ్యి దిర్హాంల చొప్పున చెల్లిస్తూ ఆ ఒక్క గదిలో ఉంటున్నాయి.

# రష్యా, జపాన్ భూకంపంతో భారత్‌కు సునామీ ముప్పు..



**:న్యూఢిల్లీ-నవభూమి:** రష్యాలోని సుదూర తూర్పు ప్రాంతమైన కామ్చాట్కా తీరంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన విషయం అందరికీ తెలిసిందే. దీని ఫలితంగానే పసిఫిక్ మహాసముద్రం వెంబడి పలు దేశాలను సునామీ తాకింది. దీంతో అందరూ భారత దేశానికి, హిందూ మహాసముద్ర ప్రాంతానికి కూడా సునామీ తాకే అవకాశం ఉందని భావించారు. ఈక్రమంలోనే భారత జాతీయ సముద్ర సమాచార సేవల కేంద్రం (ఇన్‌కాయిస్ - ఇండియన్ నేషనల్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) పలు ఆసక్తికర విషయాలను తెలిపింది. ముఖ్యంగా ఇండియా, మహాసముద్ర ప్రాంతానికి ఎలాంటి సునామీ ముప్పు లేదని స్పష్టం చేసింది.ఇన్‌కాయిస్ ఈమేరకే ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టింది. అందులో కామ్చాట్కా తూర్పు తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం వచ్చిందని వివరించింది. అనంతరం సునామీ తాకిందని చెప్పింది. అయితే దీని కారణంగా భారత్?కు ఎలాంటి సునామీ ముప్పు లేదని పేర్కొంది. అలాగే హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని రాసుకొచ్చింది. ఐఎన్‌సీవోఐఎస్ (%×చీజూ×ూ%) అధికారులు సైతం మాట్లాడుతూ.. భారత్‌కు సునామీ ముప్పు లేదని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ భూకంపం హిందూ మహాసముద్రానికి దూరంగా ఉండటం వల్ల సునామీ తరంగాలు భారత తీరాన్ని చేరే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఐఎన్‌సీవోఐఎస్ నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని.. అవసరమైతే తక్షణ సమాచారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.భూకంపం సంభవించిన వెంటనే జపాన్, అమెరికా, పలు పసిఫిక్ దీవులు, చిలీ, సోలోమన్ దీవులు, రష్యా, ఈక్వెడార్ వంటి దేశాలకు సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. జపాన్‌లోని హొక్కైడో దీవిలోని నెమురోలో సుమారు 3 మీటర్ల ఎత్తున సునామీ తరంగాలు తీరాన్ని తాకాయి. రష్యాలోని కురిల్ దీవుల తీర ప్రాంతాలు.. ముఖ్యంగా సెవెరో-కురిల్స్క్ కూడా సునామీ ప్రభావానికి గురై.. అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం అంచనా ప్రకారం.. కోస్టారికా, ఫ్రెంచ్ పాలినేషియా, గువాయ్, హవాయి, జపాన్, జార్విస్ ఐలాండ్, జాన్‌సటన్ అటోల్, కిరిబాటి, మిడ్ వే ఐలాండ్, పాల్మిరా ఐలాండ్, పెరూ, సమోవా, చిలీ, జపాన్, సోలోమన్ దీవులకు 1 నుంచి 3 మీటర్ల ఎత్తు వరకు అలలు ఎగిసిపడే అవకాశం ఉంది. రష్యా, ఈక్వెడార్‌లలో ఈ కెరటాలు 3 మీటర్లకు మించి ఉండవచ్చని హెచ్చరించింది.

అంతేకాకుండా అంటార్కిటికా, ఆస్ట్రేలియా, చుక్, కొలంబియా, కుక్ దీవులు, ఎల్ సాల్వడార్, ఫిజీ, గ్వాటెమాలా, ఇండోనేషియా, మెక్సికో, న్యూజిలాండ్, నికరాగ్వా, పనామా, పపువా న్యూగినీ, ఫిలిప్పీన్స్, తైవాన్ తదితర దేశాల్లో 0.3 నుంచి 1 మీటరు ఎత్తు వరకు అలలు వచ్చే అవకాశం ఉందని చెప్పింది. ఇక 0.3 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో అలలు వచ్చే మప్పు ఉన్న జాబితాలో బ్రూనై, చైనా, ఉత్తర కొరియా, దక్షిణ కొరియా, మలేసియా, వియత్నాం దేశాలు ఉన్నాయి.



## భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్.. నా అంతరాత్మ ఒప్పుకోదు: ఒవైసీ



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆసియాకప్-2025లో భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌ని మజ్లిస్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యతిరేకించారు. షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ సెప్టెంబరు 14న జరగాల్సి ఉండగా.. ప్రతిపక్షాలు కూడా దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. 'ఆపరేషన్ సిందూర్'పై ప్రత్యేక చర్చ సందర్భంగా లోక్‌సభలో మాట్లాడిన ఒవైసీ.. భారత్-పాక్ మ్యాచ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "రక్తం-నీళ్లు కలిసి ప్రవహించలేవు అని మనం ప్రకటించాం. అలాంటప్పుడు పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడుతారా? పాక్ విమానాలు మన గగనతలంలోకి రావు. వారి పడవలు మన ప్రాదేశిక జలాల్లోకి రావు. పాక్‌తో వాణిజ్య సంబంధాలను పూర్తిగా నిలిపివేశాం. అలాంటి దేశంతో క్రికెట్ మ్యాచ్ ఎలా ఆడతాం?" అని ఆయన నిలదీశారు. ఒకవేళ ఈ మ్యాచ్ జరిగినా.. దాన్ని వీక్షించడానికి తన అంతరాత్మ అంగీకరించదన్నారు.

'ఆపరేషన్ సిందూర్'పై పార్లమెంటులో చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీలో వివాదాలు రాజుకున్నాయి. ఈ చర్చలో కీలక నేతలు శశిథరూర్, మనీశ్ తివారీలు పాల్గొనకుండా పార్టీ పక్కన పెట్టింది. ఈ వ్యవహారంపై శశిథరూర్ మౌనంగా ఉండగా.. మనీశ్ మాత్రం సోషల్ మీడియాలో నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. "నేను భారత్‌వైపే మాట్లాడతా." అని పేర్కొన్నారు. పాత హిందీ సినిమా 'పూరబ్ ఔర్ పశ్చిమ్'లోని ఓ పాటలో చరణాన్ని ఆయన పోస్టు చేశారు. ఒక భారతీయుడిగా తాను భారత వైభవాన్నే కోరుకుంటానని దానర్థం. 'ఆపరేషన్ సిందూర్'పై ప్రపంచ దేశాలకు వివరించేందుకు కేంద్రం పంపిన ప్రతినిధుల బృందంలో శశిథరూర్, మనీశ్ తివారీలు ఉన్నారు. ఈ పోస్టుపై మీడియా ప్రశ్నించగా.. "నా మౌనాన్ని మీరు అర్థం చేసుకోకపోతే.. నా మాటలను మీరు ఎప్పటికీ అర్థం చేసుకోలేరు."

## సరొగసీ - మార్కెట్‌లో మాతృత్వం

మాతృత్వం ఒక మహిళ జీవనంలో అత్యంత విలసిల్లే అనుభవం. కానీ ఈ పవిత్ర భావనను కూడా లాభసాటి వ్యాపారంగా మార్చేందుకు కర్కశంగా వ్యవహరిస్తున్న వాస్తవాలు మన సమాజంలో ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఆలస్య పెండ్లిళ్లు, కాలుష్యం, జీవనశైలిలో మార్పులు, ఆరోగ్య సమస్యలు ఇవన్నీ సహజమైన గర్భధారణను దెబ్బతీసే అంశాలుగా మారాయి. ఫలితంగా ఐవీఎఫ్, ఐయూఐ వంటి సహాయక పద్ధతుల ద్వారా సంతాన భాగ్యాన్ని ఆశించేవారు పెరిగిపోతున్నారు. దీనికి అనుబంధంగా ఇప్పుడు సరొగసీ అనే పద్ధతికి డిమాండ్ పెరిగింది. కానీ ఈ ప్రయోగాల వెనుక ఉన్న మానవతా సమస్యలపై చర్చ చాలా అవసరం. ఒక్కో వీధికీ ఒక ఫెర్టిలిటీ సెంటర్ అనే స్థాయిలో వ్యాపారంగా విస్తరిస్తున్న ఈ రంగం, మాతృత్వంలో ఉన్న మధురిమను సొమ్ముగా మార్చేందుకు సిద్ధమవుతోంది. మార్కెట్ విలువ ఇప్పటికే రూ.6,000 కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల మధ్య ఉన్నట్లు అంచనా. అయితే ఈ లాభాల వెనుక ఉన్న ధనదాహం, నియంత్రణల లేమి వల్ల ఇప్పుడు నకిలీ సరొగసీ ఉదంతాలు బయటపడుతున్నాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన 'సృష్టి' కేసు దీనికి నిదర్శనం. సరొగసీ పేరుతో కేటాయించిన బిడ్డ, తల్లిదండ్రులది కాదని డీఎన్ఏ పరీక్షల్లో తేలడం గంభీరమైన మానవతా వైఫల్యం. 2021లో తీసుకొచ్చిన సరొగసీ చట్టం ప్రకారం విదేశీయులకు ఈ సేవలు అందించకూడదు. ఇది కేవలం భారతీయుల మధ్యనే ఉండాలని, దానికీ మానవతా దృక్పథంతో మాత్రమే అనుమతి ఉండాలని స్పష్టం చేశారు. కానీ ఈ చట్టం అమలులో పట్టభద్రత లేదన్నదే బాధాకర వాస్తవం. దాతల నుంచి వీర్యకణాలు, అండాలను తీసుకునే ప్రక్రియ కూడా పూర్తిగా అజ్ఞాతంలో సాగుతోంది. పేదల నుంచి గుప్తంగా సేకరించి, %IVF% ద్వారా పిండాన్ని ఉత్పత్తి చేయడంలో పారదర్శకత లేదు. పీజీటీ వంటి జన్యుపరిశీలన పరీక్షలు సక్రమంగా జరుగుతున్నాయా? ఫలితాలు నమ్మదగినవేనా? అనే ప్రశ్నలు ఇంకా అపరిష్కృతంగా ఉన్నాయి. ఇక అద్దె గర్భాన్ని రియల్ ఎస్టేట్ తరహాలో అద్దెకిచ్చే స్థాయికి వచ్చేసిన పరిస్థితి మాతృత్వాన్ని అనుభూతిగా కాక, వస్తువుగా భావిస్తున్న సంస్కృతిని నింగినెక్కిస్తోంది. ఈ సేవలు అనేక మంది విదేశీయులకు అందించడాన్ని నిషేధించినా, కొత్త మార్గాల్లో వ్యాపారం కొనసాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తల్లిదండ్రుల ఆకాంక్షల్ని దుర్వినియోగం చేస్తూ, నిబంధనల్ని మానేసి జరిగే ఈ అక్రమాలు బాధితుల జీవితాలపై నిలకడలేని దెబ్బగా మారుతున్నాయి. ప్రపంచ జనాభాలో ముందున్న భారత్‌లో పిల్లలు కనడం కష్టంగా మారిందని భావించి కృత్రిమ పద్ధతులు ఆశ్రయించడం సమాజంలో ఉన్న అసమతుల్యతను స్పష్టం చేస్తోంది. అనాథలున్న దేశంలో దత్తత అనే ప్రత్యామ్నాయ మార్గాన్ని ప్రోత్సహించకుండా, ఖరీదు చెల్లించి బిడ్డను సొంతం చేసుకునే యత్నాలే ప్రధానంగా మారాయి. ఇది మనం ఒక సమాజంగా ఉన్న మానవతా విలువలను పునఃపరిశీలించాల్సిన సమయం అని చెప్పకతప్పదు. ఈ రంగంలో జరుగుతున్న దుర్వినియోగాలను అరికట్టాలంటే నియంత్రణల్ని కఠినతరం చేయాల్సిన అవసరం ఉంది. కేవలం చట్టాలు తేవడమే కాదు, వాటిని అమలు చేయడంలోనూ పారదర్శకత, నిఖార్సైన నియమాల అనుసరణ ఉండాలి. ప్రతి ఫెర్టిలిటీ సెంటర్ నిర్దిష్ట ప్రమాణాలకు లోబడి పని చేయాలి. దాతల సమాచారం, పిండ మార్పిడి ప్రక్రియలు, జన్యు పరీక్షలు ఇవన్నీ ప్రజల నమ్మకానికి న్యాయం చేయాలంటే నిబంధనలు కఠినంగా అమలవ్వాలి. మాతృత్వం లాభాల ప్రమేయంగా మారినప్పుడు, అది మానవ సంబంధాల్ని, విశ్వాసాల్ని చెదిగేలా చేస్తుంది. అందుకే, ఈ రంగం నైతికత, శాస్త్రీయత, మానవతా విలువల పటిష్ట మిశ్రమంగా ఉండాలి. అలా కాకుండా కొనసాగితే, మనం మనమే మానవత్వాన్ని తాకట్టు పెట్టినవారమవుతాం. పుట్టకపోవడం ఒక బాధ. పుట్టించలేకపోవడం ఒక దుఃఖం. ఈ మధ్యకాలంలో ఎన్నో జంటలు సహజ రీతిలో సంతానం పొందలేకపోతున్నారు. జీవనశైలిలో మార్పులు, మానసిక ఒత్తిళ్లు, దంపతుల వయసు పెరుగుదల, జీవన పద్ధతులలో అసమతుల్యత ఇవన్నీ ఫెర్టిలిటీ సమస్యలకు మూలాలుగా నిలుస్తున్నాయి. ఈ ఖాళీని భర్తీ చేయడానికి వైద్య శాస్త్రం 'సరొగసీ' అనే మరో మార్గాన్ని అందించింది. కానీ ఈ మార్గం కూడా ఇప్పటికీ నిగూఢతలో, వ్యాపారంలో, ఆరోగ్య నిబంధనల లోపంలో చిక్కుకుపోయిన ప్రక్రియగా ఉంది. ఫెర్టిలిటీ కేంద్రాలు విస్తరిస్తున్నాయి. ఇలా పదోన్నత వైద్యసాంకేతికత ఆధారంగా జననం కోసం ప్రక్రియల పరంపరలు తయారవుతున్నాయి. కానీ ఈ కేంద్రాలు ఆశ చూపుతున్నప్పటికీ, వ్యాపార లక్ష్యాలపై దృష్టి పెడుతున్నాయి. ఒక్కో సరొగసీ ప్రక్రియకు లక్షల రూపాయలు ఖర్చవుతున్నాయి. పేద గర్భధారణ తల్లుల శ్రమను ధనంగా మార్చుకునే వాణిజ్య బంధాలు పెరుగుతున్నాయి. సరొగసీ ప్రక్రియలో రెండు ప్రధాన పాత్రలు ఉంటాయి కలలు కన్న జంట గర్భాన్ని ధరిస్తున్న మహిళ. వీరి మధ్య లీగల్ ఒప్పందం జరుగుతుంది. కానీ ఈ ఒప్పందంలో తల్లిగా గర్భం ధరించే మహిళకు కలిగే మానసిక బాధ, శారీరక నష్టాల పట్ల ఏమాత్రం హామీ లేదు. ప్రైవేటు క్లినిక్స్ ఈ ఒప్పందాలను వ్యాపార ఒప్పందాల్లా ట్రీట్ చేయడం వల్ల మహిళల హక్కులు విస్మరించబడు తున్నాయి. పేదతనంలో మునిగిన మహిళలు, ముఖ్యంగా గ్రామీణ యువతులు, "తక్కువ టైమ్‌లో ఎక్కువ డబ్బు" అనే ఆశతో సరొగసీకి ముందుకు వస్తున్నారు. ఒక గర్భధారణకు రూ. 2 లక్షల నుండి రూ. 6 లక్షల వరకు లభించే ఆశతో వాళ్ళు తమ శరీరాన్ని అద్దెకు ఇస్తున్నారు. ఇది శారీరక మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నా, వారి పట్ల ఎటువంటి భద్రతా చర్యలు ఉండటం లేదు. భారతదేశంలో సరొగసీ చట్టం 2021లో ప్రవేశపెట్టిన వాణిజ్య సరొగసీని నిషేధించింది. కానీ ఈ చట్టాన్ని అమలు చేయడంలో ఎన్నో లోపాలున్నాయి. ఫెర్టిలిటీ క్లినిక్స్ అధిక మొత్తాల్ని వసూలు చేస్తున్నా, ఎక్కడా మానిటరింగ్ లేదు. వాణిజ్య సరొగసీకి ప్రత్యామ్నాయంగా వాస్తవికతల్ని గుర్తించే నియమాలు ముసుగులో వ్యాపారమే జరుగుతోంది. పలు కేంద్రాలు "అన్నదాత" మహిళల పేరుతో దుర్వినియోగం చేస్తున్నాయి. ప్రేమ, ఆశ, కోరిక, భవిష్యత్తు... ఇవన్నీ కలిసి ఒక శిశువు పుట్టే క్షణాన్ని అమూల్యంగా మారుస్తాయి. కానీ ఆ జీవితం దారితీసిన మార్గం నైతికతలపై నిలబడాలి. సరొగసీ ఒక సాంకేతిక ఆవిష్కరణ, కాని దానిని ధనం సంపాదన మార్గంగా మలచడం దారుణం. శిశువు పుట్టకముందే దాని వెనుక ఉన్న బిజినెస్‌ను సమాజం ప్రశ్నించాలి. సరొగసీ ప్రక్రియలో పాల్గొనే మహిళలకు, Intended Parentsకు సరైన మానసిక మద్దతు, సలహాలు అందించడం చాలా అవసరం. కానీ ప్రైవేట్ ఫెర్టిలిటీ కేంద్రాలు దీన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయి. అనేక సందర్భాల్లో మహిళలు గర్భధారణ తరువాత ఒంటరిగా పడిపోతున్నారు. నిష్కర్ష -నియంత్రణలు లేని సాంకేతికత, విలువల పతనానికి సంకేతం. జీవితాన్ని సృష్టించగల సాంకేతిక పరిజ్ఞానం మనకు ఉన్నా, దాన్ని నియంత్రించగల నైతికత అవసరం. సరొగసీ అనేది ఒక ఆవశ్యక పరిష్కారం అయినప్పటికీ, అది వ్యాపార ధోరణిలో కొనసాగితే సమాజంలో అసమానతలు, దుర్వినియోగాలు పెరుగుతాయి.

# ప్రాంతీయత పేరుతో విభజన



### శిల్పాలలో శక్తి కాదు - చైతన్యంలో చిహ్నాలు కావాలి

తెలంగాణ ఉద్యమం సుదీర్ఘ రాజకీయ, సామాజిక చరిత్రను కలిగినదే అయినా, ఆ ఉద్యమం తర్వాతి దశల్లో స్పష్టంగా కనిపిస్తున్న ఒక విచిత్రమైన అభివృద్ధి "ప్రాంతీయ అస్తిత్వం" అనే భావన చుట్టూ తిరిగే ఒక సాంస్కృతిక జాగరణగా కనిపిస్తోంది. ఈ జాగరణలో విగ్రహాల స్థానభ్రంశం, విగ్రహాలకు గౌరవనివేదికలు, స్థానికుల ఘనత ప్రతిష్ఠాపన వంటి అంశాలు ప్రాధాన్యత పొందుతున్నాయి. ఈ పరిణామాలు, సామాజిక న్యాయవాదితకు దూరంగా, చర్చనీయమసమై ఉండే అనేక భ్రమల చుట్టూ తిరుగుతున్నాయని గమనించాలి. ఒక విగ్రహం, ఒక స్మారక చిహ్నం, ఒక వ్యక్తికి మాత్రమే ప్రతీక కాదని, అది ఒక భావనకు, ఒక చరిత్రకూ సూచికగా నిలుస్తుందని గుర్తించాలి. కానీ తాజాగా జరుగుతున్న ప్రాసంగిక ఘటనలు, ఈ విగ్రహాలు ప్రాంతీయతా భావోద్వేగానికి బలైపోతున్న వైనాన్ని ప్రతిబింబిస్తున్నాయి. "ఆంధ్రోళ్ళ విగ్రహాలే ఎందుకు టాంక్‌బండ్ మీద ఉండాలి?" అనే ప్రశ్న, "అవేనా అసలు సమస్యలు?" అనే మరో ప్రశ్నను ఎదురుగా నిలబెడుతుంది. విగ్రహాన్ని స్థానికేతరంగా పేర్కొనడంలో ఉన్న అసహనం, అసలైన సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల్ని మరుగునపెట్టి, పరిమిత జాతీయతా భావాలకు దారితీసే ప్రమాదాన్ని మోస్తుంది. ప్రాంతీయ అస్తిత్వ భావనను న్యాయంగా విపులంగా అర్థం చేసుకోగలిగితే, అది ఒక ప్రాంతంలోని ప్రజల హక్కులను, వారి సంక్షేమాన్ని, వారి సంస్కృతిని, వారి భాషను, వారి అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని వ్యవస్థాపిత పోరాటానికి దారితీయాలి. కానీ, అది సంకుచిత భావజాలంగా మారి, ఇతరులను విమర్శించే, గడ్డు భావాలతో నిండిన, తగాదా స్పృహను రేకెత్తించే అంశాలుగా మారితే, అది ప్రాంతీయత కాదుబీ అది విపరీతమైన ప్రాంతీయతా శౌర్యం అనే మూర?త్వమే. విగ్రహాన్ని మాత్రమే గుర్తింపు గుర్తుగా భావించడం, ప్రాంతీయతను ఘనంగా చూపించాలనే కోరికలో ఉన్నత స్థానాలకు ఎదిగిన వారి విగ్రహాల్ని మాత్రమే ఎంపిక చేయడం, సామాజిక పునరుత్పత్తిలో ఉండే అసమానతలను పెంపొందించడమే కాక, సమానత్వ సాధనకు పూర్తి వ్యతిరేకంగా నిలుస్తుంది. 'వైతాళికుడు' అనే పదాన్ని వినగానే, కేవలం రాజకీయంగా పేరు పొందినవారిని మాత్రమే దృష్టిలో పెట్టుకుని, వారి విగ్రహాలను చేర్చాలన్న ఆలోచనే సమానతా భావానికి విరోధమైంది. ఈ విగ్రహాల సాధికారతను నిర్ధారించే అంశం ఎవరు ప్రతిష్ఠించారనే కాక, ఎందుకు ప్రతిష్ఠించారన్న దానిలోనే ఉంది. తెలంగాణ ప్రాంతం, ఆత్మగౌరవం కోసం శతాబ్దకాలంగా సాగించిన ఉద్యమాన్ని అనుసరించి, అక్కడి స్థానిక చరిత్రను గౌరవించాలన్న కోరిక సమంజసం. కానీ అది మిగతా ప్రాంతాల చరిత్రలను పక్కన పెట్టడం, ఇతరులను వెలివేయడం వంటివాటికి చెల్లుబాటు కాదు. ఒక చారిత్రిక వ్యక్తి పనిచేసిన స్థలాన్ని అతని జన్మస్థలంగా భావించి అక్కడికే పరిమితం చేయడమో, ఆ ప్రాంతంలో పుట్టలేదన్న కారణంగా అతనికి అక్కడ చోటు లేదన్న అభిప్రాయంతో విగ్రహాలను తరలించాలన్న వాదన, ప్రస్తుత సమాజంలో వాస్తవాలకు పూర్తిగా విరుద్ధంగా ఉంటుంది. తెలంగాణ ఉద్యమం మొదట్లో ప్రజాస్వామిక తెలంగాణ, సామాజిక తెలంగాణ అనే నినాదాలను ప్రతిపాదించింది. ఆ ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కవులు, సంఘ సంస్కర్తలు %-% కొంతమంది శక్తివంతమైన పదవులలోకి చేరగా, కొంతమంది ఉద్యమపరులుగా కొనసాగారు. కానీ ఉద్యమ విజయానంతరం, ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్న దృశ్యం తెలంగాణలో విగ్రహాల స్థానాన్ని తమ రాజకీయ సౌలభ్యాలకు అనుగుణంగా నిర్వచించాలనే ప్రయత్నమే. ఈ కోణంలో చూస్తే, ప్రస్తుత విగ్రహ మార్పిడి ఉద్యమం ప్రాంతీయ గర్వం పేరుతో, రాజకీయ ఆస్తిగ్రహణానికి మార్గమవుతుంది. వాస్తవానికి, బహుళతా భావనతో కూడిన సమాజంలో విగ్రహాలు అనేవి సమ్మేళిత, చారిత్రిక, సమతా పరమైన చర్చలకు ప్రేరణ కలిగించాలి. అది విభజనకు కాదు. విగ్రహాల ఏర్పాటు ఒక కళాఖండంగా ఉండాలి, కానీ చిచ్చుపెట్టే రాజకీయ ప్రకటనగా కాదు. కేవలం విగ్రహాలకు ప్రాధాన్యం ఇస్తూ, సామాజిక సమస్యలను మరచిపోతే, అది ప్రజాస్వామ్య పతనానికి ముందడుగే. భారతదేశంలో ఇప్పటివరకు జరిగిన విగ్రహ విధ్వంస ఘటనలన్నీ అంబేద్కర్, పెరియార్, లెనిన్, గాంధీ వంటి వ్యక్తుల విగ్రహాలపై దాడులు ఈ విగ్రహాలను నమ్మే ప్రజల క్షోభను, వారి ఆత్మగౌరవాన్ని గాయపరచిన ఉదంతాలుగా మిగిలాయి. ఈ ఘటనలన్నీ విగ్రహాలుగా స్థిరమైన గుర్తింపును కోరుకునే ప్రయత్నం రాజకీయంగా ఎంత ప్రమాదకరమో చాటిచెప్పాయి. విగ్రహాలు స్మృతులై ఉండాలి, కానీ సామాజిక చైతన్యాన్ని సంకుచితం చేసే తోటికాలు కాకూడదు. వాస్తవికంగా చూస్తే, విగ్రహాల పట్ల ప్రజల్లో ఉన్న గౌరవం ఎక్కువ కాలం నిలబడదు. అవి తరచుగా అపహాస్యానికి గురవుతుంటాయి. నగరాల వీధుల్లో గల గాంధీ విగ్రహం మీద పక్షులు మలమూత్రం వేస్తే, అది గాంధీని అవమానించడమే కాదు ప్రజల చైతన్యశూన్యతను కూడా చూపుతుంది. అలాంటప్పుడు, ఈ విగ్రహాల్ని ఆరాధించాల్సిన అవసరం ఏముంది? అవి మ్యూజియాల్లో ఉంచబడితే చాలు కదా? ప్రజలు చరిత్రను అధ్యయనం చేయాలనుకుంటే, అక్కడకి వెళ్లి తెలుసుకోవచ్చు. కానీ బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాల్ని రాజకీయంగా మలచడం, తిరిగి ఆ విగ్రహాల చుట్టూ గందరగోళానికి దారితీయడమే. ప్రాంతీయ అస్తిత్వం అనే భావన వాస్తవికతగా నిలదొక్కుకోవాలంటే అది శిల్పాల రూపంలో కాదు, సమానత్వా స్థితిని సాధించే విధానాలలో ప్రతిఫలించాలి. ప్రాంతీయ సమానత్వం అనేది కేవలం ఒక జెండాగా కాకుండా, ప్రజల జీవనవిధానాలను మెరుగుపరిచే మార్గదర్శకంగా ఉండాలి. విద్య, ఉద్యోగాలు, ఆరోగ్యం, గృహహక్కులు వంటి మూల విషయాల్లో సమాన అవకాశాలు లభించేటట్లు పాలన సాగాలి. అలా జరగకపోతే, విగ్రహాలు ఏ ప్రాంతానికి చెందినవైనా, అవి మట్టి విగ్రహాలే! ఈ సందర్భంలో ప్రముఖ ఉర్దూ కవి ఫైజ్ అహ్మద్ ఫైజ్ చెప్పిన "ఔర్ భీ దుఖ్ హై జమానే మె మొహొబ్బత్ కే సివా" అనే పంక్తిని గుర్తు చేసుకోవాలి. ప్రేమ కన్నా పెద్ద బాధలు ప్రపంచంలో ఉన్నాయని ఆయన అంటారు. అదే విధంగా, ఈ విగ్రహాల మీద ఉండే ప్రేమ కన్నా, ప్రజల సమస్యల పట్ల గల నిర్లక్ష్యం అసలు బాధగా మారుతోంది. ప్రజాస్వామ్యంలో విగ్రహాలు శాశ్వత గుర్తింపుకు మారాలి. కానీ ఇవి ప్రజల మధ్య చిచ్చుని రేపే సాధనాలుగా మారితే, అవి శిల్పకళను కాదు శూన్యతను ప్రతిబింబిస్తాయి. ఈ నేపథ్యంలో, టాంక్‌బండ్ మీద ఉన్న విగ్రహాల మార్పిడి చర్చ, సామాజిక స్పృహను పెంచే అవకాశాన్ని కలిగించాలి. అది ప్రాంతీయ ద్వేషానికి కాదు, చరిత్ర పాఠాలను నేర్పే మాధ్యమంగా మారాలి. అప్పుడే మనం విగ్రహాలను సృష్టించిన వారిని గౌరవించగలుగుతాంబీ విగ్రహాలుగా మారిన వారి ఆశయాలను నెరవేర్చగలుగుతాం. అప్పుడే ఒక నిజమైన ప్రాంతీయ అస్తిత్వం కలుగుతుంది విగ్రహాలలో కాదు, ప్రజల్లో!


-సహాయ మీడియా సర్వీస్

# అమెరికా రియల్ షాక్



### స్వప్నాలు తునాతునకలు - అమెరికాలో ఎన్నారైలు ఇల్లు కోల్పోతున్నారా?


కొన్ని సంవత్సరాల కిందట అమెరికాలో వర్క్ ఫ్రం హెూం సంస్కృతి ఊపందుకున్న సమయంలో, భారతీయ ఎన్నారైలు ఇళ్ల కొనుగోలు విషయంలో భవిష్యత్ ఆశలతో, పెట్టుబడుల దృక్పథంతో, కొంతవరకు సామాజిక ఒత్తిడిలోనూ నిర్ణయాలు తీసుకున్నారు. కోవిడ్ కాలంలో వృద్ధి చెందుతున్న వర్చువల్ వర్క్ దృష్ట్యా తక్కువ వడ్డీరేట్లతో అందుబాటులోకి వచ్చిన గృహ రుణాల అవకాశాన్ని వినియోగించుకుంటూ, పెద్ద సంఖ్యలో భారతీయ యువత అమెరికాలో స్థిరాస్తుల కొనుగోలుకు నడుం బిగించారు. అయితే ఇప్పుడు అదే ఆస్తులు, ఆ ఆశలు ఎంతో మందికి భారం అయ్యాయి. ఎందుకంటే ఇప్పటి అమెరికా ఆర్థిక వాతావరణం, రియల్ ఎస్టేట్ మార్కెట్ అనిశ్చితిలో పడిపోయాయి. ఇక, ఎంతగానో ఎదగాలనుకున్న ఎన్నారై సమాజం, ఇప్పుడు ఆ ఆస్తుల చుట్టూ చిక్కుల్లో పడిపోయింది. తక్కువ వడ్డీ రేట్ల వలయంలో పడిన వారు, ప్రస్తుతం పెరిగిన వడ్డీల కారణంగా అధిక ఈఎంఐలు చెల్లించలేక, ఆస్తుల విక్రయానికి సిద్ధమవుతున్నారు. పన్నెండేళ్ళ క్రితం 2008లో అమెరికా ఎదుర్కొన్న హౌసింగ్ క్రమశిక్షణను పోలిన కొత్త వేశ్యవాద సంక్షోభం మళ్లీ తలెత్తుతున్న సూచనలు ఇవి. అయితే ఆ సమయంలో గృహ రుణాల తీరులేని విస్తరణ వల్ల బ్యాంకులు దివాళా కావడం, ప్రజలు వీధిన పడడం వంటివి జరిగాయి. ఇప్పటి పరిస్థితుల్లోనూ చాలా వరకు అదే దిశగా పయనమవుతున్న అనేక సంకేతాలున్నాయి. మూడేళ్ల క్రితం వరకు రెండు శాతం వడ్డీతో రుణాలు ఇచ్చిన బ్యాంకులు, ఇప్పుడు ఏడు శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. దీని వల్ల నెలవారీ చెల్లింపులు దాదాపు రెండింతలు పెరిగిపోయాయి. ఉద్యోగ భద్రత లేని ఈ సమయంలో అది మరింత పెద్ద భారం అవుతోంది. ఈ పరిణామం భారతీయ ఎన్నారైలకు మరింత గంభీరంగా ఎదురవుతోంది. ఐటీ రంగంలో వర్క్ ఫ్రం హెూం కల్చర్ తగ్గిపోవడం, కంపెనీలు కార్యాలయాల మళ్లీ ప్రారంభం చేయడం, మూడింట రెండు ఉద్యోగాలు చేసిన 'మూన్ లైటింగ్' విధానం క్రమంగా క్షీణించడం వంటి పరిణామాలు, వారి ఆదాయాల్లో అంతరాలాన్ని సృష్టించాయి. కొందరు ఉద్యోగాలు కోల్పోయారు. ఇంకొందరు ఇంకొక ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఫుల్ టైం ఉద్యోగాలు కాకుండా, గడిచిన గంటల మేరకు మాత్రమే వేతనాలు చెల్లించే 'కాంట్రాక్ట్ బేస్డ్' ఉద్యోగాలు పెరిగాయి. ఈ పరిణామాలు గృహ రుణాల భారం భరించలేని స్థితికి మరింత తలెత్తిస్తున్నాయి. ఈ సమస్యలో ఆర్థిక అపరిపక్వతతో పాటు, భారతీయ కుటుంబ సామాజిక ఒత్తిడుల ప్రభావం కూడా ఉంది. అమెరికాలో ఉన్న పిల్లల జీవితాల్లో స్థిరత్వం రావాలని కోరుకునే తల్లిదండ్రులు, "ఇక్కడ ఎప్పుడు ఇల్లు కొంటావ్?" అనే ప్రశ్నలతో అశ్రద్ధగా ప్రేరేపించడమే కాక, తమ చుట్టుపక్కలవారి పిల్లలు ఏదైనా కొంటే తమ పిల్లలు కూడా కొనాలని కోరుకునే నిష్కర్షలతో ఒత్తిడి పెడుతున్నారు. కొందరు యువకులు కూడా, కార్లు అయినా, ఇల్లు అయినా, తమ ఆర్థిక స్థితిని పరిగణనలోకి తీసుకోకుండా పెద్ద పెట్టుబడులు పెట్టడమే ప్రదర్శన సంస్కృతిగా చూస్తున్నారు. ఫైనాన్షియల్ ప్లానింగ్ అనే భావన లేకుండా, "ఇప్పుడు కోనాలి, రేపు రేట్లు పెరిగిపోతాయేమో" అనే మానసికతతో ఇళ్లను కొనడం ప్రారంభించారు. అది వారి భవిష్యత్‌కు భారంగా మారింది. రియల్ ఎస్టేట్ రంగం అనిశ్చితిలో ఉన్నప్పటికీ, కొత్త రుణాలను మంజూరు చేయడంలో బ్యాంకులు ఎంతో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఇప్పుడు రుణం తీసుకోవాలంటే, ఉద్యోగం ఉన్న సంస్థ, కాంట్రాక్టు కాలవ్యవధి, గత చెల్లింపుల ప్రవర్తన మొదలైన అనేక అంశాలను గమనించి, క్లిష్టమైన అంచనాలతో మాత్రమే రుణం మంజూరు చేస్తున్నారు. ఇప్పటికే కొంతమంది రుణాలు కట్టలేక పోవడం వల్ల, ఆస్తుల స్వాధీనం ఏర్పడినా, వాటిని మళ్లీ అమ్మడం బ్యాంకులకు భారంగా మారుతోంది. అందువల్ల రుణాలపై నియంత్రణ మరింత గట్టి చేస్తున్నారు. అమెరికా సమాజంలోని ఇతర వర్గాలతో పోల్చుకుంటే భారతీయ ఎన్నారైలు కొన్ని ప్రత్యేక లక్షణాలతో కూడి ఉంటారు. ఒకవైపు అమెరికన్ డ్రీమ్‌ను ఆశిస్తూ, మరోవైపు మాతృభూమికి ముడిపడి ఉండే సెంటిమెంట్లు కలిగి ఉండడం వల్ల, వారు భావోద్వేగంతో కూడిన పెట్టుబడులను చేస్తారు. ఇది కొన్నిసార్లు శుభ ఫలితాలను ఇచ్చినప్పటికీ, ఇప్పుడు అది తీవ్రంగా ప్రభావితమవుతోంది. స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లు వంటి మార్గాలవైపు చూసే ధైర్యం లేకపోవడం, స్థిరాస్తులే గౌరవనీయమైన పెట్టుబడిగా భావించడమే సమస్యకు మూలం. అదే సమయంలో భారతదేశంలోని స్థిరమైన రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకోకుండా, అమెరికాలో ఉన్నంతలో అక్కడే పెట్టుబడులు పెట్టాలనే తపనలో ఇళ్లలో ఖాళీ పెట్టుబడులు పెడుతూ ఉంటారు. కానీ ఇప్పుడు అవే తిరుగులేని భారం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రస్తుత సంక్షోభం మనకు కొన్ని కీలకమైన పాఠాలు నేర్పుతుంది. మొదటిది ఆర్థికంగా స్థిరపడకముందే పెద్ద మొత్తంలో రుణాలపై పెట్టుబడులు పెట్టడం ప్రమాదకరం. రెండవది మార్కెట్ వాస్తవాలను అధ్యయనం చేయకుండా భావోద్వేగాలతో పెట్టుబడులు పెట్టడం సరైంది కాదు. మూడవది సామాజిక ఒత్తిడుల కంటే ఆర్థిక యోగ్యతే ప్రధానంగా పరిగణించాలి. నాలుగవది ప్రాంతీయ పెట్టుబడులే కాకుండా, స్వదేశంలో పెట్టుబడుల ఎంపిక కూడా పరిశీలించాలి. ఐదవది బహుళ వనరులతో కూడిన సంపాదన ఉన్నప్పటికీ, రిజర్వ్ ప్రణాళికలు లేకుండా జీవించకూడదు. ఆరోదిగా రుణం తీసుకోవడంలో తాత్కాలిక లాభం కనిపించినా, భవిష్యత్ వడ్డీ మార్పులను, ఆదాయ మార్పులను అంచనా వేసే దృక్పథం అవసరం. అమెరికాలో ఇప్పుడు నెలకొన్న సంక్షోభం, గృహాల ధరలు స్థిరంగా ఉండకపోవడం, ఉద్యోగ నిష్క్రమణలు, కార్పొరేట్ నియంత్రణలు, వడ్డీ రేట్ల పెరుగుదల వంటి అంశాలు కలిసివచ్చి రియల్ ఎస్టేట్ రంగాన్ని మెల్లగా శిథిలానికి నెడుతున్నాయి. అంతేకాదు, ఈ సారి ఇది కేవలం అమెరికన్ ఫైనాన్షియల్ వ్యవస్థకు మాత్రమే కాదు, అక్కడ వున్న ఎన్నారై భారతీయులకు, ముఖ్యంగా మధ్య తరగతి యువతకు తీవ్ర ప్రభావం చూపుతున్నది. దీనికి పరిష్కారం తక్షణమే లేదు. కానీ దీర్ఘకాలికంగా ఆర్థిక పునర్నిర్మాణ దృక్పథంతో కూడిన పునఃఆలోచన అవసరం. ఇలాంటి సంక్షోభాల సమయంలో మనకు గుర్తుండాల్సిన విషయం %-% స్థిరాస్తి అన్నదే భవిష్యత్తు కాదు. పెట్టుబడికి ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయి. అంతేకాదు, కొన్నిసార్లు పెట్టుబడి పెట్టకపోవడం కూడా పెట్టుబడే. భద్రత, లభ్యత, స్థిరత లేని మార్కెట్‌లో రియల్ ఎస్టేట్‌కి వెళ్లడం, ఆర్థిక ఆత్మహత్యతో సమానం. ఇది అర్థంచేసుకుని, మార్కెట్ పరిస్థితుల్ని పరిగణనలోకి తీసుకుంటూ, నమ్మకమైన, అంచనాల ఆధారంగా ముందడుగులు వేయడం మేలు. ఈ తరుణంలో భారతీయ ఎన్నారైలు, వ్యక్తిగత ఆశయాలను పక్కన పెట్టి, వాస్తవిక ఆర్థిక ఆలోచనలతో ముందుకు సాగాలి. ఇది కేవలం ఇంటి కొనుగోలుకు సంబంధించిన సమస్య కాదు. ఇది ఆర్థిక మానసికతకు సంబంధించి, సామాజిక ఒత్తిడుల ప్రభావానికి సంబంధించిన అంతర్భాగం. ప్రస్తుత సంక్షోభం మనకిచ్చే పాఠం "ఇల్లు కొనడమే కాదు, ఆ ఇల్లు భరించగల సామర్థ్యం కూడా ఉండాలి" అనే బోధన. అలాంటి స్పష్టతతో మాత్రమే అమెరికాలో మన ఎన్నారైలు సురక్షితంగా నిలబడగలుగుతారు. లేకపోతే ఆ ఇల్లు ఆశ్రయం కాకుండా భారం అవుతుంది!



## యోగఫలాలు అందించే అగస్త్యేశ్వరుడు

భక్తి

త్రికాలవేదిగా ఖ్యాతిగాంచిన అగస్త్య మహర్షి గొప్ప తపస్సంపన్నుడు. ఆయన త్రేతాయుగంలో ప్రతిష్ఠించినవిగా పేరుపొందిన అయిదు ఆలయాలు... పంచ అగస్త్యేశ్వర ఆలయాలుగా ప్రసిద్ధి చెందాయి. అవి పూర్వ తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని తాపేశ్వరం, ఆర్తమూరు, మండపేట, వల్లూరు, చెల్లూరులలో ఉన్నాయి. తాపేశ్వరంలో (ప్రస్తుత కోనసీమ జిల్లా) పశ్చిమాభిముఖంగా ఉన్న శ్రీ ఉమా పార్వతీ సమేత అగస్త్యేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించినవారికి అద్భుతమైన యోగ ఫలితాలు లభిస్తాయని ప్రతీతి. ఈ ఆలయానికి ఉత్తరదిశగా తుల్యభాగ నది ప్రవహిస్తున్నందున... దీన్ని సందర్శిస్తే కాశీలోని విశ్వేశ్వరుని దర్శించిన ఫలాన్ని పొందుతారనేది భక్తుల నమ్మకం. వాతాపి జీర్ణం...స్థల పురాణం ప్రకారం... త్రేతాయుగంలో వాతాపి, ఇల్వలుడు అనే ఇద్దరు రాక్షసులు ఉండేవారు. వారు కామరూపులు. వాతాపిని ఇల్వలుడు గొర్రెగా మార్చి, ఆహారం వండి, తమ ఇంట పితృకార్యం పేరుతో బాటసారులకు భోజనాలు పెట్టేవాడు. వారు తిన్న తరువాత... "వాతాపీ బయటకు రా" అని ఇల్వలుడు పిలవగానే... భోజనాలు చేసినవారి ఉదరాలను చీల్చుకుంటూ వాతాపి వచ్చేవాడు. అలా మరణించినవారిని ఇల్వలుడు, వాతాపి రాక్షస రూపాల్లోకి మారి ఆరగించేవారు. ఈ విషయం తెలిసిన అగస్త్యుడు వారి వద్దకు వెళ్ళి, భోజనం చేసిన తరువాత "జీర్ణం, జీర్ణం, వాతాపి జీర్ణం" అన్నాడు. అగస్త్యుడి ఉదరంలో కామరూపంలో ఉన్న వాతాపి పూర్తిగా జీర్ణమైపోయాడు. అందుకనే ఇప్పటికీ ఇళ్ళల్లో పిల్లలకు ఉగ్గు పట్టిన తరువాత పెద్దలు "జీర్ణం, జీర్ణం, వాతాపి జీర్ణం" అంటారు. ఆ తరువాత ఇల్వలుణ్ణి కూడా తన తపశ్శక్తితో అగస్త్యుడు సంహరించాడు. వారిలో బ్రాహ్మణత్వం ఉండడం వల్ల అగస్త్యుడికి బ్రహ్మహత్యా పాతకం చుట్టుకుంది. ఆయన శివుణ్ణి ప్రార్థించి, స్వామి అనుగ్రహంతో ఇక్కడ శ్రీ ఉమా పార్వతీ సమేత అగస్తేశ్వర స్వామిని ప్రతిష్ఠించడంతో... ఆయనకు చుట్టుకున్న బ్రహ్మహత్యాపాతకం నశించింది. ఈ ఊరి పేరు పూర్వం 'వాతాపిపురం' కాగా... కాలక్రమేణా తాపేశ్వరంగా మారింది. ఈ ఆలయ ప్రాంగణంలో శ్రీఅగస్త్యేశ్వర స్వామితో పాటు సంతోషిమాత, శ్రీరాముడు, సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలు కూడా ఉన్నాయి. అగస్త్యేశ్వర స్వామి కళ్యాణాన్ని ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఆలయం అత్యంత పురాతనమైనదని, ఈ ఆవరణలో ఉన్న రెండు నాగమల్లి చెట్లకు సుమారు 200 సంవత్సరాల చరిత్ర ఉందని డెబ్బయ్యేళ్ళ నుంచి ఆలయ అర్చకుడిగా ఉన్న శంకరమంచి సుబ్రహ్మణ్య శర్మ చెప్పారు. ఆలయ ప్రాంగణంలోని ప్రాచీనమైన గిలకబావిలోని నీటినే స్వామి అభిషేకాల కోసం నేటికీ వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. కాగా కొన్నేళ్ళ క్రితం ఈ ఆలయాన్ని స్థానిక సురుచి ఫుడ్స్ యజమాని పోలిశెట్టి మల్లిబాబు సుమారు కోటి రూపాయల ఖర్చుతో పునర్నిర్మించారు.



# జమ్ము కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ఇద్దరు ఉగ్రవాదులు హతం



**జమ్మూ కాశ్మీర్-నవభూమి:**జమ్మూ కశ్మీర్ )లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. పూంచ్ ప్రాంతంలో బుధవారం ఉదయం చోటు చేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హత మార్చిన రోజుల వ్యవధిలోనే ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.%పూంచ్ సెక్టార్‌లోని జెన్ ప్రాంతంలో కంచె వెంబడి బుధవారం ఉదయం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు వెంటనే కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ఇద్దరు ముష్కరులు హతమయ్యారు. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది.కాగా, సోమవారం ఉదయం దాచిగామ్ నేషనల్ పార్క్ సమీపంలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్లు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్లు పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్ముకశ్మీర్ పోలీసులు పాలుపంచుకొన్నట్టు పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్ అనంతరం జరిపిన సోదాల్లో 17 గ్రెనెడ్లు, ఒక ఎం4 కార్బైన్, రెండు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతాదళాలు స్వాధీనం చేసుకొన్నాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 హైదరాబాద్ గురువారం 31 । జులై । 2025

## పార్లమెంట్ ఆవరణలో విపక్ష ఇండియా కూటమి ఎంపీల ఆందోళన




**బీహార్-నవభూమి:** బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తోంది. దీనిపై వారం రోజులుగా పార్లమెంట్‌లో విపక్ష ఇండియా కూటమి ఎంపీలు ఆందోళన చేపడుతున్నారు. వరుసగా ఎనిమిదో రోజైన బుధవారం కూడా ఓటర్ల జాబితా సవరణపై విపక్ష ఎంపీలు నిరసన చేపట్టారు.బుధవారం ఉదయం పార్లమెంట్ బయట ప్లకార్డులు, బ్యానర్‌లు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. %వా×=%ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ఆందోళనల్లో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ సహా పలువురు ఎంపీలు పాల్గొన్నారు. దీంతోపాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కార్మికుల అరెస్ట్‌లపై కూడా నిరసన తెలిపారు.

## అదుపుతప్పి నదిలోపడ్డ ఐటీబీపీ బస్సు.. కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్..



**ఇండో టిబెటన్:నవభూమి:** ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్‌కు సంబంధించిన బస్సు అదుపుతప్పి తావి నది లో పడింది. జమ్ముకశ్మీర్ లోని గండేర్‌బల్ జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. ఐటీబీపీకి చెందిన జవాన్‌లను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకొచ్చేందుకు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో డ్రైవర్, ఆయుధాలు మాత్రమే ఉండటంతో భారీ ప్రాణ నష్టం తప్పింది.బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌కు సంబంధించిన టీమ్స్ ఘటనా ప్రాంతానికి వెళ్లి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. గాయపడిన డ్రైవర్ బయటికి తీసి ఆస్పత్రికి తరలించాయి. పరీక్షించిన వైద్యులు అతడికి ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పారు. బస్సును, బస్సులోని విలువైన ఆయుధాలను బయటికి తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## జమ్ము కశ్మీర్‌లో భారీ వర్షాలు.. అమర్‌నాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్



**జమ్మూ కాశ్మీర్- నవభూమి:** రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జమ్ము కశ్మీర్ లోనూ కుండపోత వర్షాలతో పలు నదులు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ వర్షాలకు అమర్‌నాథ్ యాత్ర కు తాత్కాలిక బ్రేక్ పడింది. కశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న కారణంగా ముందు జాగ్రత్త చర్యగా అమర్‌నాథ్ యాత్రను నిలిపివేస్తున్నట్లు కశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధురి బుధవారం ప్రకటించారు.ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాం ఉత్తర కశ్మీర్‌లోని బాల్తాల్ బేస్ క్యాంప్ మార్గాల్లో యాత్రికులను అనుమతించట్లేదు. ఈ ఏడాది జులై 2న ప్రారంభమైన ఈ యాత్ర 38 రోజులపాటు సాగనుంది. ఆగస్టు 9న శ్రావణ పూర్ణిమ రోజున ముగియనుంది. యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 3.93 లక్షల మంది మంచు లింగాన్ని దర్శించుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ ఏడాది దాదాపు 5 లక్షల మందికిపైగా భక్తులు మంచు లింగాన్ని దర్శించుకోనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## మోదీ సర్కార్‌పై ఓపీఎస్ ఫైర్



**చెన్నై- నవభూమి:** మిత్రపక్షం బీజేపీ తీరుపై అన్నాడీఎంకేలో అసంతృప్తి రోజురోజుకీ పెరుగుతోంది. ఇటీవల ప్రధాని మోదీ తమిళనాడులో పర్యటించినప్పుడు ఆయనను కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంపై ఆ పార్టీ అగ్రనేత పన్నీర్ సెల్వం (ఓపీఎస్) తాజాగా తన అసంతృప్తిని వెళ్లగక్కారు. తమ రాష్ట్రానికి రావాల్సిన రూ.2,151 కోట్ల సర్వశిక్ష అభియాన్ నిధులను కేంద్రం నిలుపుదల చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.కేంద్రం వైఖరి సమాఖ్య స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉందని విమర్శించారు. 'కేంద్రం వైఖరి వల్ల విద్యా హక్కు చట్టం ద్వారా 25 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లలో చేరలేకపోయారు. ఈ స్కీమ్ కింద బడుల్లో చేరినవారి భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతున్నది' అని పేర్కొన్నారు. మోదీ అపాయింట్‌మెంట్ నిరాకరించడంపై పన్నీర్ సెల్వం సలహాదారు స్పందిస్తూ.. బీజేపీ నీడ నుంచి బయటకు రావాలని తమ నాయకుడికి పిలుపునిచ్చారు.


## ఎమ్మెల్యేలతో సిద్ధూ సమావేశాలు.. డీకే దూరం!

### కర్ణాటక కాంగ్రెస్‌లో ముదిరిన విభేదాలు



**బెంగళూరు - నవభూమి:** కర్ణాటకలో నాయకత్వ మార్పుపై జోరుగా ఊహాగానాలు సాగుతున్న వేళ సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య విభేదాలు మరోసారి బయటపడ్డాయి. పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం సిద్ధరామయ్య సమావేశాలు నిర్వహిస్తుండగా, వీటికి డీకేను పక్కనబెట్టడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. అభివృద్ధి పనుల నిమిత్తం ఇటీవలే ఎమ్మెల్యేలకు రూ.100 కోట్ల చొప్పున సీఎం సిద్ధరామయ్య నిధులు కేటాయించారు.తాజాగా జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహిస్తున్నారు. అయితే ఈ సమావేశాలకు డీకే దూరంగా ఉండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సాధారణంగా ఇలాంటి సమావేశాలు కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జరుగుతాయి. అయితే ఈసారి విధాన సౌధలో సీఎం చాంబర్‌లో జరుగుతుండటం గమనార్హం. డీకేను దూరం పెట్టేందుకే ఉద్దేశ పూర్వకంగా ఇలా చేశారన్న ప్రచారం సాగుతున్నది.


# డబ్బుల కోసం బాయ్‌ఫ్రెండ్‌ని కిడ్నాప్ చేసిన యువతి



**బెంగళూరు - నవభూమి:** ఈజీ మనీకి అలవాటు పడ్డ వారు.. అందుకోసం ఎలాంటి అరాచకాలకు పాల్పడటానికి కూడా వెనకాడటం లేదు. పైగా ఇలాంటి దారుణాలకు పాల్పడే వారిలో ఆడ, మగా అనే తేడా ఉండటం లేదు. ఈమధ్య కాలంలో తీవ్ర నేరాలకు పాల్పడుతన్న వారిలో మహిళలే అధికంగా ఉండటం గమనార్హం. ఇదిలా ఉండగా తాజాగా మరో సంచలన వార్త వెలుగులోకి వచ్చింది. డబ్బుల కోసం ఓ మహిళ.. స్వయంగా తన బాయ్‌ఫ్రెండ్‌నే కిడ్నాప్ చేసింది. ఏకంగా 2.5 కోట్ల రూపాయలు డిమాండ్ చేసింది. ఈ సంఘటన బెంగళూరులో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.బెంగళూరు అశోక్ నగర్ పోలీసులు తాజాగా ఓ కిడ్నాప్ కేసును ఛేధించి.. 37 ఏళ్ల వ్యక్తిని కాపాడారు. బాధితుడిని లారెన్స్ మెల్విన్‌గా గుర్తించారు. అతడు దుబాయ్‌లోని ఓ ట్రావెల్ సంస్థలో మేనేజరుగా పని చేస్తున్నాడు. కొన్ని రోజుల క్రితమే తన స్వస్థలం అయిన బెంగళూరు వచ్చాడు. ఈక్రమంలో జులై 16 నుంచి అతడు కనిపించకుండా పోయాడు. కుటుంబసభ్యులు లారెన్స్ కోసం గాలించారు.. కానీ లాభం లేకుండా పోయింది. ఈలోపు వారికి కొందరు వ్యక్తులు కాల్ చేసి.. లారెన్స్‌ని కిడ్నాప్ చేశామని.. 2.5 కోట్ల రూపాయలు ఇస్తేనే అతడిని వదిలేస్తామని బెదిరించారు. దీంతో లారెన్స్ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కిడ్నాప్ వ్యవహారం, డబ్బులు డిమాండ్ చేసిన దాని గురించి తెలిపింది.కేసు నమోదు చేసుకున్న అశోక్‌నగర్ పోలీస్‌లు దర్యాప్తు ప్రారంభించారు. ఈక్రమంలో లారెన్స్ గర్ల్‌ఫ్రెండే అతడిని కిడ్నాప్ చేసిందని పోలీసులు గుర్తించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. బయటకు వెళ్దామని లారెన్స్ గర్ల్‌ఫ్రెండ్ మహిమా కోరడంతో.. బాధితుడు జులై 14న ఓ కారు బుక్ చేసుకొని ఆమెతోపాటు బయటకు వెళ్లాడు. అలా వారు కొంతదూరం వెళ్లాక డ్రైవరు కారును దారి మళ్లించాడు. ఇది గమనించిన లారెన్స్ దీని గురించి డ్రైవర్‌ని ప్రశ్నించాడు. ఇలా ఉండగానే మరో చోట.. ఇంకో ఇద్దరు వ్యక్తులు కారులోకి ఎక్కారు.ఆపై వారు లారెన్స్ మీద దాడి చేశారు. అతడి వద్ద ఉన్న రూ.లక్ష లాక్కొన్నారు. ఆ తర్వాత లారెన్స్‌ని ఓ అపార్ట్‌మెంటుకి తీసుకెళ్లి అక్కడ బంధించారు. దాదాపు ఎనిమిది రోజులు అతడిని చిత్రహింసలకు గురిచేశారు. లారెన్స్ కుటుంబసభ్యులకు కాల్ చేసి.. అతడిని కిడ్నాప్ చేశామని.. తమకు రూ.2.5 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈక్రమంలో లారెన్స్‌ని బంధించిన అపార్ట్‌మెంట్‌లో ఉండే ఓ మహిళ ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకుని లారెన్స్‌ని రక్షించారు. అతడిని కిడ్నాప్ చేసిన నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇక ఈ కేసులో ప్రధాన కుట్రదారు మహిమా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారని.. వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# పార్లమెంటులో పాకిస్థాన్‌పై పంచ్‌ల వర్షం!

### పాక్ భార్య అయ్యింది.. అత్తారింటికి తీసుకురండి: పార్లమెంటులో రాజస్థాన్ ఎంపీ



**న్యూఢిల్లీ-నవభూమి:**లోక్‌సభలో మంగళవారం రోజు "ఆపరేషన్ సింధూర్"పై జరిగిన చర్చ సందర్భంగా రాజస్థాన్ ఎంపీ హనుమాన్ బెనివాల్ చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ అధినేత అయిన బెనివాల్.. పాకిస్థాన్‌ను భారతదేశపు భార్యగా అభివర్ణించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి.. పాకిస్థాన్‌కు సిందూరం పెట్టిందని గుర్తు చేశారు. హిందూ సంప్రదాయం ప్రకారం సిందూరం పెడితే పెళ్లి జరిగినట్లేనని.. ఇలా ఇండియా దాయాది దేశానికి సిందూరం పెట్టి భార్యగా చేసుకుందని వెల్లడించారు. పెళ్లైపోయిన తర్వాత వధువును అత్తారింటికి తీసుకు రావడం మాత్రమే మిగిలిందని.. త్వరగా పాక్‌ను భారత దేశానికి తీసుకు రండంటూ చమత్కరించారు.

సాధారణంగా తీవ్రమైన చర్చలకు వేదికయ్యే పార్లమెంట్‌లో బెనివాల్ చేసిన ఈ సరదా వ్యాఖ్యలు ఇరు పక్షాల నాయకులను సైతం నవ్వించాయి. ఆయన పక్కనే కూర్చున్న నగీనా ఎంపీ, ఆజాద్ సమాజ్ పార్టీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ కూడా బెనివాల్ ప్రసంగాన్ని ఆస్వాదించారు. బెనివాల్ ప్రసంగ సమయం ముగిసినా.. ఆజాద్ ఆయనకు అదనపు సమయం ఇవ్వాలని కోరడం విశేషం. ఈ సరదా వ్యాఖ్యలతో పాటు బెనివాల్ కొన్ని కీలక అంశాలను కూడా ప్రస్తావించారు. పహల్గామ్ దాడికి దారి తీసిన భద్రతా వైఫల్యంపై ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అలాగే అగ్నివీర్ నియామక పథకాన్ని కూడా తీవ్రంగా విమర్శించి, దానిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సైన్యంలో తక్కువ కాలపు సేవకు యువతను నియమించే ఈ పథకం దేశ భద్రతకు ఏమాత్రం శ్రేయస్కరం కాదని ఆయన వాదించారు. పహల్గామ్ ఘటనలో తీవ్రవాదుల దాడిని ప్రస్తావిస్తూ.. భద్రతా సంస్థల వైఫల్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశ అంతర్గత, బాహ్య భద్రత విషయంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన హితవు పలికారు. హనుమాన్ బెనివాల్ ప్రసంగం పార్లమెంటులో నవ్వులు పూయించినప్పటికీ.. బెనివాల్ తన నియోజకవర్గం ప్రజల సమస్యలను, జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలను కూడా అందరి దృష్టికి తీసుకెళ్లి శభాష్ అనిపించుకున్నారు.బెనివాల్ రాజకీయ చాతుర్యం, హాస్యాన్ని కలగలిపి కీలక సందేశాలను బలంగా వినిపించడంలో ఎంత నిపుణుడో.. ఈ ప్రసంగం ద్వారా మరోసారి రుజువైంది. దేశ సరిహద్దుల భద్రత, సైనిక నియామకాల వంటి సున్నితమైన అంశాలపై కూడా ఆయన తనదైన శైలిలో అభిప్రాయాలను వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది. బెనివాల్ ప్రసంగం పార్లమెంటు రికార్డులలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోగా.. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన ప్రతీ ఒక్కరూ తమదైన స్టైల్లో కామెంట్లు చేస్తున్నారు. వెంటనే పాక్‌ను ఇండియాలో కలిపేసుకోవాలంటూ వివరిస్తున్నారు.

## యువకుడి దుస్సాహసం.. స్పై కెమెరాతో జగన్నాథుడి గుడిలోకి..



**ఒరిస్సా-నవభూమి:**ఒరిస్సాలోని పూరీ జగన్నాథుడి ఆలయంలో ఓ యువకుడు దుస్సాహసానికి పాల్పడ్డాడు. గుడిలోకి స్పై కెమెరాతో ప్రవేశించాడు. అక్కడి దృశ్యాలను చిత్రీకరించే కుట్ర చేశాడు. అయితే, అతడి ప్లాన్ ఫెయిల్ అయింది. గుడి సెక్యూరిటీ సిబ్బందికి అడ్డంగా దొరికిపోయి జైలు పాలయ్యాడు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. పూరీ జగన్నాథుడి గుడిలో ఫొటోలు, వీడియోలు తీయటం నిషిద్ధం. అయితే, భువనేశ్వర్‌కు చెందిన అభిషిత్ కర్ మాత్రం ఎలాగైనా గుడిలోని దృశ్యాలను వీడియో తీయాలని అనుకున్నాడు.ఇందుకోసం ఓ మాస్టర్ ప్లాన్ వేశాడు. 30 వేల రూపాయలు పెట్టి రేబాన్ కంపెనీకి చెందిన మెటా వేఫేరర్ కంటి అద్దాలు కొన్నాడు. ఆ కంటి అద్దాల్లో సీక్రెట్ కెమెరాస్ ఫిక్స్ చేసి ఉంటాయి. ఆ సీక్రెట్ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలను నేరుగా ఫోన్లకు లేదా సోషల్ మీడియాకు పంపుకోవచ్చు. మంగళవారం అభిషిత్ ఆ కంటి అద్దాలు పెట్టుకుని గుడికి వెళ్లాడు. అక్కడి దృశ్యాలను చిత్రీకరిస్తూ ఉన్నాడు. అక్కడి సెక్యూరిటీ సిబ్బందికి అభిషిత్ ప్రవర్తనపై అనుమానం వచ్చింది. అతడ్ని అదుపులోకి తీసుకున్నారు.

అప్పుడు అసలు విషయం బయటపడింది. తర్వాత పోలీసులు రంగంలోకి దిగారు. అతడ్ని అరెస్ట్ చేశారు. కంటి అద్దాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై పూరీ ఎస్పీ సుశీల్ మిశ్రా మాట్లాడుతూ.. 'సీక్రెట్ కెమెరా ఉన్న కంటి అద్దాలతో ఓ వ్యక్తి గుడి దృశ్యాలు చిత్రీకరిస్తున్నాడని మాకు సమాచారం అందింది. మేము ఎంక్వైరీ చేస్తున్నాము. కంటి అద్దాలను స్వాధీనం చేసుకున్నాము' అని తెలిపారు. ఇక, ఆలయ రూల్స్ ప్రకారం అభిషిత్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది తెలియరావాల్సి ఉంది.


# లాయర్ల ముందు గుంజీలు తీసిన కలెక్టర్



**షహనాజ్‌పూర్-నవభూమి:** జిల్లా కలెక్టర్ ఒకరు గుంజీలు తీసిన ఘటన ఒకటి ప్రస్తుతం సంచలనంగా మారింది. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయనే కారణం వల్ల ఆయన ఇలా గుంజీలు తీశారు. అది కూడా లాయర్ల ముందు. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్, షహనాజ్‌పూర్ జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాకు సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ అధికారిగా వచ్చిన ఐఏఎస్ రింకు సింగ్ రాహి అనే అధికారి పోస్టింగ్ తొలి రోజే ఊహించని పని చేసి వార్తల్లో నిలిచారు. నిరసన చేస్తున్న లాయర్ల ఎదురుగా గుంజీలు తీశారు. ఆ తర్వాత బహిరంగ క్షమాపణ తెలిపారు. అసలేం జరిగిందంటే..నిన్న అనగా మంగళవారం తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. సబ్ డివిజనల్ ఆఫీసు పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడాన్ని గమనించిన ఐఏఎస్ అధికారి రాహి.. అక్కడంతా ఉమ్మేయడం, బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయడం గమనించారు. ఈక్రమంలో అలాంటి పనులు చేయవద్దని వారిని వారించాడు. కానీ వినకపోవడంతో బహిరంగ ప్రదేశంలో మూత్ర విసర్జన చేసిన వ్యక్తి చేత గుంజీలు తీయించాడు.

అలానే కొందరు పిల్లలు సబ్ డివిజనల్ ఆఫీసు పరిసరాల్లో చక్కర్లు కొట్టడం రాహి గమనించారు. ఆ పిల్లల తల్లిదండ్రులు కూడా అక్కడే ఉన్నారు. వారు పిల్లలను వారించలేదు. దీంతో రాహి.. ఆ తల్లిదండ్రుల చేత కూడా గుంజీలు తీయించారు. అయతే కలెక్టర్ చర్యలు వివాదానికి దారి తీశాయి. ఆయన చర్యలకు వ్యతిరేకంగా కొందరు లాయర్లు ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా ఒక లాయర్ మాట్లాడుతూ.. ఈరోజు ఎస్‌డీఎం మా ఆఫీసు పరిసరాలను తనిఖీ చేయడానికి వచ్చారు. అప్పుడు మా క్లర్క్ ఒకరు బహిరంగ ప్రదేశంలో మూత్ర విసర్జన చేస్తున్నాడు. ఇది చూసిన రాహి.. మా క్లర్క్ చేత గుంజీలు తీయించారు. మా సిబ్బంది చేత అలా చేయించాల్సిన అవసరం ఏంటని మేం ప్రశ్నించాం' అని చెప్పుకొచ్చారు.రాహి మాట్లాడుతూ.. లాయర్లు.. క్లర్క్ చేత గుంజీలు ఎందుకు తీయించారని నన్ను ప్రశ్నించారు. మరోసారి ఈ తప్పు చేయకుండా ఉండటం కోసం ఇలాంటి శిక్ష విధించానని నేను వారికి తెలిపాను. దాంతో వారు మీ కార్యాలయం పరిసరాలు కూడా పరిశుభ్రంగా లేవు కదా అందుకు మీరు కూడా గుంజీలు తీస్తారా అనిప్రశ్నించారు. అప్పుడు నేను అవును అది నా తప్పే.. అందుకు శిక్షగా నేను గుంజీలు తీస్తాను అని చెప్పి.. ఆందోళనకు దిగిన లాయర్ల ముందు గుంజీలు తీశాను' అని చెప్పుకొచ్చారు. రాహి వారికి బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాత లాయర్లు ఆందోళన విరమించారు. ఇప్పుడీ సంఘటన సంచలంగా

## ఇక మీ టీవీనే.. మీ కంప్యూటర్. ఎలా సెట్ చేసుకోవాలంటే..




**ముంబై- నవభూమి:**రిలయన్స్ జియో సంస్థ తాజాగా ప్రవేశపెట్టిన జియో పీసీ సేవలు ఇప్పుడు సాధారణ టీవీలను స్మార్ట్ కంప్యూటర్లుగా మార్చే విప్లవాత్మక పరిష్కారంగా నిలుస్తోంది. సెట్‌టాప్ బాక్స్ ఆధారంగా పనిచేసే ఈ సేవలు, క్లౌడ్ ఆధారిత వర్చువల్ డెస్క్‌టాప్ ద్వారా వినియోగదారులకు కంప్యూటింగ్ అనుభవాన్ని అందిస్తాయి. ప్రత్యేకమైన సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా, జియో ఫైబర్ లేదా జియో ఎయిర్‌ఫైబర్ కనెక్షన్ కలిగిన వినియోగదారులు 'జియో పీసీ' యాప్‌ను ఉపయోగించి తమ టీవీలను కంప్యూటర్‌లా మార్చుకోవచ్చు.

ఇది వాడాలంటే వినియోగదారులకు కీబోర్డు, మౌస్ అవసరం అవుతుంది. అలాగే వీడియో కాలింగ్ కోసం వెబ్‌క్యామ్ సపోర్ట్ ఉంది. వినియోగదారులకు ఈ వర్చువల్ కంప్యూటర్‌లో 8 జీబీ ర్యామ్, జియో వర్క్‌స్పేస్, మైక్రోసాఫ్ట్ ఆఫీస్ (బ్రౌజర్ వెర్షన్)తో పాటు 100 జీబీ క్లౌడ్ స్టోరేజ్ యాక్సెస్ లభిస్తుంది. ఈ సర్వీసును వినియోగించేందుకు ప్రత్యేకమైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌లను కూడా జియో అందుబాటులోకి తీసుకువచ్చింది.జియో పీసీ సెట్‌టాప్ బాక్స్ క్వాడ్‌కోర్ ప్రాసెసర్‌తో, ఉబుంటు లైనక్స్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో వస్తోంది. ఇది టీవీ లేదా డిస్ప్లే మానిటర్‌తో కనెక్ట్ చేయవచ్చు. నెలకు రూ.400 ప్రారంభ ధరతో లభించే సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌తో, వినియోగదారులు 1 నెల ఉచిత ట్రయల్ పొందవచ్చు. ఇప్పటికే జియో ఫైబర్ లేదా ఎయిర్‌ఫైబర్ వాడుతున్నవారికి ఎటువంటి అదనపు ఖర్చు లేకుండానే ఈ సేవ అందుబాటులో ఉంటుంది.

భద్రతా పరంగా జియో నెట్‌వర్క్ స్థాయిలో వైరస్‌లు, మాల్వేర్ వంటి సైబర్ బెదిరింపుల నుంచి రక్షణ కల్పిస్తుందని కంపెనీ చెబుతోంది. జియో పీసీ పూర్తిగా హ్యాక్‌ప్రూఫ్ అని పేర్కొంటోంది.ఈ సేవల కోసం కంపెనీ అందిస్తున్న ప్లాన్‌లు కూడా వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగా ఉన్నాయి. నెలవారీ ప్లాన్ రూ.599 నుంచి ప్రారంభమవుతుండగా, వార్షిక ప్లాన్ రూ.4,599తో పాటు అదనంగా మూడు నెలల ఉచిత సబ్‌స్క్రిప్షన్ కూడా లభిస్తుంది. అన్ని ప్లాన్‌ల్లో Adobe Express ప్రీమియం ఎడిటింగ్ ప్లాట్‌ఫామ్‌కు ఉచిత యాక్సెస్ కూడా లభిస్తుంది.JioPC సిస్టమ్‌ను ఇన్‌స్టాల్ చేయడమూ చాలా సులభం. టీవీలో జియో సెట్‌టాప్ బాక్స్ ఆన్ చేసి, యాప్ విభాగంలోకి వెళ్లి JioPC యాప్‌ను ఓపెన్ చేయాలి. స్టార్ట్ బటన్‌ను క్లిక్ చేసి, కీబోర్డు, మౌస్‌ను ప్లగ్ చేయాలి. తర్వాత లింక్ అయిన మొబైల్ నంబర్‌తో సైన్ ఇన్ చేసి, వెంటనే క్లౌడ్ కంప్యూటర్ వాడుకోవచ్చు.ఈ విధంగా జియో పీసీ, ఇంటర్నెట్ ఆధారంగా కంప్యూటింగ్ సౌకర్యాన్ని ప్రజలకు మరింత సమీపంలోకి తీసుకువచ్చింది. దేశంలోని సాంకేతికత వినియోగంలో ఇది ఒక కొత్త దిశను సూచిస్తోంది.

## మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదు.. జస్టిస్ యశ్వంత్‌వర్మపై సుప్రీం వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ-నవభూమి:** తన నివాసంలో నోట్ల కట్టలు దొరికిన కేసులో త్రిసభ్య విచారణ కమిటీ ఇచ్చిన నివేదికను సవాలు చేస్తూ జస్టిస్ యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు బుధవారంనాడు విచారణ జరిపింది. అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది.న్యాయమూర్తులు దీపంకర్ దత్తా, ఏజీ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం కేసు విచారణ జరిపింది. జస్టిస్ వర్మ తరఫు కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు దానిపై చర్య తీసుకునే హక్కు భారత ప్రధాన న్యాయమూర్తికి ఉంటుందని జస్టిస్ దత్తా ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అదే విషయాన్ని ఆయన రాష్ట్రపతి, ప్రధానమంత్రికి చెప్పవచ్చని అన్నారు. జస్టిస్ వర్మ ప్రవర్తనపై కూడా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ వర్మ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని వ్యాఖ్యానించింది. విచారణ ప్యానెల్ సిఫార్సు రాజ్యంగ విరుద్ధమని భావిస్తే విచారణ కమిటీ ముందుకు జస్టిస్ వర్మ ఎందుకు హాజరయ్యారు? దీనిపై ఆయన ముందే సవాలు చేసి ఉండాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది.జస్టిస్ వర్మను తొలగించాలంటూ విచారణ కమిటీ సిఫారసు చేయడం రాజ్యాంవిరుద్ధమని కపిల్ సిబల్ తన వాదన వినిపించారు. ఈ తరహాలో తొలగించడం ప్రమాదకరమైన ఉదాహరణ కావచ్చని అన్నారు. కేసుకు సంబంధించి ఒక టేప్ అప్పటికే విడుదలై తన క్లయింట్ రెప్యుటేషన్ దెబ్బతిన్నందున ఆయన ప్యానల్‌ను గతంలో సవాలు చేయలేదని వివరణ ఇచ్చారు.కాగా, జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్‌కు అనుమతించాలని అడ్వకేట్ మాథ్యూస్ జె నెండుపరం చేసిన విజ్ఞప్తిపై ధర్మాసనం మండిపడింది. కోర్టును ఎఫ్ఐఆర్‌కు అనుమతించమని కోరడానికి ముందు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారా అని దీపంకర్ దత్తా ప్రశ్నించారు. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు కోరుతూ నెడుంపర వేసిన మరో పిటిషన్‌పై కూడా ఆదేశాలను రిజర్వ్ చేసింది.

## తుంగభద్ర తీర ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

**బెంగళూరు - నవభూమి:** తుంగభద్ర జలాశయం నుంచి లక్ష క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మిశ్రాపేర్కొన్నారు. నగరంలోని జిల్లాకలెక్టర్ కార్యాలయం కేశ్వన్ వీడియో హాలులో మంగళవారం జిల్లాస్థాయి అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గంగావతి ఫ్లైఓవర్ మీదుగా నీరు ప్రవహిస్తుందున, ముందుజాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశామని, వాహనదారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను తరలించడానికి పడవలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మళ్లీ వర్షాలతో నీటి ఉధృతి పెరిగే ప్రమాదం ఉందన్నారు. కంప్లి తాలూకా తహసిల్దార్, ఆర్ఐ అధికారులు రోజువారీ నీటి మట్టాన్ని తెలుసుకోవాలని, ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
హైదరాబాద్
10
గురువారం
31 । జులై । 2025





## ఔషధ అక్షర ధార

ప్రకృతిలో మనకు ఉపయోగపడేవి ఎన్నో ఉంటాయి. కానీ వాటి గురించి మనకు పెద్దగా తెలియదు. అలాంటి ఒక మొక్క 'అక్షర దార'. ఇది పలు అనారోగ్యాలకు ఔషధంగానే కాక మరెన్నో ప్రయోజనాలు అందిస్తుంది. ఆ మొక్క గురించి తెలుసుకుందాం..నీరు తక్కువగా ఉన్న ప్రాంతాల్లోనూ 'అక్షర దార' మొక్క మనగలుగుతుంది. ఈ మొక్కకు 'స్ట్రెబ్లస్ ఆస్పర్' అని శాస్త్రీయ నామం ఉంది. ఈ మొక్కను శాండ్ పేపర్ ట్రీ అని కూడా అంటారు. ఇది భారతదేశంతో పాటు శ్రీలంక, థాయిలాండ్, వియత్నాం, మలేషియా, కంబోడియా, ఫిలిప్పీన్స్.. పలు దేశాల్లో పెరుగుతుంది. ఈ మొక్క దట్టంగా 4-15 మీటర్ల ఎత్తు పెరుగుతుంది. దీని ఆకులు అండాకారంలో ఉంటాయి. ఈ మొక్క పువ్వుల నుంచి అండాకారం కాయలు కాస్తాయి. అవి పండిన తరువాత పసుపు రంగులోకి మారతాయి. ఈ మొక్క ఆకులను, బెరడును సంప్రదాయ వైద్యంలో వినియోగిస్తారు. పంటి నొప్పి, విరేచనాలు, పాముకాటు.. మొదలైన వాటికి విరుగుడుగా కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో యాంటీ ఫంగల్, యాంకీ బ్యాక్టీరియల్ వంటి ఇరవైకి పైగా బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉన్నాయి. ఆ మొక్క బెరడు క్రిమిసంహారకంగా ఉపయోగపడుతుంది. అలాగే 'అక్షర దార'తో చీజ్ తయారీ కోసం పాలను గడ్డకట్టించే ప్రోటీజ్ ఉంటుంది. దీని ఆకులను పశువులకు మేతగా ఉపయోగించవచ్చు. దీని వలన పాల దిగుబడి పెరుగుతుంది. అలాగే ఈ ఆకులు జంతువులలో రుమెన్ కిణ్వ ప్రక్రియను ప్రోత్సహిస్తాయి.



# మార్పునకు నాంది -గీతా మంజునాథ్ జీవన యాత్ర



వైద్యరంగం వైపు రావడానికి గాఢమైన కారణం ఉంది. మా సోదరి నలభయ్యేళ్ల వయసులో బ్రెస్ట్ కేన్సర్ బలైంది. చిన్నప్పుడు వేసవి సెలవుల్లో ఆమెతో గడిపిన రోజులు ఇప్పటికీ గుర్తొస్తాయి. తన మరణం నాకు తీవ్ర ఆత్మవేదనను కలిగించింది. ఆ బాధ నుంచి తేరుకోకముందే మా కజిన్ కూడా ఇదే మహమ్మారి చేతిలో ప్రాణాలు కోల్పోయింది. వాళ్లిద్దరూ కూడా చిన్న పిల్లల తల్లులు. ఆ విషాద ఘట్టాలు నాకు తీవ్ర ఆలోచనలకు దారితీశాయి. అప్పుడే బ్రెస్ట్ కేన్సర్‌పై పఠనం మొదలుపెట్టాను. పుస్తకాలు, శాస్త్రీయ వ్యాసాలు ఏమీ వదలకుండా చదివాను. క్రమంగా బ్రెస్ట్ కేన్సర్ గుర్తింపు పద్ధతులపై అవగాహన పెరిగింది. థర్మల్ ఇమేజింగ్ అనే ప్రయోజనకరమైన విధానం తెలిసింది. దానిపై మరింత అధ్యయనం చేసి 2016లో 'నిరామై హెల్త్ అనలిటిక్స్'ను స్థాపించాను. ఆ సంస్థ అభివృద్ధి చేసిన 'థర్మలిటిక్స్' పరికరం ప్రారంభ దశలోనే కేన్సర్‌ను గుర్తించగలదు. ఇది సంప్రదాయ మామోగ్రఫీ కంటే మెరుగైనది. రేడియేషన్ అవసరం లేని ఈ పద్ధతి యువతులకు ఎంతో సురక్షితం.

1989లో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ పూర్తి చేసి, బెంగళూరులోని ఐఐఎస్సీలో మాస్టర్స్ చేశాను. ఆ తరువాత హెచ్‌పీ, జెరాక్స్ లాంటి ప్రఖ్యాత కంపెనీలలో పరిశోధనాత్మక బాధ్యతలు చేపట్టాను. ఉద్యోగ బాధ్యతల మధ్యనే పీహెచ్‌డీ పూర్తి చేశాను. ఐఐఎంబీ ఇన్నోవేషన్స్ డైరెక్టర్‌గా పని చేసిన అనుభవం నాకో కొత్త ఆవిష్కరణ దిశగా నడిపించింది. కంప్యూటర్ శాస్త్రవేత్తగా పరిశోధనల్లో భాగస్వామ్యం వల్లే నిరామై స్థాపనకు ఆత్మవిశ్వాసం లభించింది.

ఈ ప్రయాణంలో ఎన్నో గుర్తింపులు లభించాయి. సీఎస్ఐ గోల్డ్ మెడల్, బిరాక్ విన్నర్ అవార్డు, బయోస్పెక్ట్రమ్ ఇండియా నుంచి ఉత్తమ మహిళా పారిశ్రామికవేత్త అవార్డు %-% ఇవన్నీ నన్ను గర్వపడేలా చేశాయి. 2020లో ఫోర్బ్స్ ప్రకటించిన 'టాప్ 20 స్వయంశక్తితో ఎదిగిన మహిళలు' జాబితాలో స్థానం దక్కింది. ఇటీవలి కాలంలో 'ఫోర్బ్స్ 30 ఇండియన్ ఏఐ మైండ్స్' జాబితాలో నా పేరుంది. ఇవన్నీ నాలో విజయం మాత్రమే కాదు, బాధ్యత కూడా కలిగించాయి. ఎందుకంటే నేను ప్రారంభించిన ప్రయోగం ఇప్పుడు అనేక ప్రాణాలను కాపాడుతోంది. అదే నా సోదరిలాంటి ఎందరో యువతుల జీవితాలను కాపాడాలనే లక్ష్యంతో మొదలైన ప్రయత్నం.

చిన్నప్పటినుంచి సేవా దృక్పథం నాలో బలంగా ఉంటుంది. వేసవి సెలవుల్లో అనాథ శరణాలయాల్లో గడిపిన అనుభవం కారణంగా 'మంచి చేయాలనే' తపన పెరిగింది. వైద్యరంగంలో సేవలు అందిస్తే జీవితాలను రక్షించవచ్చనే స్పష్టత కలిగింది. మా సంస్థ అభివృద్ధి చేసిన పరికరం వల్ల చాలా మందికి మేలు జరుగుతోంది. ఇది ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అదే సమయంలో ఇతర వ్యాధుల నిర్ధారణలోనూ విప్లవాత్మక పరికరాలు రూపొందించాలన్నది మా తదుపరి దిశ.

కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేసి, వైద్య రంగానికి అంఆమె జర్నీ ఒక నిర్ణయం మార్పునకు మార్గం వేసింది. గీతా మంజునాథ్ జీవితం ఇది. కంప్యూటర్ శాస్త్రంలో పరిశోధకురాలిగా మొదలై, బ్రెస్ట్ కేన్సర్ పట్ల తన వ్యక్తిగత అనుభవాలనేపథ్యంలో ఆ ఆరోగ్య విపత్తుపై పోరాటానికి దిగిన ఘట్టమిది. చిన్ననాటి జ్ఞాపకాలలోని తోబుట్టువుల మృదుత్వం... అది చివరికి కన్నీటి ఘట్టంగా మారినప్పుడు, ఆమె లోనున్న శాస్త్రవేత్త అర్థం చేసుకుంది %-% సామాన్యంగా కనిపించే వ్యాధి లక్షణాల వెనుక మరణ శకటాలు ఉన్నాయని. ప్రేమనుండే నొప్పి ఎక్కువ. ఆ నొప్పిని బాధగా కాక మార్పుగా మారుస్తానన్న సంకల్పమే 'నిరామై' రూపకల్పనకు దారి తీసింది.

ఒక శాస్త్రవేత్తగా ఎన్నో పరిశోధనల్లో భాగస్వామిగా వ్యవహరించినా, ఆమె హృదయం మాత్రం ఎప్పుడూ సామాజిక సంక్షేమాన్ని తలపెట్టి నడిచింది. అనాథాశ్రమాల్లో గడిపిన బాల్యం ఆమెలో మానవత్వాన్ని నాటింది. జీవితమంటే లాభనష్టాల గణాంకాల కన్నా ఎక్కువ అని ఆమె గ్రహించింది. ఆ ఊహాలే ఒకేసారి మానవతా వైద్య రంగంలోకి నడిపించాయి. సంప్రదాయ చికిత్సా పద్ధతుల్లోని లోపాలను గుర్తించి, టెక్నాలజీ శక్తిని ఉపయోగించి ఒక వాస్తవిక పరిష్కారాన్ని అందించాలన్న దృఢ సంకల్పమే ఆమెను ఓ పారిశ్రామికవేత్తగా నిలబెట్టింది.

ఆమె పరిష్కారం రేడియేషన్ లేని, మానవ తత్వాన్ని కించపరచని, ఆధారిత థర్మల్ ఇమేజింగ్. అది యువతులకు సురక్షితంగా ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో లేదా సంప్రదాయ వైద్య సేవల దాటి ఉన్న మహిళలకు ఇది ఒక ఆశాకిరణంలా మారింది. మానవీయ స్పర్శతో కూడిన టెక్నాలజీ ఆమె దృష్టిలో ఇది ఒక అద్భుత ఆయుధం.


గీతా మంజునాథ్ అందించిన సేవలు, ఆమెకు దక్కిన జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ఆమె పనికి నాణ్యతను పరిపాటి చేశారు. కానీ ఆమె దృష్టి ఎప్పుడూ రివార్డులమీద కాదు. ప్రతీ ప్రాణం విలువైనదే అన్న నమ్మకం ఆమెను నడిపించిన మార్గదర్శక సూత్రం. ఒక చిన్న పరికరం ద్వారా వేలాది ప్రాణాలను ఆదుకోవచ్చు అన్న ఆలోచన ఆమెను నిరంతరం పురోగమింపజేస్తోంది. 'ఫోర్బ్స్' గుర్తించిన »%AI% మైండ్స్' జాబితాలో ఆమెకి స్థానం దక్కడమంటే ఆమె జర్నీకి ఒక గుర్తింపు మాత్రమే. అసలు గెలుపు ప్రతి పరీక్షలో ఓ మహిళ ముందుగానే హెచ్చరికలు తెలుసుకుని జీవించగలగడమే.

భవిష్యత్తులో మరింత విశ్లేషణాత్మక వైద్య పరికరాలను రూపొందించాలన్న ఆమె లక్ష్యం, ప్రతి వ్యక్తిలోని బాధను ముందుగానే గుర్తించే ప్రయత్నానికి ఓ మార్గదర్శక బాట. మార్పు అనేది ఒక్క నిర్ణయం, ఒక్క వ్యక్తి నుంచీ మొదలవుతుందని గీతా మంజునాథ్ జీవితం చాటిచెబుతోంది.కితమైన గీతా మంజునాథ్ ప్రయాణం కేవలం ఒక పారిశ్రామిక విజయం మాత్రమే కాదు, మహిళా శక్తికి అద్దంపట్టిన గాథ. 'నిరామై' సంస్థ ద్వారా ఆమె ప్రారంభించిన మార్గం కేన్సర్‌కు చిగురొచ్చే మార్గంగా మారింది. ఇది ఒక మహిళా శక్తి విజయం మాత్రమే కాదు జీవితాల కోసం పోరాడే సంస్కృతి విజయ గాథ.

ఆమె కథ ఒక ఆవిష్కరణకు పుట్టినదైనా, దాని వెనుక మానవీయత, బాధ, ప్రేమ, త్యాగం, దృఢ సంకల్పం ఉండటమే గమనించదగ్గ విషయం. కేవలం వ్యాధిని గుర్తించడమే కాదు జీవితం పట్ల మహిళల్లో అవగాహన పెంచే కృషి కూడా ఇది. మరణాన్ని ముందుగానే అర్థం చేసుకుని జీవించాలన్న ఆశకు నూతన అర్థం ఇచ్చింది ఆమె ప్రయత్నం.ఆమె ప్రయాణం ఇప్పటితో ముగిసినది కాదు. గీతా మంజునాథ్ ప్రయాణం అనేది ఒక నూతన దశలోకి ప్రవేశిస్తోంది. ప్రస్తుతం ఆమె పూర్వ ప్రాజెక్ట్‌ను మరింత ప్రజల వరకు తీసుకెళ్లే ప్రయత్నంలో ఉంది. ప్రజలకు నేరుగా అందే విధంగా మొబైల్ స్క్రీనింగ్ యూనిట్లు, గ్రామీణ ఆరోగ్య శిబిరాలు, ఆధునిక సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు మొదలైనవి అభివృద్ధి చేస్తున్నది.

ఈ రోజు భారతదేశంలోని అనేక చిన్న పట్టణాల నుంచి మహిళలు నిరామై సేవలు పొందుతున్నారు. మనం అభివృద్ధి చెందుతున్న దేశంగా నగరాలకే పరిమితమైన వైద్య సదుపాయాలను గ్రామీణులకు కూడా అందించాలంటే, గీతాలా మహిళలు ముందుకు రావాలి. మనకు అట్టడుగు స్థాయిలో మార్పు అవసరమే.ఇక్కడ గీతా కథ ముగియదు. ఇది ఓ బిందువు మాత్రమే. ప్రతి మహిళ జీవితంలో నిరామైలా మారే అవకాశం ఉంది. ఒక్కరికైనా బ్రెస్ట్ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించే అవకాశాన్ని ఇవ్వగలిగితే %-% అది విజయమే. ఆ విజయానికి శతముఖాలు ఉన్నా, ఒక గీతా ముఖం మాత్రం పదిలంగా ఉంటుంది. ఒక నవయుగానికి, ఆరోగ్య స్పృహకి సారధిగా నిలిచే పాత్ర అదే.

# పీచుతోనే పక్కా ఆరోగ్యం



పీచు ఎక్కువగా ఉండే ఆహారంతో పలు తీవ్రమైన జబ్బుల నుంచి తప్పించుకోవచ్చని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ శుద్ధి చేసిన పదార్థాలు, పిండిపదార్థాలతో నిండిన ఆధునిక ఆహారాల్లో పీచు కొరవడుతోంది. ఈ సమస్యను ఎలా పరిష్కరించుకోవచ్చో తెలుసుకుందాం! పేగుల ఆరోగ్యం పెరగడానికీ, రక్తంలో చక్కెర మోతాదులు స్థిరంగా ఉండడానికీ, గుండె పనితీరు మెరుగ్గా ఉండడానికీ పీచు తోడ్పడుతుంది. ఓట్స్, బీన్స్, అవిసె గింజల్లోని నీటిలో కరిగే పీచు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. తృణధాన్యాలు, విత్తనాలు, కూరగాయల్లోని నీటిలో కరగని పీచు జీర్ణ శక్తిని పెంచుతుంది. ఇన్ని ప్రయోజనాలున్నప్పటికీ ఆధునిక ఆహారంలో పీచు పాత్ర అంతంతమాత్రంగానే ఉంటోంది. అయితే పీచుతో ఒరిగే ప్రయోజనాలను సొంతం చేసుకోవాలంటే, తీసుకునే ఆహారంలో స్వల్ప మార్పులు చేసుకోవాలి. తెల్ల బ్రెడ్‌కు బదులుగా పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్ తినొచ్చు.

తెల్ల బియ్యానికి బదులుగా దంపుడు బియ్యం ఎంచుకోవచ్చు. అలాగే శుద్ధి చేసిన, ఉప్పు జోడించిన స్నాక్స్‌కు బదులుగా నట్స్, సీడ్స్ తినొచ్చు. వంటకాల్లో అవిసెగింజల పొడిని చల్లుకుని తినడం ద్వారా సరిపడా పీచును భోజనంతో పాటు పొందవచ్చు. అంతే కాకుండా...

సలాడ్స్‌లో, భోజనంలో తప్పనిసరిగా అరకప్పు బీన్స్ ఉండేలా చూసుకోవాలి
పండ్లు, కూరగాయలు తొక్క తీయకుండా వాడుకోవాలి. బంగాళాదుంపలు, యాపిల్స్, క్యారట్‌లను తొక్కతీయకుండా తినొచ్చు
వేయించిన వేరుశెనగలు, మఖ్‌నా, తాజా పండ్లను స్నాక్స్‌గా తినొచ్చు.

# మెడ బిగుసుకుపోతోందా?

కొంతమంది వాత శరీరుల్లో మెడ బిగుసుకుపోయే సమస్య తరుచూ తలెత్తుతుంది. ఈ సమయంలో వాళ్లు మెడను కదపలేక బాధపడుతుంటారు. అయితే శరీరంలో ఏ వాతమూ లేకుండా కూడా కొందరికి మెడ భాగం ఒక్కటే బిగుసుకుపోతుంది. ఇలాంటి వారికి తక్షణ ఉపశమనం కోసం నీటిలో వావిలాకు వేసి ఉడికించి ఆ నీటిని మెడ మీద ధారగా పోస్తే ఎంతో మేలు కలుగుతుంది.

గృహ ఔషధంగా.... రేకుల్లాంటి రస కర్పూరాన్ని గంటసేపు తేనెలో నానబెట్టి, ఆ తర్వాత ఒక తులానికి, రెండు నిమ్మకాయలంత బెల్లం, అరచెంచా ఇంగువ కలిపి, నూరి, బటానీ గింజలంత మాత్రలు చేసుకుని రోజూ వేడినీటితో వేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

లేపన తైలం: వాము పూవు, పుదీనా పువ్వు, ముద్ద కర్పూరం, రెండేసి తులాల చొప్పున ఒక సీసాలో వేసి ఉంచాలి. అరగంటలోగా అది ఘాటైన తైలంగా మారుతుంది. ఆ తైలంలో కొద్దిగా సారాయి చేర్చి, నొప్పితో బిగుసుకుపోయిన నరాలపైన ప్రతి రాత్రీ గట్టిగా మర్దన చేయాలి. ప్రతి రోజూ ఉద యం వేళ వావిలాకు నీటితో స్నానం కూడా చేయాలి.

అప్పటికీ తగ్గకపోతే...వావిలాకు రసం అరగ్లాసు, పెద్దమాను చెక్క కషాయం అరగ్లాసు, దిరిశన చెక్క కషాయం అరగ్లాసు, ములకవేర్ల కషాయం అరగ్లాసు, వేపచెక్కరసం అరగ్లాసు నెమలి చెక్క రసం అరగ్లాసు, వీటికి తేనె చేర్చి అందులో 5 పిడికిళ్ల త్రికటు చూర్ణం, పిడికెడు ఎల్లిపాయల గుజ్జు వేసి కలయబెట్టి బాగా మర్ధించి గట్టిపడితే మరింత తేనె చేర్చి ఒక సీసాలో భద్రపరుచుకోవాలి. ఆముదంలో అనిపించే ఈ కల్కాన్ని వేడి నీటిలో మూడు చెంచాలు కలిపేసుకుని ఉదయం, సాయంత్రం అరగ్లాసు చొప్పున 60 రోజులు వాడాలి. దీనితో ఎంతటి తీవ్రమైన మెడనొప్పి అయినా తగ్గిపోతుంది.

# ఐరన్ లోపం ఇలా దూరం!



పిల్లల మెదడు పిండ దశలో 90% మిగతా 10% పుట్టిన తర్వాత రెండేళ్లలోపు పరిపూర్ణంగా ఎదుగుతుంది. ఇందుకోసం గర్భిణిగా ఉన్నప్పుడే కాదు పుట్టిన రెండేళ్ల వరకూ పిల్లలకు ఆహారం ద్వారా ఐరన్ తగినంత అందిస్తూ ఉండాలి. లేదంటే బుద్ధిమాంద్యం తలెత్తవచ్చు. మన దేశంలో పిల్లల ఆహార అలవాట్ల మీద చేపట్టిన పరిశోధనలో మూడేళ్లలోపు పిల్లలు తమకు అందాల్సిన పూర్తి ఐరన్‌లో పావువంతు పరిమాణాన్నే పొందుతున్నట్టు తేలింది. శరీర జీవక్రియలకు సరిపడా ఐరన్‌ను పదార్థాల నుంచి శరీరం శోషించుకోలేకపోయినప్పుడు ఐరన్ లోపం తలెత్తుతుంది. ఈ స్థితి ఆరు నెలల పసిపిల్లలు మొదలుకుని మూడేళ్ల చిన్నారుల వరకూ కనిపిస్తోంది. పిల్లల మెదడు పరిపూర?ంగా ఎదిగి, ఐక్యు లెవెల్స్ పెరగాలంటే తగినంత ఐరన్ అందించాలి. ఇందుకోసం పిల్లలకు విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉన్న పదార్థాలను, ఐరన్ సప్లిమెంట్లను ఇవ్వాలని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. వీటి ద్వారా 27% ఐరన్ లోపాన్ని అరికట్టవచ్చని చెబుతున్నారు. ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలను ఆహారంలో చేర్చడం తప్పనిసరని వారు సూచిస్తున్నారు.

# జాపత్రి ఉపయోగాలేంటో తెలుసా..!



జాపత్రి అని పిలిచే ఇది జాజికాయ విత్తనం. మిరిస్టికా ఫ్రాగ్రాన్స్ ఈ కాయం ఎర్రటి బయటి పొరను తీసి సుగంధ ద్రవ్యాలలో వాడతారు. చాలా రకాల వంటకాల్లో మసాలాగా వినియోగిస్తారు. దీనితో ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం.

**జీర్ణక్రియలో సహాయపడుతుంది..**

జాపత్రి జీర్ణ లక్షణాలున్నాయి. కొన్ని సార్లు అజీర్ణం, అపాన వాయువు వంటి జీర్ణ సమస్యలను తగ్గించేందుకు దీనిని ఉపయోగిస్తారు. అలాగే జీర్ణ క్రియను ఉత్తేజ పరచడంలో కూడా జాపత్రి సహకరిస్తుంది. ఇది కడుపు నొప్పి, అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది. జాపత్రి ప్రేగులలో మంటను తగ్గిస్తుంది. జీర్ణ సమస్యలలో సహాయపడుతుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది..**

జపత్రిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి వ్యాధులు, ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అంతే కాదు, ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఎక్కువ కాలం యవ్వనంగా ఉండే విధంగా సహకరిస్తాయి.

**ఇందులో యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు...**

కొన్ని సాంప్రదాయ పద్ధతుల్లో జాపత్రిలో యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలలో ముఖ్యంగా వాపు తగ్గించే లక్షణాలున్నాయి. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే జావిత్రి వంటి ఆహారాన్ని తీసుకోవడం వల్ల, శరీరానికి ఆరోగ్యంగా బలంగా ఉండటానికి అవసరమైన అదనపు రక్షణను ఇస్తాయి.

**రక్త ప్రసరణ మెరుగు...**

రక్త ప్రసరణను మెరుగుపరచడంలో జాపత్రి కూడా అద్భుతమైనది. ఈ మసాలాను తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన చర్మ నిగారింపుకు ఇది చాలా ముఖ్యం. సరైన గుండె పనితీరుకు మంచి రక్త ప్రసరణకు కూడా చాలా ముఖ్యమైనది. బలమైన రక్త ప్రసరణను అందించడంలో ఆరోగ్యకరమైన గుండెకు జపత్రి సహాయం చేస్తుంది. జపత్రిలో రక్తనాళాలను విస్తరించేందుకు, రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడానికి సహాయపడే సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధనలో తేలింది, ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

**దంత ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..**

జాపత్రి దంతాలకు మంచిది. ఇది చిగుళ్ళ నొప్పి, పంటి నొప్పులు,నోటి దుర్వాసనతో సహాయపడుతుంది. ఇది నోటి దుర్వాసనతో పోరాడుతుంది. అంతే కాదు జపత్రిలో బ్యాక్టీరియాను చంపి, నోటిలో మంటను తగ్గించే సమ్మేళనాలు ఉన్నాయి.

జలుబు, దగ్గుకు చికిత్స..రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో జావిత్రి ఎంతో శక్తివంతమైనది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు, వైరస్‌ల వల్ల వచ్చే ఇతర అనారోగ్యాల నుండి కాపాడుతుంది. శరీరం, సహజ రక్షణను బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి పని చేస్తుంది.

# బుజ్జాయికి బొజ్జనిండుగా!

పసిపిల్లలకు ఏం పెట్టవచ్చు.. ఏం పెట్టకూడదు అనే విషయంలో బోలెడు సందేహాలు. పెట్టే ఆహారం సరైంది కాకపోతే చిన్నారి ఆరోగ్యానికే ఇబ్బంది. అందుకే వారికి ఏడాది నిండేవరకు ఎప్పుడు ఎలాంటి ఆహారం అందివ్వాలో తెలుసుకోవడం మంచిది. లిపసిపిల్లలకు తల్లిపాలు ఎంత అవసరం. అవి అందనప్పుడు ప్రత్యామ్నాయం ఏంటి? పసిపిల్లలు తల్లిపాలు ఎంత తాగితే అంత తాగించడం మంచిది. ఒకవేళ తల్లిపాలు అందకపోతే వారికి పాల పొడులు ఉత్తమం. గేదె, ఆవు పాలలో ప్రొటీన్, ఫ్యాట్.. ఎక్కువగా ఉంటాయి. నిజానికి వీరికి ప్రొటీన్ మరీ అంత అవసరం ఉండదు. పైగా కొందరు శిశువులకి ప్రొటీన్ అలర్జీ ఉండొచ్చు. జీర్ణవ్యవస్థ సమస్యలు రావచ్చు. అందుకే ఏడాది నిండాకే గేదె, ఆవు పాలు పట్టాలి.

**ఎన్నో నెల నుంచి ఇతర ఆహార పదార్థాలను పెట్టొచ్చు?**

ఆరు నెలల తరవాత ఘన పదార్థాలను ఇవ్వడం మొదలుపెట్టాలి. బియ్యం జావ మొదట అలవాటు చేయాలి. అది తేలిగ్గా అరుగుతుంది. దాన్ని ఎలా తయారు చేయాలంటే... ముందుగా బియ్యాన్ని ఓ ఆరు గంటలు నానబెట్టి... తరువాత నీడలో ఆరబెట్టి పొడి చేయాలి. బియ్యం నానడం వల్ల త్వరగా అరుగుతుంది. ఈ పొడిలో నీళ్లు కలిపి జావలా కాయాలి. ఇది ఎంత పల్చగా ఉంటే అంత మంచిది. ఉగ్గు అనేది ఎనిమిది నెలల తరువాత పెట్టాలి. దీనికోసం మూడు కప్పుల బియ్యానికి కప్పు పప్పు తీసుకోవాలి. వీటిని రాత్రంతా నానబెట్టి ఆతరువాత ఆరబెట్టి పొడి చేసుకోవాలి. దీన్ని ఉడికించి పెట్టొచ్చు. దీంతోపాటు పసిపిల్లలకు రాగులు చాలా మంచివి. వీటిని మొలకలు కట్టించి... కాస్త వేయించి పొడి చేసి జల్లించాలి. దీన్ని జావలా చేసి అందివ్వాలి. ఇలా ఇవ్వడం వల్ల ఆకలి పెంచే ఏఆర్ఎస్ అనే ఎంజైము జీర్ణాశయంలో విడుదలవుతుంది. అలానే చిన్నారులకు ఏ చిరుధాన్యాలు పెట్టినా ఇలానే మొలకలు కట్టించి ఇవ్వాలి. అన్నీ ఒకేసారి కాకుండా ఒకదాని తరువాత మరొకటి పెంచుకుంటే మంచిది. అలానే ఎనిమిదో నెల నుంచీ పొట్టుతీసి సన్నగా తురిమిన బంగాళాదుంప, క్యారెట్ వంటివీ ఈ జావలో కలపొచ్చు. బాగా పండిన అరటి, సపోట, బొప్పాయి మంచివి. ఏడో నెల నుంచి ఈ పండ్లు అలవాటు చేయొచ్చు. తొమ్మిదో నెల రాగానే ఉడికించిన గుడ్డులోని పసుపు సొన పెట్టాలి. తొలిసారి రెండు చెంచాలు తినిపించాలి. వారికి పడుతుందో లేదో ఓ రెండుమూడు రోజులు గమనించాలి. పన్నెండు నెలలు నిండాక పూర్తిగా గుడ్డును పెట్టొచ్చు. అలానే చేపలు కూడా ఏడాది నిండాకే అలవాటు చేయాలి.

డీహైడ్రేషన్ రాకుండా నీళ్లు తాగించమంటారు ఎప్పట్నుంచీ అలవాటు చేయాలి? ..తల్లిపాలు తాగే పిల్లలకు ఆరు నెలల వరకూ నీళ్లేమీ తాగించాల్సిన అవసరం లేదు. పోత పాల పిల్లలకు కాచి చల్లార్చిన నీళ్లు మధ్య మధ్యలో ఇస్తూనే ఉండాలి. ఏడో నెల నుంచైతే ఏ చిన్నారులకైనా పప్పులు, కూరగాయలు ఉడికించిన నీళ్లు తాగించడం అలవాటు చేయాలి. వాటిలో ఎన్నో పోషకాలు ఉంటాయి.

వీటిని అంత త్వరగా ఇష్టపడరు కానీ.. తప్పనిసరిగా తాగించాలి.

అన్నం ఎప్పుడెప్పుడు తినిపిస్తే మంచిది? ఎంత తినిపించాలి?

మొదట్లో పావు కప్పు పెడితే సరిపోతుంది. పప్పు కూడా కలిపి పెట్టినా ఫర్వాలేదు. ఉదయం సాయంత్రం పెట్టొచ్చు. ఆరుగంటలకోసారి అన్నంతో చేసిన ఏ పదార్థం తినిపించినా ఫర్వాలేదు. సాయంత్రం ఏడు గంటలు దాటాక మాత్రం చిన్నారులకు అన్నం పెట్టకూడదు.



## మంచూరియా గ్రేవీ..

ఇంట్లో వెజ్ మంచూరియా చేయడం తెలుసు. అయితే దానికి సంబంధించిన గ్రేవీ తయారీ మాత్రం సరిగ్గా కుదరడంలేదు. ఇందుకు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలి?

మంచూరియా గ్రేవీ కోసం సన్నగా తరిగిన ఉల్లికాడలూ, అల్లం, వెల్లుల్లీ, పచ్చిమిర్చీ, సోయా సాస్, వెనిగర్, కూరగాయలు ఉడికించిన నీరూ, మిరియాల పొడీ, తగినంత ఉప్పు తీసుకోవాలి. ప్రత్యేకమైన రుచి కావాలనుకుంటే సాధారణ వెనిగర్‌కు బదులు బాల్సమిక్ వెనిగర్ వాడుకోవచ్చు. మొదట ఉల్లికాడలు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చిని నూనెలో వేయించుకోవాలి. తరవాత నీళ్లూ, సోయాసాస్, ఉప్పు, మిరియాల పొడీ వేసుకోవాలి. తరవాత చెంచా మొక్కజొన్న పిండిని కొద్దిగా నీళ్లలో కలిపి ఈ గ్రేవీలో వేయాలి. ఇది మనకు ఎంత చిక్కగా కావాలనుకునేదాన్ని బట్టి అంతసేపు ఉడికించుకోవాలి. గ్రేవీ రుచికరంగా రావాలంటే నీళ్లకు బదులు కూరగాయలు ఉడికించిన నీరు వాడుకోవచ్చు. ఇది చిక్కగా అయ్యాక ముందుగానే వేయించుకున్న మంచూరియా వేసి, రెండు నిమిషాల పాటు ఉడకనివ్వాలి. ఇప్పుడు చిటికెడు ఉప్పూ, పంచదారతోపాటు చెంచా వెనిగర్ వేసుకుంటే సరిపోతుంది. ఒకవేళ గ్రేవీ పలచబడినట్లు అనిపిస్తే ఇంకొంచెం మొక్కజొన్నపిండిని నీళ్లలో కలిపి అందులో వేస్తే చాలు.

అలాగే మంచూరియా ఉండల తయారీలోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. సన్నగా తరిగిన కూరగాయ ముక్కలకు రెండు చెంచాల చొప్పున మైదా, మొక్కజొన్నపిండీ, ఉప్పూ, మిరియాల పొడి కలిపి 15 నిమిషాలపాటు పక్కన పెట్టుకోవాలి. కూరగాయల ముక్కల నుంచి వచ్చిన నీటితో చక్కగా ఉండలు చేసుకోవచ్చు. ఒకవేళ మైదా మొక్కజొన్నపిండి తక్కువైతే నీరు ఎక్కువగా వచ్చి ఉండ కట్టడానికి వీలుకాదు. అంతేకాదు ఉండలు నూనెలో వేయగానే విడిపోతాయి. అలాంటి సందేహం ఉన్నప్పుడు కోడిగుడ్డు తెల్లసొన రెండు చెంచాలు కలుపుకోవచ్చు. ఉండలను ఓ అర నిమిషం పెద్ద మంటపై ఉంచి.. తరవాత మంట తగ్గించి వేయించుకుని తీసుకుంటే చాలు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 | హైదరాబాద్ | గురువారం | 31 । జులై । 2025



# నవ బిజినెస్

## అద్భుతం చేసిన స్కీమ్ .. రూ.10వేల పొదుపుతో రూ.1.62




**ముంబై-నవభూమి:**మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలో చాలా ఫండ్స్ దీర్ఘకాలంలో మంచి లాభాలు అందించాయి. సగటు వార్షిక రాబడులను మించి లాభాలు ఇచ్చాయి. ఈక్విటీ పథకాల్లో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జాబితాలో చేరింది ప్రముఖ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ యూటీఐ మ్యూచువల్ ఫండ్స్ తీసుకొచ్చిన యూటీఐ మిడ్ క్యాప్ ఫండ్ ఈ స్కీమ్ తమ ఇన్వెస్టర్లను కోటీశ్వరులను చేసింది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ఎట్టుబడి పెట్టిన వారికి భారీ లాభాలు అందించింది. ఈ స్కీమ్ ప్రారంభం నుంచి నెలకు రూ.10 వేల చొప్పున సిప్ పెట్టుబడి క్రమం తప్పకుండా కొనసాగిస్తూ వచ్చిన వారికి ఇప్పుడు వారి యూనిట్ల విలువ రూ.1.62 కోట్లు అవుతుంది. ఈ స్కీమ్ 20 ఏళ్ల సిప్ రాబటి విలువ 16.73 శాతంగా ఉన్నట్లు ఈటీ మ్యూచువల్ ఫండ్స్ తెలిపింది.యూటీఐ మిడ్ క్యాప్ ఫండ్ పథకాన్ని జూలై 30, 2005 రోజున ప్రారంభించారు. ఈ ఫండ్‌కి వాల్యూ రీసర్చ్, మార్నింగ్ స్టార్ సంస్థలు 2 స్టార్ రేటింగ్ ఇచ్చాయి. అలాగే గత 10 సంవత్సరాల రిటర్న్స్ చూసుకున్నా భారీగానే ఉన్నాయి. 10 సంవత్సరాల్లో సిప్ రాబడి వార్షికంగా 16.52 శాతంగా ఉంది. దీని ప్రకారం చూస్తే నెలకు రూ.10 వేలు క్రమానుగత పెట్టుబడి కొనసాగించిన వారికి రూ.28.49 లక్షలు వచ్చాయి. అలాగే గత 5 ఏళ్లలో చూసుకుంటే ఈ మిడ్ క్యాప్ ఫండ్ ఏడాదికి 17.69 శాతం చొప్పున రాబడులు అందిస్తు రూ.10 వేల సిప్ పెట్టుబడిని రూ.9.31 లక్షలు చేసింది. అలాగే గత మూడేళ్ల కాలంలో చూస్తే సిప్ రాబడి వార్షికంగా 15.96 శాతంగా ఉంది.

# కనీస పెన్షన్ రూ.7500లకు పెంపు



**న్యూఢిల్లీ-నవభూమి:**ఈపీఎస్ 95 పెన్షనర్లకు త్వరలోనే కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించనుందన్న వార్తలు గత కొద్ది కాలంగా వినిపిస్తున్నాయి. ఈపీఎస్ 95 పెన్షనర్ల సుదీర్ఘకాల డిమాండ్లను పరిష్కరిస్తూ కనీస పెన్షన్ రూ.1000 నుంచి రూ.7500 పెంచుతారనే ప్రచారం కొనసాగుతోంది. అయితే, తాజాగా ఈ అంశంలో కీలక అప్డేట్ వచ్చింది. పార్లమెంటులో ఈపీఎస్ 95 పెన్షన్ పెంపుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మరి ఈ పండగల సీజన్ చివరి నాటికి కనీస పెన్షన్ పెంచుతున్నారా? పార్లమెంటులో కేంద్రం ఏం చెప్పింది? అనే వివరాలను ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (%జూూ%-95) పరిధిలోని పెన్షనర్ల కనీస నెలవారీ పెన్షన అమౌంట్ పెంచాలని చాలా కాలంగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం నెలవారీ కనీస పెన్షన్ రూ.1000గా ఉంది. అయితే, కార్మిక సంఘాలు, పెన్షనర్లు, అసోసియేషన్లు, ప్రజా ప్రతినిధులు ఈ కనీస పెన్షన్ పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం సైతం తాజాగా ధ్రువీకరించింది. కనీస పెన్షన్ పెంచాలంటూ ట్రేడ్ యూనియన్లు, పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ నుంచి చాలా వినతులు వచ్చినట్లు తెలిపింది.తాజాగా ఈ విషయంపై పార్లమెంటు సభ్యులు పలు ప్రశ్నలు అడిగారు. ఈపీఎస్-95 కనీస పెన్షన్ పెంపు ప్రభుత్వ పరిశీలనలో ఉందా? అదే నిజమైతే ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుంది? కార్పస్ ఫండ్‌లో తగినంత నిధులు అందుబాటులో ఉన్నప్పుడు, పేరుకుపోయిన క్లెయిమ్ చేయని నిధులు ఉన్నప్పుడు ఈపీఎఫ్ పెన్షన్‌ను పెంచడంలో ఉన్న అడ్డంకి ఏమిటి? రాబోయే పండుగ సీజన్ దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం వేగవంతం చేస్తుందా? అని అడిగారు. ఈ విషయాలపై కేంద్రం స్పందించింది.
ఈపీఎస్ 95 కింద ప్రస్తుతం అందిస్తున్న రూ.1000 కనీస పెన్షన్ పెంచాలని ట్రేడ్ యూనియన్లు, ప్రజా ప్రతినిధులు సహా వివిధ భాగస్వామ్య వర్గాల నుంచి చాలా వినతులు వచ్చాయని కేంద్ర మంత్రి సమాధానమిచ్చారు. ఈపీఎస్ 95 అనేది కంట్రిబ్యూషన్ ప్రకారం బెనిఫిట్ అందించే ఒక సామాజిక భద్రతా పథకం మని తెలిపారు. ఉద్యోగం కల్పించిన సంస్థ ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్‌లో 8.33 శాతం ఈపీఎస్‌లోకి వెళ్తుందన్నారు. వాటి ప్రకారమే అన్ని రకాల బెనిఫిట్స్ అందుతాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కనీస పెన్షన్ రూ.1000 అదిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలిస్తుందని తెలిపారు. పండుగ సీజన్‌కు ముందు పెన్షన్ పెంపు ఉంటుందనే విషయంపై ఎటువంటి క్లారిటీ లేదు. ప్రభుత్వం ఒక కాలక్రమానికి కట్టుబడి లేదు కానీ కనీసం రూ. 1,000 పెన్షన్‌ను నిర్ధారించడానికి బడ్జెట్ మద్దతును అందిస్తూనే ఉందని పునరుద్ఘాటించింది.

## శ్రావణ మాసంలో శుభవార్త.. బంగారం, వెండి ధరల్లో ఊహించని తగ్గింపు!




**ముంబై-నవభూమి:**దేశంలో బంగారం, వెండి కొనుగోలు చేయాలని చూస్తున్న వారికి శుభవార్త వచ్చేసింది. పసిడి ధరలు నిన్నటి రేట్లతో పోలిస్తే తగ్గుముఖం పట్టగా, వెండి ధరలు (%+శీశ్రీ౯ ఖఅ౯ ాఅశ్రీజవతీ ాతీఅఎవం జీబశ్రీఎ 3ొష్ట్ర% 2025) మాత్రం స్థిరంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో జూలై 30, 2025న ఉదయం 6:10 గంటల సమయానికి, గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,810గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.91,490గా నమోదైంది. వెండి ధర కిలోకు రూ.1,15,900 వద్ద స్థిరంగా ఉంది.చెన్నై: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,810, 22 క్యారెట్ల బంగారం ధర రూ.91,490, కిలో వెండి ధర రూ.1,25,900.
బెంగళూరు: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,810, 22 క్యారెట్ల బంగారం ధర రూ.91,490, కిలో వెండి ధర రూ.1,15,900.
కేరళ: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,810, 22 క్యారెట్ల బంగారం ధర రూ.91,490, కిలో వెండి ధర రూ.1,25,900.
హైదరాబాద్, విజయవాడ: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,810, 22 క్యారెట్ల బంగారం ధర రూ.91,490, కిలో వెండి ధర రూ.1,25,900.విశాఖపట్నం: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,810, 22 క్యారెట్ల బంగారం ధర రూ.91,490, కిలో వెండి ధర రూ.1,25,900.ఈ ధరలు బులియన్ మార్కెట్ ఆధారంగా ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వినియోగదారులు వీటిని కొనుగోలు చేసే ముందు మళ్లీ వీటి ధరల గురించి తెలుసుకుని నిర్ణయించుకోవడం ఉత్తమం.

**బంగారం ధరలు తగ్గడానికి కారణాలు**

బంగారం ధరలు గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. జులై 30, 2025న బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలు అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, ఆర్థిక విధానాలు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు బంగారం ధరలపై ప్రభావం చూపించాయి. వడ్డీ రేట్లు తగ్గినప్పుడు, బంగారం సురక్షిత పెట్టుబడిగా మరింత ఆకర్షణీయంగా మారింది. కానీ ప్రస్తుతం స్థిరమైన ఆర్థిక విధానాలు ధరల తగ్గుదలకు దోహదపడ్డాయి.

## సూపర్ ఆఫర్.. 1 షేరు కొంటే మరో 2 షేర్లు ఉచితంగా ఇస్తోన్న పొగాకు కంపెనీ!



**న్యూఢిల్లీ-నవభూమి:** మిడ్ క్యాప్ కేటగిరిలోని టొబాకో రంగానికి చెందిన గాడ్ఫ్రే ఫిలిప్ ఇండియా లిమిటెడ్ కంపెనీ తమ షేర్ హోల్డర్లకు శుభవార్త అందించేందుకు సిద్ధమైంది. ఆగష్టు 4, 2025 సోమవారం రోజున కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సమావేశం కానున్నారు. ఈ భేటీలో 2026 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలపై చర్చించనున్నారు. అలాగే బోనస్ షేర్లు జారీకి సైతం ఆమోదం తెలుపనున్నారని కంపెనీ ప్రకటించింది. ఈ ప్రకటన వెలువడిన క్రమంలో ఈ రోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్లో ఈ షేర్ ఏకంగా 6 శాతానికిపైగా పెరిగింది. ఈ కంపెనీ స్టాక్ గత ఏడాదిలోనే 124 శాతం లాభాన్ని అందించి మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో ఒకటిగా నిలిచింది.కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. ఆగష్టు 4వ తేదీన జరగనున్న కంపెనీ బోర్డు డైరెక్టర్స్ సమావేశంలో 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు ఇచ్చే ప్రతిపాదనను పరిశీలించి ఆమోదం తెలుపనున్నారు. దీని అర్థం ఎవరైతే రూ. 2 ఫేస్ వ్యాల్యూ ఉన్న 1 ఈక్విటీ షేరును డీమ్యాట్ అకౌంట్లో కలిగి ఉన్నట్లయితే వారికి రూ. 2 ఫేస్ వ్యాల్యూ ఉండే 2 ఈక్విటీ షేర్లను బోనస్ రూపంలో ఉచితంగా ఇస్తారు. బోనస్ షేర్లతో పాటు 2026 ఆర్థిక ఏడాది జూన్ త్రైమాసిక ఫలితాలను కూడా కంపెనీ వెల్లడించనుంది.ఈ రోజు ట్రేడింగ్ సెషన్లో గాడ్ఫ్రే ఫిలిప్ ఇండియా షేరు 6 శాతం లాభంతో రూ. 9510 వద్ద ట్రేడవుతోంది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 9828, కనిష్ఠ ధర రూ. 3965.50 వద్ద ఉన్నాయి. గత వారం రోజుల్లో ఈ షేరు 1 శాతం లాభపడగా గత నెల రోజుల్లో సుమారు 5 శాతం పెరిగింది. గత ఆరు నెలల్లో 110 శాతం మేర లాభాన్ని అందించింది. గత ఏడాది కాలంలో చూస్తే 124 శాతం లాభాన్ని ఇచ్చింది. లక్ష రూపాయలు పెట్టిన వారికి ఏడాదిలోనే రూ.2.24 లక్షలకు పైగా అందించింది. ఇక గత ఐదేళ్లలో చూస్తే ఈ స్టాక్ 931 శాతం లాభాన్ని అందించింది. ఐదేళ్ల క్రితం రూ.1 లక్ష పెట్టి ఇప్పటి వరకు కొనసాగిన వారికి ఇప్పుడు ఆ విలువ రూ.10 లక్షలకు పైగా అయి ఉంటుంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 48,950 కోట్ల వద్ద ఉంది.గాడ్ఫ్రే ఫిలిప్ ఇండియా లిమిటెడ్ అనేది దేశంలోని అతిపెద్ద సిగరెట్స్ తయారీ కంపెనీ. ఈ కంపెనీ దేశంలో సిగరెట్స్ విక్రయాలలో మెజారిటీ వాటాని కలిగి ఉంది. ఈ కంపెనీని 1844 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం ఈ కంపెనీ ఢిల్లీ కేంద్రంగా తమ కార్యాకలాపాలను నిర్వహిస్తుంది. 2024 చివరి నాటికి ఈ కంపెనీలో మొత్తం 1,123 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

## పీ అండ్ జీ పగ్గాలు భారతీయుడి చేతికి



**న్యూఢిల్లీ-నవభూమి:** మరో ప్రముఖ బహుళ జాతి కంపెనీకి భారతీయుడు సారథ్యం వహించనున్నారు. అమెరికన్ ఎఫ్ఎంసీజీ దిగ్గజం ప్రాక్టర్ అండ్ గాంబుల్ (పీ అండ్ జీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శైలేష్ జెజురికర్ నియమితులయ్యారు. 58 ఏళ్ల జెజురికర్ వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కొత్త బాధ్యతలను చేపట్టనున్నారు. 1989లో ఈ కంపెనీలో అసిస్టెంట్ బ్రాండ్ మేనేజర్‌గా చేరిన శైలేష్.. అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. గత ఆరేళ్లుగా కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ప్రముఖ లిఫ్టల తయారీ సంస్థ ఓటిస్ ఎలివేటర్స్ కంపెనీ బోర్డు సభ్యుడిగా కూడా కొనసాగుతున్నారు. నాయకత్వ మార్పులో భాగంగా పీ అండ్ జీ ప్రస్తుత సీఈఓ జాన్ మోల్లర్ స్థానంలో శైలేష్ నియ మితులయ్యారు. ఈ అక్టోబరులో జరగనున్న వాటాదారుల సమావేశంలో డైరెక్టర్ పదవికి పోటీ చేసేందుకు సైతం కంపెనీ బోర్డు జెజురికర్‌ను నామినేట్ చేసినట్లు పీ అండ్ జీ తెలిపింది.శైలేష్ సోదరుడూ సీఈఓనే.. : మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ఆటో, వ్యవసాయ యంత్రాల విభాగ సీఈఓ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేశ్ జెజురికర్ చిన్న తమ్ముడే శైలేష్. కాగా, భారతీయ సంతతి నాయకులు కేవలం సాంకేతికతనే కాదు, అమెరికన్ వినియోగదారుల హృదయాలను, మనస్సులను కూడా దోచుకోగలరని పీ అండ్ జీ సీఈఓగా శైలేష్ నియామకం మరోసారి నిరూపించిందని మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా అన్నారు.
శైలేష్ జెజురికర్‌కు హైదరాబాద్‌తోనూ ప్రత్యేక అనుబంధం ఉంది. ఆయన బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. అంతేకాదు, హెచ్‌పీఎస్‌లోనే చదువుకున్న మైక్రోసాఫ్ట్ చైర్మన్ సత్య నాదెళ్ల క్లాస్‌మేట్ కూడా. వీరిద్దరూ స్నేహితులని కూడా తెలిసింది. జెజురికర్, నాదెళ్లతోపాటు వరల్డ్ బ్యాంక్ ప్రస్తుత ప్రెసిడెంట్, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ మాజీ సీఈఓ అజయ్ బంగా, అడోబ్ సీఈఓ శాంతను నారాయణ్ కూడా హెచ్‌పీఎస పూర్వ విద్యార్థులే. జెజురికర్ విషయానికొస్తే, హెచ్‌పీఎసలో విద్యాభ్యాసం అనంతరం ముంబై యూనివర్సిటీ నుంచి బీఏ ఎకనామిక్స్, ఆ తర్వాత ఐఐఎం లక్నో నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

## రియల్టీతో బ్యాంకుల రుణానుబంధం



**న్యూఢిల్లీ-నవభూమి:** రియల్ ఎస్టేట్ రంగానికి బ్యాంకుల రుణ విత రణ గత నాలుగేళ్లలో రెట్టింపై 2025 మార్చి నాటికి రూ.35.4 లక్షల కోట్లకు చేరింది. రియల్టీ కన్సల్టెంట్ కోలియెర్స్ తాజా నివేదికలో ఈ విషయం తెలిపింది. రియల్టీ రంగంలో కార్యకలాపాలు సాగిస్తున్న టాప్ 50 లిస్టెడ్ కంపెనీల లాభదాయకత, అవి ప్రదర్శిస్తున్న వేగం, మార్కెట్లో వాటి స్థాయి వంటివి మదింపు చేసి ఈ నివేదిక రూపొందించినట్లు కోలియెర్స్ తెలిపింది. 2021 ఆర్థిక సంవత్సరంలో రియల్టీ రంగానికి స్థూల బ్యాంకు రుణాలు రూ.17.8 లక్షల కోట్లుండగా ఈ ఏడాది మార్చి నాటికి రూ.35.4 లక్షల కోట్లకు చేరినట్టు తెలియచేసింది. తీవ్ర ఆటుపోట్ల మధ్యన కూడా ఈ రంగం ఆర్థిక స్వస్థత ఎంతగానో మెరుగుపడిందని, ఆర్థిక రంగంలోని ఇత ర విభాగాల కన్నా మెరుగైన పనితీరు ప్రదర్శిస్తోందని పేర్కొంది. బ్యాంకులు అందిస్తున్న మొత్తం రుణాల్లో సుమా రు ఐదింట ఒక శాతం రియల్టీ రంగానికే అందుతున్నట్టు తెలిపింది. ఇతర రంగాల్లోని కంపెనీలతో పోల్చితే పరపతి రేటింగ్ పెంచుకున్న కంపెనీల్లో రియల్టీ రంగానికి చెందినవే అధికంగా ఉన్నట్టు కోలియెర్స్ సీఈఓ బాదల్ యాజ్ఞిక్ అన్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో టాప్ 50 కంపెనీల్లో 62న కంపెనీల లాభదాయకత పెరిగిందని, 60 శాతం పైగా కంపెనీల రుణభార స్థాయిలు కూడా సౌకర్యవంతంగా ఉన్నాయని ఆయన చెప్పారు.

**వృద్ధిపై ఆశావహ దృక్పథం**

రాబోయే ఆరు నెలల కాలానికి దేశీయ ప్రాపర్టీ మార్కెట్ వృద్ధిపై రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ఆర్థిక సంస్థలు ఆశావహ దృక్పథంతో ఉన్నట్టు నరెడ్కో, నైట్‌ఫ్రాంక్ అధ్యయనంలో తేలింది. మంగళవారం ఈ సంస్థలు 45వ ఎడిషన్ రియల్ ఎస్టేట్ సెంటిమెంట్ ఇండెక్స్‌ను విడుదల చేశాయి. నాలుగు త్రైమాసికాల పతన క్రమానికి స్వస్తి చెప్పిన ఈ సూచీ జనవరి-మార్చి త్రైమాసికంతో పోల్చితే ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 54 పాయింట్ల నుంచి 56 పాయింట్లకు పెరిగింది. రియల్టీ రంగంలో పెరిగిన ఆశావహ వైఖరికి ఇది దర్పణమని నరెడ్కో ప్రెసిడెంట్ హరిబాబు అన్నారు.ఈ ఏడాది జూన్‌తో ముగిసిన ఆరు నెలల కాలంలో దేశంలో ఇండస్ట్రియల్, వేర్‌హౌసింగ్ విభాగాల లీజింగ్ 63% వృద్ధితో 2.71 కోట్ల చదరపు అడుగులకు పెరిగినట్టు సీబీఆర్ఈ తెలిపింది. ప్రధానంగా 25 శాతం వాటాతో ఇ-కామర్స్ కంపెనీలు డిమాండులో వృద్ధికి దోహదపడినట్టు తెలియచేసింది. ద్వితీయ శ్రేణి నగరాల్లో డిమాండ్ మరింతగా పెరిగినట్టు కంపెనీ సీఈఓ, చైర్మన్ అన్షుమన్ మాగజైన్ అన్నారు. నగరాలవారీగా చూసినట్టయితే 73 లక్షల చదరపు అడుగులతో ఢిల్లీ-ఎన్‌సీఆర్ అగ్రస్థానంలో నిలిచింది. 36 లక్షల చదరపు అడుగులతో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది.

## అద్భుతం చేసిన స్కీమ్ .. రూ.10వేల పొదుపుతో రూ.1.62 కోట్లొచ్చాయ్..!



**న్యూఢిల్లీ-నవభూమి:**మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలో చాలా ఫండ్స్ దీర్ఘకాలంలో మంచి లాభాలు అందించాయి. సగటు వార్షిక రాబడులను మించి లాభాలు ఇచ్చాయి. ఈక్విటీ పథకాల్లో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జాబితాలో చేరింది ప్రముఖ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ యూటీఐ మ్యూచువల్ ఫండ్స్ తీసుకొచ్చిన యూటీఐ మిడ్ క్యాప్ ఫండ్‌ఈ స్కీమ్ తమ ఇన్వెస్టర్లను కోటీశ్వరులను చేసింది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ పెట్టుబడి పెట్టిన వారికి భారీ లాభాలు అందించింది. ఈ స్కీమ్ ప్రారంభం నుంచి నెలకు రూ.10 వేల చొప్పున సిప్ పెట్టుబడి క్రమం తప్పకుండా కొనసాగిస్తూ వచ్చిన వారికి ఇప్పుడు వారి యూనిట్ల విలువ రూ.1.62 కోట్లు అవుతుంది. ఈ స్కీమ్ 20 ఏళ్ల సిప్ రాబటి విలువ 16.73 శాతంగా ఉన్నట్లు ఈటీ మ్యూచువల్ ఫండ్స్ తెలిపింది.యూటీఐ మిడ్ క్యాప్ ఫండ్ పథకాన్ని జూలై 30, 2005 రోజున ప్రారంభించారు. ఈ ఫండ్‌కి వాల్యూ రీసర్చ్, మార్నింగ్ స్టార్ సంస్థలు 2 స్టార్ రేటింగ్ ఇచ్చాయి. అలాగే గత 10 సంవత్సరాల రిటర్న్స్ చూసుకున్నా భారీగానే ఉన్నాయి. 10 సంవత్సరాల్లో సిప్ రాబడి వార్షికంగా 16.52 శాతంగా ఉంది. దీని ప్రకారం చూస్తే నెలకు రూ.10 వేలు క్రమానుగత పెట్టుబడి కొనసాగించిన వారికి రూ.28.49 లక్షలు వచ్చాయి. అలాగే గత 5 ఏళ్లలో చూసుకుంటే ఈ మిడ్ క్యాప్ ఫండ్ ఏడాదికి 17.69 శాతం చొప్పున రాబడులు అందిస్తు రూ.10 వేల సిప్ పెట్టుబడిని రూ.9.31 లక్షలు చేసింది. అలాగే గత మూడేళ్ల కాలంలో చూస్తే సిప్ రాబడి వార్షికంగా 15.96 శాతంగా ఉంది. దీని ప్రకారం నెలవారీ రూ.10 వేల పొదుపుతో 3 ఏళ్లలోనే చేతికి రూ.4.55 లక్షలు అందాయి.ఇక ఈ పథకం లాంచ్ అయినప్పుడు అంటే 20 ఏళ్ల క్రితం ఇందులో రూ.1 లక్ష లంప్ సమ్ ఇన్వెస్ట్‌మెంట్ అంటే ఒకేసారి పెట్టుబడి పెట్టి ఇప్పటి వరకు కొనసాగితే ఇప్పుడు ఆ విలువ రూ.18.97 లక్షలు అవుతుంది. ఈ స్కీమ్ 20 ఏళ్ల సగటు వార్షిక రాబడి %CAGT% 15.85 శాతంగా ఉంది. గత గత 10 సంవత్సరాల రాబడలు గమనిస్తే రూ.1 లక్ష పెట్టుబడి రూ.3.63 లక్షలు అయింది.
10 ఏళ్లలో సగటు వార్షిక రాబడి 13.77 శాతంగా ఉంది. ఇక గత మూడేళ్ల కాలంలో చూసుకుంటే సీఏజీఆర్ రేటు 24.74 శాతంగా ఉంది. దీని ప్రకారం రూ.1 లక్ష పెట్టుబడిని రూ.3.02 లక్షలు చేసింది.

## 3 రోజుల తర్వాత లాభాల్లోకి



**ముంబై-నవభూమి:**మూడు రోజుల వరుస నష్టాల నుంచి స్టాక్ మార్కెట్‌కు కాస్త ఊరట లభించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్లతో మార్కెట్ మంగళవారం మళ్లీ లాభాలబాట పట్టింది. ఒకదశలో 539 పాయింట్ల వరకు ఎగబాకిన సెన్సెక్స్.. చివరికి 446.93 పాయింట్ల లాభంతో 81,337.95 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 140.20 పాయింట్ల వృద్ధితో 24,821.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 19 లాభపడగా.. రిలయన్స్ షేరు 2.21 శాతం పెరిగి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది.4 నెలల కనిష్ఠానికి రూపాయి: భారత కరెన్సీ విలువ నాలుగు నెలలకు పైగా కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 21 పైసల నష్టంతో రూ.86.91 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటంతోపాటు ముడిచమురు ధరల పెరుగుదల మన కరెన్సీపై ఒత్తిడి పెంచింది.టీసీఎస్ షేరు మరింత పతనం: 12,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు గత వారాంతంలో ప్రకటించిన టీసీఎస్ షేరు విలువ మరో 0.73 శాతం తగ్గింది. క్రితం సెషన్‌లో దాదాపు 2 శాతం జారుకుంది. దాంతో గడిచిన రెండు రోజుల్లో కంపెనీ షేరు ధర 2.48 శాతం క్షీణించగా.. మార్కెట్ విలువ రూ.28,148 కోట్లకు పైగా తగ్గి రూ.11.05 లక్షల కోట్లకు పరిమితమైంది.
కళ్ల జోళ్ల విక్రయ కేంద్రాల నిర్వహణ స్టార్టప్ లెన్స్‌కార్ట్ కూడా ఐపీఓ జారీకి అనుమతి కోరుతూ సెబీకి దరఖాస్తు చేసింది. ఇష్యూ ద్వారా 100 కోట్ల డాలర్ల (సుమారు రూ.8,650 కోట్లు) వరకు సమీకరించే అవకాశం ఉందని బ్లూంబర్గ్ కథనం వెల్లడించింది. ఐపీఓలో భాగంగా రూ.2,150 కోట్ల తాజా ఈక్విటీని జారీ చేయనుంది.స్వర్ణాభరణాల తయారీ సంస్థ శాంతి గోల్డ్ ఇంటర్నేషనల్ ఐపీఓకు అపూర్వ స్పందన లభించింది. మంగళవారం ఇష్యూ చివరి రోజు నాటికి ఏకంగా 80.80 రెట్ల బిడ్లు దాఖలయ్యాయి.

## భారతదేశంలో అలెక్సాతో కలిసి 3వ తరం ఎకో షో 5 స్మార్ట్ డిస్ప్లేను విడుదల చేసిన అమెజాన్







**న్యూఢిల్లీ-నవభూమి:** మూడవ తరం ఎకో షో 5 స్మార్ట్ డిస్ప్లేను అమెజాన్ దేశవ్యాప్తంగా విడుదల చేసింది. ఇది కాంపాక్ట్ 5.5 అంగుళాల స్మార్ట్ డిస్ప్లేతో పాటు, అలెక్సా సహకారంతో సులభమైన హోమ్ మానిటరింగ్, స్మార్ట్ హోమ్ నియంత్రణలను అనుమతించే అంతర్నిర్మిత కెమెరాతో కూడిన తాజా డిజైన్‌ను కలిగి ఉంది.గత మోడల్‌తో పోలిస్తే ఇది రెట్టింపు బాస్ (గంభీరమైన శబ్ద ప్రభావం) తో కూడి, మరింత స్పష్టమైన గాత్రాన్ని వినిపిస్తుంది. ఇప్పటివరకు లభించిన ఎకో షో 5 మోడళ్లలో ఇదే ఉత్తమమైన శబ్ద నాణ్యతను కలిగి ఉంది. వినోదం, కార్యాచరణను కలిపి - వినియోగదారులు ఈ డివైస్‌ను ఉపయోగించి స్మార్ట్ హోమ్ గృహోపకరణాలను నియంత్రించవచ్చు, భద్రతా కెమెరాలు, డోర్‌బెల్‌లను వీక్షించవచ్చు, పనుల జాబితాలను నిర్వహించవచ్చు, రోజువారీ పనులను గుర్తుంచుకోవచ్చు, సంగీతాన్ని హ్యాండ్స్ ఫ్రీగా ప్లే చేయవచ్చు. ఇవన్నీ అలెక్సా శక్తితో సాధ్యం అవుతాయి.కొత్త ఎకో షో 5 (మూడవ తరం) ఇప్పుడు చార్‌కోల్ క్లౌడ్ బ్లూ రంగులలో లభ్యమవుతుంది. దీని ధర రూ.10,999. వినియోగదారులు దీన్ని అమెజాన్.ఇన్, ఫ్లిప్‌కార్ట్ ఎంపిక చేసిన రిలయన్స్, క్రోమా ఆఫ్‌లైన్ స్టోర్లలో కొనుగోలు చేయవచ్చు.
అమెజాన్ డివైసెస్ ఇండియా డైరెక్టర్ కంట్రీ మేనేజర్ దిలీప్ ఆర్.ఎస్. మాట్లాడుతూ %“అలెక్సాతో రోజువారీ క్షణాలను మరింత ఉపయోగకరంగా మార్చే లక్ష్యంతో కొత్త ఎకో షో 5ను ప్రారంభించడం పట్ల మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ స్మార్ట్ డిస్ప్లేతో వినియోగదారులకు అర్థవంతమైన అనుభవాలు లభించనున్నాయి. అంతర్నిర్మిత కెమెరా ద్వారా ఇంటిని రిమోట్‌గా పరిశీలించడం, వారి స్మార్ట్ హోమ్‌ను నిర్వహించడం, రుచికరమైన వంటకాలు, క్యాలెండర్‌లు వంటి విజువల్ కంటెంట్‌ను పొందడం, వాయిస్ ఆదేశాలతో హ్యాండ్స్ ఫ్రీగా సంగీతాన్ని వినడం వంటి సౌలభ్యాలు అందుబాటులోకి వస్తాయి. ఇది వినియోగదారుల దైనందిన జీవితాల్లో తేలికగా ఇమిడిపోయే స్మార్ట్ అనుభవాలను అందించేందుకు అమెజాన్ నిబద్ధతకు ప్రతీక.”
డిస్‌ప్లే సరికొత్త, కాంపాక్ట్ డిజైన్‌ను కలిగి ఉంది. పరికరం బిల్డ్ ఇప్పుడు గుండ్రని అంచులను కలిగి ఉంది. దాని డిస్‌ప్లేలో ఇన్ఫినిటీ కవర్ గ్లాస్‌ఉంటుంది. దీని మెరుగైన యూజర్ ఇంటర్‌ఫేస్ రాత్రుళ్లూ సౌకర్యవంతమైన వీక్షణ అనుభవాన్నిఅందిస్తుంది. వినియోగదారులు వాతావరణానికి సంబంధించి అప్‌డేట్‌లను త్వరగా చూడటానికి,స్క్రీన్ నుంచి స్మార్ట్ హోమ్ నియంత్రణలను నిర్వహించడానికి లేదా కాంపాటిబుల్ సెక్యూరిటీ కెమెరావీడియో ఫీడ్‌లను వీక్షించేందుకు డిస్‌ప్లే సహాయపడుతుంది.అలాగే Echo show 5 స్మార్ట్ డిస్‌ప్లే, దాని మెరుగైన ధ్వనితో కలిపి, బెడ్‌రూమ్,లివింగ్ రూమ్ లేదా అధ్యయనానికి అనువైన వినోద కేంద్రంగా మార్చుతుంది. వినియోగదారులు

## పన్ను చెల్లింపు దారులకు గుడ్ న్యూస్.. ఐటీఆర్ గడువు పొడిగింపు..

**న్యూఢిల్లీ-నవభూమి:**పన్ను చెల్లింపుదారులకు గుడ్ న్యూస్ వచ్చింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ ఈ ఫైలింగ్ విధానంలో దాఖలు చేసిన ఆదాయపు పన్ను రిటర్న్‌ల ప్రాసెసింగ్ గడువును పొడిగిస్తున్నట్లు తెలిపింది . సాంకేతిక సమస్యల కారణంగా తప్పుగా చెల్లని రిటర్న్‌లను ఇప్పుడు చట్టపరమైన ప్రక్రియ ప్రకారం ధృవీకరించి, ప్రాసెస్ చేయనున్నారు. ఈ నిర్ణయం 2023-24 అసెస్‌మెంట్ సంవత్సరం వరకు దాఖలైన రిటర్న్‌లకు వర్తిస్తుంది.బెంగళూరులోని సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ వద్ద ఎలక్ట్రానిక్‌గా దాఖలైన ఆదాయపు పన్ను రిటర్న్‌లలో కొన్ని సాంకేతిక కారణాల వల్ల తప్పుగా చెల్లనివిగా గుర్తించబడ్డాయి. ఈ రిటర్న్‌ల ప్రాసెసింగ్ గడువు, ఉదాహరణకు 2023-24 అసెస్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి 31.12.2024తో ముగిసింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ గురువారం 31 । జులై । 2025

నవచిత్ర

## ఓజీ కోసం వన్స్‌మోర్ అంటోన్న పవన్ కల్యాణ్.. ఏ విషయంలోనో తెలుసా..?

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే.నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.





## అందమైన చీర కట్టులో 50 ఏళ్ల సోనాలి



ఇండస్ట్రీకి ఎంతో మంది హీరోయిన్స్ వస్తుంటారు.. పోతుంటారు. కానీ కొద్ది మంది హీరోయిన్స్ మాత్రమే ఎప్పటికీ గుర్తుండి పోతారు. కొందరు హీరోయిన్స్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు మూడు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటికీ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉంటారు. వారిలో సోనాలి బింద్రే ఒకరు అనడంలో సందేహం లేదు. ఈమె మధ్యలో సినిమాలను మానేసినా కూడా జనాలు ఈమెను మర్చి పోలేదు. ఈమె గురించిన వార్తలు ఎప్పుడూ వస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా సోనాలి క్యాన్సర్‌తో పోరాటం చేసి గెలిచి నిలిచింది. దాంతో ఆమెను ఎంతో మంది ఆదర్శంగా తీసుకుని ఆరాధిస్తూ ఉంటారు, వయసు మీద పడ్డా కూడా క్యాన్సర్‌తో పోరాటం చేసి, తిరిగి సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన అరుదైన స్టార్ అంటూ ఈమె గురించి ఆమె సన్నిహితులు, అభిమానులు చెబుతూ ఉంటారు. సోనాలి బింద్రే అందమైన ఫోటో షూట్ అందమైన సోనాలి బింద్రే ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. సాధారణంగా హీరోయిన్స్ సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేయడం కామన్‌గా చూస్తూ ఉంటాం. యంగ్ హీరోయిన్స్ స్కిన్ షో చేస్తే, నడుము అందం చూపిస్తే ఖచ్చితంగా వైరల్ అవుతాయి. యంగ్ హీరోయిన్స్ చీర కట్టి నడుము అందం చూపించి, నాభి అందాలను చూపిస్తే నెటిజన్స్ ఆ ఫోటోలను తెగ వైరల్ చేయడం మనం చూస్తూ ఉంటాం. సీనియర్ హీరోయిన్స్ అలా స్కిన్ షో చేస్తే ఎబెట్టుగా ఉంటుంది. అలా చూపించినా కూడా చూసేందుకు ఆసక్తి చూపించరు. వారి వయసు తగ్గట్లుగా, వారి అందాన్ని చూపించినప్పుడు మాత్రమే ఆ ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. 50 ఏళ్ల వయసులోనూ అదే అందం సోనాలి బింద్రే ఆ విషయంలో చాలా జాగ్రత్తగా ఉన్నట్టు అనిపిస్తూ ఉంటారు. 50 ఏళ్ల సోనాలి బింద్రే రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తారు, ఎప్పటికప్పుడు ఆ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. శృతి మించకుండా అందమైన ఫోటోలను, అందంగా కనిపిస్తూ సోనాలి షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి సోనాలి బింద్రే తన చీర కట్టు ఫోటోలతో సర్ ప్రైజ్ చేసింది. పింక్ చీర కట్టులో సోనాలి అందమైన ఫోటోలను షేర్ చేశారు. 50 ఏళ్ల వయసులోనూ సోనాలి చాలా అందంగా ఉన్నారు అంటూ అభిమానులతో పాటు అంతా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ సీనియర్ హీరోలకు జోడీగా హీరోయిన్‌గా నటించేంత అందం సోనాలి సొంతం అనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు. మహేష్ బాబు మురారితో ఎంట్రీ తెలుగు ప్రేక్షకులకు 2001లో మొదటి సారి మురారి సినిమాలో మహేష్ బాబుకు జోడీగా నటించడం ద్వారా పరిచయం అయింది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ పెద్ద హీరోల సినిమాల్లో నటించే అవకాశంను దక్కించుకుంది.

## లైవ్ స్టేజ్ షోలో హీరోయిన్ స్కర్ట్ జారింది..



ప్రపంచ వ్యాప్తంగా పాపులారిటీ సొంతం చేసుకున్న పాప్ సింగర్ జెన్నిఫర్ లోపెజ్ ఎప్పుడూ ఏదో ఒక విషయమై వార్తల్లో ఉంటారు. అయిదు పదుల వయసు దాటినా కూడా జెన్నిఫర్ లోపెజ్ అందం గురించి మాట్లాడుకుంటూ ఉంటాం. సోషల్ మీడియాలో ఆమె అందమైన ఫోటోలు, వీడియోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. హాలీవుడ్ సినిమాల్లోనూ తనదైన సత్తా చాటిన జెన్నిఫర్ ఎన్నో స్టేజ్ షో లు చేసింది. ఆమె స్టేజ్ షో లకు ప్రేక్షకులు వేలాది మంది హాజరు అవుతూ ఉంటారు. ఆమె లైవ్ స్టేజ్ షో లకు ప్రేక్షకులు పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టి టికెట్లు కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తూ ఉంటారు. అందుకే ఆమె ఎక్కడ షో చేసినా మంచి స్పందన లభిస్తూ ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా ఆమె అనేక దేశాల్లో లైవ్ షో లు చేసింది. అయిదు పదుల వయసులోనూ జెన్నీఫర్ అందం ఈ మధ్య కాలంలో సినిమాలతో కంటే వివాదాలు, విడాకుల వార్తలతో జెన్నిఫర్ వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. ప్రపంచ వ్యాప్తంగా ఈమెకు ఉన్న అభిమానుల కారణంగా చిన్న వార్త అయినా వైరల్ అవుతూ ఉంటుంది. జెన్నిఫర్ గురించి తెలుసుకునేందుకు ఎప్పటికప్పుడు జనాలు మీడియాలో ఆమె గురించి వచ్చే వార్తలను ఫాలో అవుతూ ఉంటారు. ఆ మధ్య పెళ్లిలు, విడాకులు, బ్రేకప్‌లు అంటూ చాలా వార్తలు ఈమె గురించి వచ్చాయి. డాన్సర్‌గా ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్న జెన్నిఫర్ అయిదు పదుల వయసులోనూ తన డాన్స్‌తో అభిమానులను అలరిస్తూ ఉంటుంది. తాజాగా తన పుట్టిన రోజు సందర్భంగా ఒక భారీ స్టేజ్ షో ను చేసింది. ఆ స్టేజ్ షో లో షాకింగ్ సంఘటన జరిగింది. : లైవ్ ఇన్ 2025 పేరుతో పోలాండ్ వార్సాలోని పీజీఈ నారోదేవి స్టేడియంలో డాన్స్ షో చేసింది. ఈ లైవ్ కాన్సర్ట్ కు వేలాది మంది హాజరు అయ్యారు. షో కి హాజరు అయిన ప్రేక్షకులను చూసి నిర్వాహకులు సైతం షాక్ అయ్యారట. స్టేడియం మొత్తం నిండి పోయింది, అత్యధిక రేట్లకు టికెట్ కొనుగోలు చేసి మరీ షో కు హాజరు అయిన వారు ఎంతో మంది ఉన్నారు. అంత మందిని ఉత్సాహపరుస్తూ జెన్నీఫర్ స్టేజ్ షో చేయడం మొదలు పెట్టారు. ఆ సమయంలో ఆమె ధరించిన గోల్డెన్ కలర్ మినీ స్కర్ట్ జారి పోయింది. దాంతో ఒక్కసారిగా షాక్ అయిన ఆమె వెంటనే తన చేతులను అడ్డు పెట్టుకునేందుకు ప్రయత్నించింది. కానీ ఆ తర్వాత స్కర్ట్ ను గురించి వదిలేసింది. జెన్నీఫర్ పబ్లిసిటీ స్టంట్ పక్కన ఉన్న కో డాన్సర్ ఆ స్కర్ట్ ను కట్టేందుకు ప్రయత్నించాడు, అయినా అది మళ్లీ జారి పోయింది. దాంతో ఆ స్కర్ట్ ను జనాల్లోకి విసిరేసింది. అదే సమయంలో సరదాగా నేను సాధారణంగా అండర్‌వేర్ వేసుకోను, కానీ ఈ రోజు అదృష్టవశాత్తు అండర్ వేర్ వేసుకున్నాను అంటూ అక్కడ ఉన్న అందరినీ నవ్వించింది.

## విజయ్ దేవరకొండతో మరోసారి రష్మిక?



టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

సినిమాల విషయానికి వస్తే.. కింగ్‌డమ్ సినిమాతో విజయ్ గురువారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక విషయానికి వస్తే.. ప్రస్తుతం మైసా అనే చిత్రంలో నటిస్తుంది.

## కాంత భాగ్య శ్రీ.. కీర్తిని గుర్తు చేస్తుందా..?



వేరు వేరు కథలు ఉన్నా కొన్నిసార్లు ఆ సినిమాల్లోని పాత్రలు ఒకేరకంగా అనిపిస్తాయి. ఒకవేళ నేపథ్యం.. నటించే యాక్టర్స్ ఒకరే అవ్వడం వల్ల అలా అనిపిస్తుందేమో కానీ.. కథలు వేరుగా ఉంటే మాత్రం పాత్రలు ఒకేలా ఉండటం కుదరదు. కానీ అదేంటో దుల్కర్ సల్మాన్ చేసిన ఒక సూపర్ హిట్ సినిమాకు.. రాబోతున్న మరో మూవీకి కాస్త దగ్గర పోలిక ఉన్నట్టు ఉంది. దుల్కర్ సల్మాన్ తెలుగు ఎంట్రీ.. దుల్కర్ సల్మాన్ తెలుగు ఎంట్రీ ఇచ్చిన సినిమా మహానటి. అందులో జెమ్ని గణేశన్ పాత్రలో ఇంప్రెస్ చేశాడు. అందులో హీరోయిన్ అయిన కీర్తి సురేష్‌ని ఇష్టపడతాడు. అఫ్కోర్స్ అది సావిత్రి గారి కథతో తెరకెక్కిన సినిమా కాబట్టి అలా తీశారు. అందులో సినిమాలో సినిమా హీరోయిన్ గా కీర్తి సురేష్ కనిపించింది. ఇక ఇప్పుడు దుల్కర్ సల్మాన్ చేస్తున్న కాంత సినిమాలో కూడా మరోసారి అదే రిపీట్ అవుతుంది. %ఖాశ్రీశీ =ముం% - పూరి - ప్రభాస్.. అంత డౌట్ ఎందుకు? దుల్కర్ సల్మాన్ కాంత సినిమాలో భాగ్య శ్రీ బోర్స్ నటిస్తుంది. ఈమె కూడా కాంత లో ఒక హీరోయిన్ పాత్రనే చేస్తుంది. అంటే సినిమాలో సినిమా హీరోయిన్ అన్నమాట. ఇది ఎలా జరిగిందో తెలియదు కానీ మహానటి కీర్తి సురేష్, కాంత భాగ్య శ్రీ పాత్రలు ఒకేలా ఉండబోతున్నాయి. ఐతే మహానటి కథ వేరే ఆ సినిమా వేరు.. కానీ కాంత సినిమా మాత్రం దర్శకుడు, హీరో మధ్య నలిగిపోయే కాంత కథతో వస్తుంది. కాంత టీజర్ ఎన్నో డౌట్లు.. కాంత సినిమాలో మన దగ్గుబాటి హీరో రానా కూడా ఉన్నాడు. రానా ఎలాంటి పాత్రలో కనిపిస్తాడు అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్. కాంత టీజర్ ఎన్నో డౌట్లు రేజ్ అయ్యేలా చేసింది. మరి సినిమా వీటన్నిటికీ ఆన్సర్ ఇస్తుందా అన్నది చూడాలి. సడెన్ గా టీజర్ రిలీజ్ చేసి సోషల్ మీడియాలో డిస్కషన్ పాయింట్ గా నిలిచింది కాంత. పీరియాడికల్ కథ అవ్వడం.. కాస్త కూస్తో సినిమాలో సినిమా హీరోయిన్ పాత్ర అవ్వడం వల్ల కీర్తి సురేష్, భాగ్య శ్రీ పాత్రల మధ్య పోలిక ఉంటుందని అనుకుంటున్నారు. సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్న కాంత సినిమా త్వరలో ఈ చిక్కుముడులకు సమాధానం ఇస్తుంది. మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన భాగ్య శ్రీ బోర్స్ విజయ్ దేవరకొండతో కింగ్ డమ్ చేసింది. రామ్ తో ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా కూడా పూర్తి చేసింది. కాంతతో భాగ్య శ్రీ ఒక డిఫరెంట్ అటెంప్ట్ చేస్తుందని చెప్పొచ్చు.

## హనీమూన్ హత్యపై సినిమా..



మేఘాలయ లో హనీమూన్ హత్య కసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఉదంతం ఆధారంగా బాలీవుడ్ సినిమా తీయనున్నారు. ఈ కేసులో వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని, అందుకే సినిమా తీసేందుకు తాము ఆమోదం తెలిపామని రాజా రఘువంశీ కుటుంబసభ్యులు చెప్పారు. బాలీవుడ్ దర్శకుడు ఎస్పీ నింబావత్ డైరెక్షన్‌లో 'హనీమూన్ ఇన్ షిల్లాంగ్' పేరుతో సినిమా తెరకెక్కనుంది.

షూటింగ్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నట్లు నింబావత్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘోరాలు జరగకూడదనే ఉద్దేశంతో ఈ సినిమా తీసేందుకు సిద్ధమయ్యామన్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని చెప్పారు. 80 శాతం చిత్రాన్ని ఇండోర్‌లో, 20 శాతం సీన్లు మేఘాలయలో తెరకెక్కిస్తామని తెలిపారు. అయితే నటీనటుల వివరాలను ఆయన ఇంకా వెల్లడించలేదు.

ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ ఈ ఏడాది మే 11న సోనమ్ రఘువంశీని వివాహం చేసుకున్నాడు. కొత్త దంపతులు హనీమూన్ కోసం మే 20న మేఘాలయ వెళ్లారు. ఆ తర్వాత ఇద్దరూ కనిపించకుండా పోయారు. పదకొండు రోజుల తర్వాత పోలీసులు రాజా రఘువంశీ మృతదేహాన్ని లోయలో గుర్తించారు. పోలీసులు అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

జూన్ 7న ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో రోడ్డు పక్కన దాబా వద్ద సోనమ్ రఘువంశీ ప్రత్యక్షమైంది. గుర్తుతెలియని వ్యక్తులు తనను కిడ్నాప్ చేస్తే తప్పించుకుని వచ్చానని పోలీసులకు తెలిపింది. అయితే విచారణలో సోనమ్ రఘువంశీ తన ప్రియుడితో కలిసి భర్త రాజా రఘువంశీని హత్య చేసిందని తేలింది. ఈ హనీమూన్ మర్డర్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

## విడుదల తేదీని ప్రకటించిన జాన్వీ కపూర్ 'పరమ్ సుందరి'



బాలీవుడ్ నటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'పరమ్ సుందరి'. ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడాక్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తుంది. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 29న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ మ్యాడాక్ ఫిల్మ్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మొదట జూలైలో ఈ సినిమాను విడుదల కావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడుతూ వచ్చింది. అయితే తాజాగా ఆగస్టు 29న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. సౌత్ ఇండియా నార్త్ ఇండియా లవ్‌స్టోరీగా ఈ సినిమా రాబోతుంది.

## ఈసారి ఐదు రికార్డులపై శుభ్‌మాన్ గిల్ ఫోకస్..బ్రేక్ చేస్తాడా



**లండన్-నవభూమి:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో టీం ఇండియా ప్రస్తుతం 1-2తో వెనుకంజలో ఉన్నా కూడా, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ మాత్రం తన బ్యాటింగ్‌తో అందరినీ మెప్పిస్తున్నాడు. ఇప్పటివరకు 8 ఇన్నింగ్స్‌ల్లో గిల్ 722 పరుగులు చేసి, 90.25 సగటుతో రాణిస్తున్నాడు. నాలుగు శతకాలతో జైత్రయాత్ర సాగిస్తున్న గిల్ ఇప్పుడు ఐదో, చివరి టెస్ట్‌లో ఐదు ప్రపంచ రికార్డులను ఛేదించే అరుదైన ఛాన్స్ కలిగి ఉన్నాడు. మంచి ఫామ్‌లో ఉన్న గిల్‌కి ఇది చారిత్రాత్మక మ్యాచ్ కానుంది.ఒక్క శతకం మిగిలి ఉంది గిల్‌కు.. అది కూడా సాధిస్తే విండీస్ దిగ్గజం క్లైడ్ వాల్కాట్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును సమం చేస్తాడు. 1955లో వాల్కాట్ ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో 5 శతకాలు సాధించారు. 89 ఏళ్లుగా ఆ రికార్డు మాత్రమే ఉంది. ఇప్పటివరకు గిల్ నాలుగు శతకాలు చేశాడు. ఓవల్‌లో ఐదో శతకం సాధిస్తే, వాల్కాట్ ప్రపంచ రికార్డును చేరుకుంటాడు.వాల్కాట్‌ను దాటి పోతాడా?..వాల్కాట్ 1955 సిరీస్‌లో మొత్తం 827 పరుగులు చేశాడు. గిల్ ఇప్పటి వరకు 722 పరుగులు చేసినా, ఓవల్ టెస్ట్‌లో రెండు పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడగలిగితే ఈ రికార్డును బ్రేక్ చేయవచ్చు. ఇది కేవలం ప్రపంచ రికార్డుగానే కాకుండా, గిల్ కెరీర్‌కు ఒక అరుదైన మైలురాయిగా నిలవనుంది.బ్రాడ్‌మాన్ రికార్డు కూడా..1936-37 ఆశెస్ సిరీస్‌లో డాన్ బ్రాడ్‌మాన్ కెప్టెన్‌గా 810 పరుగులు చేశాడు. టెస్టు సిరీస్‌లో కెప్టెన్‌గా చేసిన అత్యధిక పరుగుల రికార్డు ఇది. గిల్ ఇప్పటివరకు 722 పరుగులు చేశాడు. అంటే ఇంకా 89 పరుగులు చేస్తే బ్రాడ్‌మాన్ రికార్డు కూడా బ్రేక్ అవుతుంది.గవాస్కర్ 1971లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 774 పరుగులు చేశాడు. భారత ఆటగాళ్లలో టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఘనత ఆయనదే. ఇప్పుడు గిల్ కేవలం 53 పరుగులు చేస్తే ఈ రికార్డును అధిగమిస్తాడు. ఓవల్ టెస్ట్‌లో గిల్ ఫామ్‌లో ఉంటే ఇది సాధ్యమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కుల్దీప్ అర్ష్‌దీప్ ఖరారేనా



**లండన్-నవభూమి:** వీరోచిత పోరాటంతో నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకొన్న భారత్.. సిరీస్ ఆశలను సజీవంగా నిలబెట్టుకొంది. గురువారం నుంచి ఓవల్‌లో జరిగే ఐదో, ఆఖరి టెస్ట్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేయాలన్న పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో టీమిండియా తుది జట్టు కూర్పు ఆసక్తిగా మారింది. అయితే, పరిస్థితులను బట్టి ఊహించిన దానికంటే ఎక్కువ మార్పులు చోటు చేసుకొనే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా వికెట్లు పడగొట్టగల బౌలర్ కోసం భారత్ వెదుకుతోంది. స్టార్ పేసర్ బుమ్రా విషయం సస్పెన్స్‌గా మారింది. మాంచెస్టర్ టెస్ట్‌లో పేస్ తగ్గించి బౌలింగ్ చేయడంతో అతడి ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కానీ, బుమ్రా బౌలింగ్ చేసేంత ఫిట్‌గా ఉన్నాడని బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ చెప్పాడు. కానీ, టీమ్ మేనేజ్‌మెంట్ మాత్రం మ్యాచ్ ముందు మాత్రమే బుమ్రాపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. నాలుగు టెస్ట్‌ల్లో కలిపి బుమ్రా దాదాపు 120 ఓవర్లు బౌల్ చేశాడు. ఒక్క ఓల్డ్ ట్రాఫోర్డ్‌లోనే 33 ఓవర్లు వేశాడు. ఒకవేళ బుమ్రాకు విశ్రాంతినిస్తే.. అతడి స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలనేది పిచ్ పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. కాగా, స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను గత నాలుగు మ్యాచ్‌లుగా బెంచ్‌కే పరిమితం చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అతడికి ఆఖరి టెస్ట్‌లో ఆడించడం ఖాయంగా భావిస్తున్నారు.

నవక్రీడ

## భారత్‌కు కఠిన డ్రా



**న్యూఢిల్లీ-నవభూమి:** వచ్చే ఏడాది ఆస్ట్రేలియాలో జరిగే మహిళల ఫుట్‌బాల్ ఆసియాక్‌పలో భారత జట్టుకు కఠిన డ్రా ఎదురైంది. 12 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో భారత్ గ్రూప్ 'సి'లో తలపడనుంది. అయితే ఇందులో తమకంటే మెరుగైన ర్యాంకింగ్స్‌లో ఉన్న జపాన్, చైనీస్ తైపీ, వియత్నాం జట్లు కూడా చోటు దక్కించుకున్నాయి. మార్చి ఒకటి నుంచి 21 వరకు ఈ ఆసియాకప్ జరుగుతుంది. ఇందులో సెమీసకు చేరిన నాలుగు జట్లు నేరుగా 2027 ఫిఫా మహిళల వరల్డ్‌కపనకు అర్హత సాధిస్తాయి.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**